ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ
'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో..
నేడే రాష్ట్ర ప్రభుత్వం మరియు
ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను
ఆన్‌లైన్‌లో అందించే ప్రముఖ ఈ-లెర్నింగ్
ప్లాట్‌ఫామ్ "ఎడెక్స్"ల మధ్య ఒప్పందం..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ
'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా
విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర
విద్యాసంస్థలు అందించే 2,000+ ఎడెక్స్
ఆన్‌లైన్ కోర్సులను రెగ్యులర్ కోర్సులతో
పాటు ఉచితంగా చదువుకుని,
సర్టిఫికెట్లు పొందే పరిస్థితి..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-2-2024 శుక్రవారం సంపుటి : 30 సంచిక : 16, పేజీలు : 10+4 వెల : 6.50

పేద, మధ్య తరగతి విద్యార్థులు సైతం అంతర్జాతీయ వర్సిటీలు అందించే కోర్సులను ఉచితంగా చదివేందుకు వీలు కల్పిస్తూ, ఉన్నత విద్యారంగంలో మరో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..



## ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ 'ఎడెక్స్'తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో..
నేడే రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను ఆన్‌లైన్‌లో
అందించే ప్రముఖ ఈ-లెర్నింగ్ ప్లాట్‌ఫామ్ "ఎడెక్స్"ల మధ్య ఒప్పందం..


టీచింగ్, లెర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ, బోధనా విధానాలను
సంయుక్తంగా రూపొందించిన ఎడెక్స్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ..

### "ఎడెక్స్ ఒప్పందం" ముఖ్యాంశాలు

- మన రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000+ ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను రెగ్యులర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే పరిస్థితి..
- ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో మన విద్యార్థులకు బోధన..
- హార్వర్డ్, ఎంఐటీ,ఎల్ఎస్ఈ, కొలంబియా సహా పలు అత్యుత్తమ వర్సిటీల నుంచి ఆ కోర్సు సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీ.. తద్వారా మన విద్యార్థులకు మంచి వేతనాలతో కూడిన జాతీయ మరియు అంతర్జాతీయ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..

### "ఎడెక్స్ ఒప్పందం"తో ప్రయోజనాలు

- ప్రపంచంలో అనూహ్యంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం..
- కోర్సుల్లో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు..
- విదేశాలకు వెళ్లి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలేని ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్, ఎంఐటీ, కొలంబియా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్ , ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన యూనివర్సిటీలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు.. ఆ యూనివర్సిటీ వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్ నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు. ఆ క్రెడిట్స్ మన కరిక్యులమ్‌లో భాగమవుతాయి. తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్స్‌గా ఎదుగుతారు..
- ప్రొఫెషనల్, సాంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లను సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి..
- విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణ, అభ్యసనా నైపుణ్యాలను అందించడంలో ఎడెక్స్ సహకారం..




## ఉన్నత విద్యలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు..

- పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలు కల్పిస్తూ జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. జగనన్న వసతి దీవెన ద్వారా భోజన, వసతి సౌకర్యాలు, ప్రతి విద్యా సంవత్సరం మొదట్లోనే (జూన్/ జులై), చివరిలో ప్రతి ఏప్రిల్ లోనూ ఇస్తూ..
- జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా క్యూఎస్/టైమ్స్ ర్యాంకింగ్స్‌లో 21 ఫ్యాకల్టీలలో టాప్ - 50 ర్యాంకుల్లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు ఆర్థిక సాయం..
- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్‌తో నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు.. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచి వారు వెంటనే ఉపాధి పొందేలా 30 శాతం నైపుణ్యాభివృద్ధి కోర్సులు..
- కరిక్యులమ్ లో భాగంగా సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్.. తద్వారా విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులతో పాటు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఆన్ లైన్ లో నేర్చుకునే వెసులుబాటు..
- కరిక్యులమ్ లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్‌షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం..
- ఇప్పటికే 7 లక్షల మంది విద్యార్థులు 2 నెలల కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్స్, 5.2 లక్షల మంది 2 నెలల షార్ట్ టర్మ్ ఇంటర్న్ షిప్ మరియు 2 లక్షల మంది 6 నెలల లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తి చేయగా మరో 3 లక్షల మంది విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తి చేయనున్నారు.
- థియరీతో పాటు Industry oriented Courses చేయడం వల్ల 2018-19 విద్యా సంవత్సరంలో 37,000 ఉన్న ప్లేస్ మెంట్స్ ఇప్పుడు (2022-23లో) 1 లక్షకు పెరిగింది.
- నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ లతో ఒప్పందం.. 50 బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ ప్రోగ్రామ్ లతోపాటు 159 సింగిల్ మేజర్ కోర్సులు..
- డిగ్రీ కోర్సుల్లో 2వ సెమిస్టర్ నుంచి AI, IoT, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ ఫోరెన్సిక్స్, రియల్ ఎస్టేట్ మేనేజ్ మెంట్, కమర్షియల్ రియల్ ఎస్టేట్ అనాలసిస్ & ఇన్వెస్ట్ మెంట్స్, లాజిస్టిక్స్, రిస్క్ మేనేజ్ మెంట్, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఫైనాన్షియల్ మార్కెట్ అనాలసిస్, వెల్త్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి మైనర్ కోర్సులు ఆన్‌లైన్ వర్టికల్స్ ద్వారా అందుబాటులోకి..
- డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు.. 400కు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్ లు..
- రాష్ట్రంలోని 18 యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 3,295 పోస్టుల భర్తీకి మన జగనన్న ప్రభుత్వం సన్నాహాలు.. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ ప్రారంభం..
- మన విద్యార్థులను గ్లోబల్ విద్యార్థులుగా తయారు చేసే క్రమంలో ప్రపంచ ప్రముఖ యూనివర్సిటీలైన స్టెయిన్ బీస్ - జర్మనీ, మెల్బోర్న్-ఆస్ట్రేలియా, కెంపెన్ - జర్మనీ, బ్లెకింగ్ - స్వీడన్, ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- బ్యాంకాక్‌లతో అవగాహన ఒప్పందాలు..
- ఉన్నత విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయి వినియోగానికి చర్యలు.. యూనివర్సిటీల్లో కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్, మెటావర్స్ లెర్నింగ్ జోన్ ల ఏర్పాటు.. ఒక్కో జోన్ కు రూ.10 కోట్ల పెట్టుబడి.. ఇప్పటికే పద్మావతి మహిళా యూనివర్సిటీలో ప్రారంభం..
- యువతలో సామాజిక స్పృహ, సమాజం పట్ల బాధ్యత పెంపొందించటానికి Board for Community Development through Education (BCDE) ఏర్పాటు..
- రాష్ట్ర వ్యాప్తంగా 553 ఇంక్యుబేషన్ సెంటర్స్ ఏర్పాటు.. ఇప్పటి వరకు 10వేల మందికి పైగా నమోదు..
- 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే NAAC గుర్తింపు పొందగా, ఈరోజు రాష్ట్రంలో NAAC గుర్తింపు పొందిన విద్యా సంస్థలు 437..

## ఎడెక్స్ తో ఒప్పందం - ఉన్నత విద్యలో "గేమ్ ఛేంజర్"

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో 16 ఫిబ్రవరి, 2024 ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రముఖ ఆన్ లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్‌ల మధ్య ఒప్పందం.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



లబ్దిదారులకు బటన్‌నొక్కి నగదు అందజేసిన సిఎం జగన్

# చంద్రదేవ్ టిడిపికి రాజీనామా

>> విషయమని, అధికారం కోసం తాను అభిమానాన్ని చంపుకోలేనని ఆయన తన లేఖలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.
విధ్వంసకర శక్తులతో టిడిపి మైత్రీ బంధాన్ని కోరుకోవడం పట్ల, టిడిపి అనుసరిస్తున్న తీరు పట్ల తాను పూర్తిగా నిరాశ చెందానని లేఖలో పేర్కొన్నారు.
తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో తాను చూసిన అత్యంత దారుణమైన పరిస్థితి ఇదని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగా తాను టిడిపి ప్రాథమిక సభ్య త్వానికి తక్షణమే రాజీనామా చేస్తున్నానన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శిగా సదాభార్గవి

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల సంస్థ కార్యదర్శిగా శ్రీమతి సదాభార్గవి బాధ్యతలు స్వీకరించారు.
ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా గిరిజన గురుకులాల సంస్థ కార్యదర్శిగా నియమితురాలైన శ్రీమతి సదాభార్గవి తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి ఐఎఎస్ మరియు గిరిజనసంక్షేమ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాంతి లాల్ దండే మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఎం జగన్ లక్ష్యాలకు అనుగుణంగా గిరిజన గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు కృషి చేస్తానని సదాభార్గవి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఎన్‌ఐటి నెం. 19/TO/2023-24 తేది: 14.02.2024
రాజమహేంద్రవరంలో కోర్టు భవనాలు-2 నం.లు కొరకు అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఇ-ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా మొత్తం: రూ.4,00,000/-. బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ తేది మరియు స్వీకరణలు: 21.02.2024 మ.3.00గం.ల నుండి 06.02.2024 మ.3.30గం.కు. వివరాలకు www.eprocurement.gov.in దర్శించండి. ఫోన్ నం: 0883-2479400.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), రాజమహేంద్రవరం.
DIPR.No. 13020/CL/Advt/1/1/2022-23 తేది: 15.02.2024

NFL
నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: # 3-6-666 ఐక్యతా చాంబర్స్, స్ట్రీట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 8885002445, 9177377174
టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఒక ప్రధానమైన CPSU, NFL ఎరువులకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకానికి ఈ క్రింద పేర్కొన్న రేక్ పాయింట్ల వద్ద 2 సంవత్సరాల కాలానికి ఉద్దేశ్యం కలిగి ఉంది. ప్రతి రేక్ పాయింట్‌కోసం టెండర్ వివరాలు వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL : https://gem.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్ర ప్రదేశ్ | కడప మరియు నంద్యాల, | 08.03.2024 |
| | రెడ్డిపాలెం మరియు తాడేపల్లిగూడెం | 16.03.2024 |
| తెలంగాణ | DPWM Logistics-Hyd. Rkpt (Erst-తిమ్మాపూర్ Rkpt) | 08.03.2024 |
| | సనత్‌నగర్ న్యూ గూడ్స్ మరియు నిజామాబాద్ | 16.03.2024 |

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. ఈ టెండర్‌కు సంబంధించి ఏదైనా సవరణ/చేర్పులు పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శించబడతాయి. జోనల్ మేనేజర్

# నా సేవా సైన్యం

>> కూడ ఎక్కడా లంచం తీసుకోకుండా, ఎక్కడా వివక్ష లేకుండా ప్రతి పేదలవాడికి అందించాలనే ప్రభుత్వ అజెండాను త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్న మన భావి లీడర్లు ఇవాళ నా తమ్ముళ్లు, చెల్లమ్మల రూపంలో నా దగ్గర కూర్చొని ఉన్నారన్నారు.

**వాలంటీర్లు నా సేవా సైన్యం:**
మీరుచేస్తున్నది ఉద్యోగాలు కాదని, మొట్టమొదట రోజు నేను చెప్పానని, రాబోయే రోజుల్లో మీరు భావిలీడర్లు కాబోతున్నారని, మొట్టమొదట రోజు నేను చెప్పానని అన్నారు. ఈ వ్యవస్థలో పాల్పంచుకుంటున్న ప్రతి ఒక్క నా చెల్లెమ్మ, నా తమ్ముడు నా వాళ్లు అని అన్నారు. మన ప్రభుత్వ విజయాన్ని కోరుకునే, ప్రతిపేదవాడి భవిష్యత్ కూడా మార్చాలని తపన పడే నా సేవాసైనికులు నా వాలంటర్లు అని అన్నారు.
58 నెలలు మనమంతా అలసిపోకుండా మీ దగ్గర నుంచి మొదలుపెడితే నా దగ్గర దాకా పేదలకు సేవ చేశామన్నారు.. ఇంకా 2నెలలు సేవ చేసేందుకు, పేదవాడి భవిష్యత్ మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా? అని అన్నారు.
2.60 లక్షల మనిసైన్యమని చెప్పటానికి గర్వపడుతున్నానని సిఎం అన్నారు. ఈ సైన్యంలో ఉన్న గుండెలు, తెలుగుదేశం పార్టీ మాదిని, వారి జన్మభూమి కమిటీ సభ్యుల దోపిడీ గుండెలు కావివి అన్నారు.. ఇవి సేవా హృదయాలని అన్నారు. ఈగుండెల్లో మానవత్వం ఉందన్నారు.. లంచాలు లేని, వివక్షణ లేని వ్యవస్థ తీసుకురావాలన్న తపన ఈ గుండెలకు ఉందన్నారు.
తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక 2014 నుంచి 2019 మధ్య చంద్రబాబు హయాంలో, తెలుగుదేశంపార్టీ పాలనలో వారి కార్యకర్తల జన్మభూమి కమిటీల పనితీరు- ప్రజలు టిడిపిని అధికారంలో నుంచి కిందకు దింపటానికి కారణమైతే, 2019లో మీ అన్న ఏర్పాటు చేసిన ఈసైన్యం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలకు అనుసంధానమై, పేదల ప్రతి అవసరంలోనూ వారికి వారధిగా, సహాయకారులుగా మనం ఏర్పాటు చేసుకున్న మన గ్రామ, వార్డు వాలటీర్ల వ్యవస్థ 2019 తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జరిగిన ప్రతి ఉప ఎన్నికలోనూ మీ బిడ్డ ప్రభుత్వం ఘనవిజయానికి మీరు కారకులయ్యారని, ఈ వ్యవస్థ కారణమైందని చెప్పటానికి గర్వపడుతున్నానని జగన్‌తెలిపారు. వరుసగా నాలుగో ఏడాది చేస్తున్న ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు ఇస్తున్న నగదు బహుమతిని 50శాతం పెంచామన్నారు. మీరంతా గత ప్రభుత్వ లంచాలు, వివక్ష వ్యవస్థను బద్దలుకొట్టి నిజాయితీని నిలబెట్టుకున్న మీ విధానాన్ని, నా విధానాన్ని అజెండాగా తీసుకుని అడుగులు వేస్తూ త్రికరణశుద్ధితో 2019 కంటే ముందు మన ప్రభుత్వం రాకముందు ఎవరైనా లంచాలు లేని వ్యవస్థ సాధ్యమైనా? అంటే లేదు సాధ్యమే అని ఈనాలుగేళ్లగా చేసి చూపించినందుకు ఈ బహుమతిని పెంచామన్నారు.
సేవా వజ్రాలకు రూ.45వేలు, సేవా రత్నాలుకు రూ.30వేలు, సేవామిత్రలకు రూ.15వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ప్రతి నియోజకవర్గం నుంచి 5గురు, చొప్పున 875 మంది వాలంటీర్లకు సేవావజ్ర అవార్డులతో సత్కరిస్తున్నామని అన్నారు. ప్రతి మండలం, ప్రతి మునిసిపాలిటీ పరిధి నుంచి కనీసం 5మంది , ప్రతికార్పొరేషన్ పరిధి నుంచి పది మందిచొప్పున 4150 మంది వాలంటీర్లకు సేవారత్న అవార్డులతో గౌరవిస్తున్నామన్నారు. ఏడాదిగా మంచి సేవలందించి 2,50,439 మంది నా వాలంటీర్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు సేవామిత్ర అవార్డులతో సన్మానిస్తున్నామని అన్నారు.
ఇలా 2,55,464 మంది వాలంటీర్లను అభినందిస్తూ, వారికి నగదు బహుమతిగా రూ.392 కోట్లను నా తమ్ముళ్లకు చెల్లెమ్మలకు ఇవ్వటానికి సంతోషపడుతున్నానని సిఎం తెలిపారు.
ఇదిలా ఉంటే చంద్రబాబు 6 శాపిల్స్ మాత్రమే అంటున్నారని, మీ బిడ్డ చేస్తున్న ఈ మంచి కార్యక్రమాలతో కొన్ని కార్యక్రమాలు ఎవరికీ కూడ టచ్ చేయటానికి కూడ ధైర్యం సరిపోదన్నారు.
అలాంటివాటిలో అవ్వాతాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఇచ్చే రూ.3వేల సామాజిక పెన్షన్లు కానీ, వ్యవసాయానికి పగటిపూటే 9 గంటలపాటు ఇచ్చే ఉచిత విద్యుత్, ప్రతి పేదవాడికి సబ్సిడీ మీద బియ్యం ఇచ్చే కార్యక్రమం, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, 108,104 కార్యక్రమాలు, గోరుముద్ద, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన, సంపూర్ణ పోషణం కింద బాలింతలు, గర్భిణీలు, 5ఏళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చేకార్యక్రమం, ఇలా ఈ 8 పథకాలకు రూ.52,700 కోట్లు అవుతుందని, ఎవరైనా రద్దుచేయాలన్నా చెయ్యికూడా వెయ్యలేని పథకాలు ఇవి అని అన్నారు.



శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన జిఎస్‌ఎల్‌వి ఎఫ్14

## రేపు షార్ నుంచి జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం

### అంతరిక్షంలోకి ప్రవేశించనున్న ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఉపగ్రహాల ద్వారా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇన్‌శాట్ 3డిఎస్ శాటిలైట్‌ను ఇస్రో ప్రయోగిస్తోంది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్‌ఎల్‌వి) సిరీస్‌లో ఇది 16వ ప్రయోగం. పూర్తి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌తో ఈ రాకెట్‌ను రూపొందించారు. భారత్ బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించేటప్పుడు జిఎస్‌ఎల్‌వి రాకెట్ల అవసరమైంది. ఈ తరహా ప్రయోగాలకు ఎన్నో అవరోధాలు ఏర్పడినప్పటికీ ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జిఎస్‌ఎల్‌వి రాకెట్లను ఇస్రో పూర్తి స్థాయిలో నిర్మిస్తోంది. ఆ విధంగా స్వదేశీ పరిజ్ఞానంతో 10వ సారి క్రయో దశను ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం సమాచార రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ తరహా రాకెట్ల అవసరమైంది. శనివారం ప్రయోగించే ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం కూడా అటువంటి ప్రయోజనాత్మకమైనదే. మూడు దశలతో నిర్మించిన ఈ రాకెట్ 19 నిమిషాలలోగానే నిర్ణీత అంతరిక్ష కక్ష్యకు చేరేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. 167 కిలోమీటర్లు, 173 కిలోమీటర్ల పెరిజి, 33,540 కిలోమీటర్లు, 40,781 కిలోమీటర్ల అపోజిల మధ్య వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్నారు.

**నేటి నుంచే కౌంట్‌డౌన్**
జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి శుక్రవారం మధ్యాహ్నం 2.05 గం. నుంచి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. కౌంట్‌డౌన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాకెట్ నింగికి ఎగురుతుంది. గురువారం శ్రీహరికోటలో కీలక సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న కారణంగా ప్రస్తుతం నిర్దేశించిన సమయానికి రాకెట్ ప్రయోగం ఉంటుందని ఆశిస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ షార్‌ను చేరుకొని ప్రయోగ సన్నాహాలు చేస్తున్నారు.

# నలుగురి నామినేషన్

>> కల్లో అనూహ్యంగా బదిలోకి దిగి. తమ అభ్యర్థిని గెలిపించుకుంది తెలుగుదేశం పార్టీ దింతో రాజ్యసభ ఎన్నికల పోటీ విషయంలో టిడిపి ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనే చర్చ జోరుగా సాగింది. వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు సీట్లు దక్కని సిట్టింగులు మరికొందరు ఎమ్మెల్యేలు వైఎస్సార్సీపై అసంతృప్తితో ఉన్నారని. ఇది క్యాష్ చేసుకోవడానికి టిడిపి తన అభ్యర్థిని పోటీకి దింపుతుందనే ప్రచారం సాగింది. కానీ బలం లేకపోవడంతో బరిలో దిగకూడదని నిర్ణయించుకుంది టిడిపి సీనియర్ల సమావేశంలో స్వయంగా చంద్రబాబు నాయుడే ఈ విషయన్ని ప్రకటించారు. ఇక రేసు నుంచి టిడిపి తప్పుకోవడంతో మూడు సీట్లు వైఎస్సార్సీ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైపోనట్లు అయిందనుకుంటుండగా స్వతంత్ర అభ్యర్థి రంగంలోకి వచ్చారు..,ఇక ఈ మూడు స్ధానాలు వైకాంగ్రెస్ పార్టీకి దక్కితే రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీల సంఖ్య 11కు చేరుతుంది.టిడిపికి గత 41 ఏళ్లలో ఎన్నడులేని రీతిలో రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది.

# సీటు ఉంటుందా, ఊడుతుందా?

>> వెంకట వేణుగోపాల్ (చంటినాయన)ను ఈ సారి ఎన్నికల బరిలోకి దించాలని భావిస్తున్న నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు కూడా బుధవారం సిఎంఒకు వెళ్లి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలతో మాట్లాడి నట్లు సమాచారం. పర్చూరులోనే కొనసాగాలని ఇటీవల తనను కలిసినప్పుడు ఆమంచి కృష్ణమోహన్‌కు సిఎం స్పష్టం చేశారు. చీరాం వెళ్లేందుకే మొగ్గు చూపుతున్న ఆమంచి సిఎం చెప్పడంతో పర్చూరులో కొనసాగుతున్నారు. అయితే అందుకోసం ఆయన సిఎంఒ మద్దతు కోరుతున్నారు. అందులో భాగంగా బుధవారం సీఎంఒకు వెళ్లి నియోజకవర్గ పనులపై చర్చించారు. రేపల్లెలో తనను తిరిగి సమన్వయకర్తగా నియమించాలని కోరుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ, తనకు ఏదో ఒక చోట టికెట్ ఇవ్వాలని కోరుతున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ కూడా సీఎంఒకు వచ్చి వెళ్లారు.నెల్లూరు ఎంపీ నెల్లూరు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ అయ్యారు. మరో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితోపాటు ఆదాల కూడా పార్టీ మారబోతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో ఆయన సిఎంను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తల మార్పుచేర్పుల నేపథ్యంలో పలువురు నేతలు బుధవారం సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. వీరిలో కొందరు ముఖ్యమంత్రిని మరికొందరు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకొందరు సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డిని కలిసి వెళ్లారు.

# సింహం నోట యువకుడు బలి



>> ఆహారాన్ని వేసే ప్రాంతం నుండి బోనులోకి దూకేశాడు. అప్పటికే మద్యంమత్తులో ఉన్నట్లు గుర్తించిన అక్కడే ఉన్న సందర్శకులకు తానో సింహబలుడు అనేలా సింహం వద్దకు వెళ్లి సెల్ఫీతీసుకునేందుకు తొడ కొట్టాడు. బోనులో ఉన్న మగసింహం దొంగలపూర్ యువకుడిపై దాడిచేసింది. ఒంటిపై ఉన్న దుస్తులను చింపేసి మెడపై దాడిచేసి నోటకరిచింది. ఉన్నఫళంగా ప్రాణాలు కోల్పోయాడు. తోటి సందర్శకులు ఈ విషయాన్ని వెంటనే జూ సిబ్బందికి తెలిపారు. జూ అధికారులు సింహాల ఎన్‌క్లోజర్ వద్దకు చేరుకున్నారు. దాడిచేసిన మగసింహాన్ని బోనులో బంధించారు. మృతదేహాన్ని అక్కడ నుండి బయటకు తరలించారు. సాధారణంగా తిరుపతి జూలో సందర్శకులను ఎవరినీ ఎన్‌క్లోజర్స్ లోపలకు అనుమతించారు. చుట్టూ భారీ ఇనుపకంచే వేశారు. అయితే సరదాగా సెల్ఫీకోసం దూకిని యువకుడు సింహానికి బలవడంతో అక్కడ అందరూ భయంతో పరుగులు తీశారు. తీవ్ర విషాదం నెలకొంది. తిరుపతి జూలోని సింహాల ఎన్‌క్లోజర్స్‌లో సుందరి, కుమార్, దొంగలపూర్ అనే మూడు సింహాలు సందర్శకుల కోసం ఉంచారు. ఈ సింహాల్లో దొంగలపూర్ మగసింహం వద్దకు బోనులోపలకు గుర్జార్ రావడంతో ఒక్కసారిగా దాడిచేసి చంపితినింది. ఈసంఘటనపై తిరుపతి అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా జూలో సిబ్బంది కూడా ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జంతువుల ఎన్‌క్లోజర్స్ వద్ద రక్షణగా ఉంటారు. ఈ సంఘటనతో తిరుపతి జూ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. వెంటనే జూలోపల ఉన్న సందర్శకులను బయటకు పంపారు.

# రాజ్యాంగ విరుద్ధం..

>> ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లభ్యం అవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు తాము స్వీకరించిన విరాళాల గురించి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం-2017లో సవరణలు చేసింది. దాంతో ఎన్నికల బాండ్ల విధానంలో పారదర్శకత లోపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. అవేమీ లక్ష్యపెట్టని ఎన్డీయే ప్రభుత్వం అప్పటినుంచి బాండ్లరూపంలో విరాళాలను స్వీకరిస్తోంది. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు కూడా ఈ విరాళాలు బాండ్లరూపంలోనే అందుతున్నాయి. దేశంలో అత్యధికవిరాళాలు అధికారంలోని బిజెపికి తర్వాత కాంగ్రెస్ పార్టీ, ఆతర్వాత డిఎంకె ప్రాంతీయ పార్టీకి అందుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు మళ్లీ బాండ్లను విడుదలచేసే ప్రమాదం ఉన్నందున ఈ పథకంపై తక్షణమే ఒకనిర్ణయం ప్రకటించాలని పిటిషనర్లు ఈ పథకాన్ని పిటిషనర్లు సవాల్ చేసారు. సహజంగా పార్టీలు తమకు వస్తున్న విరాళాలను ఆడిట్‌నివేదికల రూపంలో ఎన్నికల సంఘానికినివేదిస్తుంటాయి. సాలీనా వీటినిర్వహణ తప్పనిసరి లేనిపక్షంలో గుర్తింపును కూడా రద్దుచేసే అవకాశం లేకపోలేదు.

## వారం - వర్జ్యం

తేది : 16-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
సప్తమి ఉ.8.55, భరణి ఉ.8.46
వ.రా.8.46-10.22,దు.ఉ.9.02-9.48
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.40-10.20
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు

**వృషభం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**మిథునం:** శ్రమకు అదృష్టం తోడవుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**కర్కాటకం:** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. వస్తు కొనుగోలు.

**సింహం:** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**కన్య:** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల:** కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**మకరం:** ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 669172
2nd Prize Rs.7000/- 91987
3rd Prize Rs.3500/-
01890 03282 22416 29995 30640
49683 54876 56272 63948 76101
4th Prize Rs.200/-
0688 0780 1780 3437 3480 5203 5284
6215 6414 8684
5th Prize Rs.100/-
0200 0942 1176 1202 2605 2648 8085
8105 8462 8751
6th Prize Rs.50/-
0181 1796 3432 4803 5664 7436 8916
0188 1808 3472 4886 5883 7688 8924
0279 2049 3474 4978 5967 7703 8932
0302 2082 3496 4988 5992 7945 9036
0432 2166 3550 5048 6050 7982 9119
0490 2405 3625 5055 6337 8092 9214
0564 2490 3886 5064 6416 8464 9565
0582 2536 3936 5086 6582 8465 9686
0674 2601 4048 5143 6649 8468 9755
0954 2941 4390 5245 6673 8520 9998
1066 3014 4427 5328 7141 8548
1264 3053 4466 5399 7168 8585
1269 3068 4491 5430 7247 8683
1363 3360 4544 5514 7258 8766
1400 3380 4748 5608 7333 8839

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 721584
2nd Prize Rs.7000/- 27642
3rd Prize Rs.3500/-
17559 21079 34055 45082 56785
65670 65732 78479 98502 99246
4th Prize Rs.200/-
1372 2803 2898 3308 4318 5798 5949
8338 8542 9083
5th Prize Rs.100/-
0448 0627 2245 3839 3971 4932 6087
6266 7135 8528
6th Prize Rs.50/-
0080 2091 3504 5057 6248 7166 9121
0408 2261 3749 5094 6249 7247 9254
0545 2263 3764 5108 6255 7296 9286
0812 2287 3777 5128 6275 7298 9418
1061 2332 3796 5190 6283 7325 9598
1167 2336 3909 5202 6450 7677 9607
1235 2416 4041 5289 6460 7690 9646
1280 2514 4497 5368 6546 8001 9653
1500 2556 4531 5390 6657 8114 9768
1507 2623 4610 5417 6698 8195 9825
1690 2888 4620 5562 6772 8506
1806 2963 4668 5684 6786 8583
1839 3240 4713 5704 6896 8632
1842 3316 4859 6122 6990 8934
1947 3486 4987 6184 7018 9046

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:15/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 342640
2nd Prize Rs.7000/- 81464
3rd Prize Rs.3500/-
01352 02594 02706 03287 04712
39401 61100 64356 81626 91399
4th Prize Rs.200/-
0303 0637 1911 4002 4220 8512 9447
9586 9615 9717
5th Prize Rs.100/-
1016 2367 2635 2973 3181 4791 5003
5199 8505 8821
6th Prize Rs.50/-
0152 1968 4066 5359 6704 7689 9181
0236 2076 4222 5421 6814 7974 9259
0631 2126 4346 5435 6905 7992 9297
0929 2287 4385 5519 6967 8000 9493
0941 2392 4409 5575 6989 8044 9507
1170 2613 4422 5653 7010 8059 9578
1255 2666 4450 5692 7022 8143 9619
1315 2668 4788 5785 7156 8417 9726
1400 2863 4845 5891 7161 8534 9896
1427 2864 4860 5975 7260 8620 9909
1497 2895 4915 6087 7317 8630
1658 3394 4930 6139 7440 8699
1739 3734 5021 6624 7530 8819
1793 3773 5113 6655 7592 9068
1798 3890 5285 6702 7647 9078

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 882351
2nd Prize Rs.7000/- 22538
3rd Prize Rs.3500/-
18198 23459 31872 32796 58137
67363 67884 77142 81469 97001
4th Prize Rs.200/-
0501 1132 6134 7461 7824 7969 9089
9165 9872 9998
5th Prize Rs.100/-
1577 3145 3758 4091 4599 6166 7855
7886 8511 9699
6th Prize Rs.50/-
0079 1490 2821 3984 4988 7064 9010
0222 1545 2830 4027 5280 7145 9030
0459 1578 2879 4149 5466 7260 9133
0505 1585 2893 4226 5647 7649 9297
0642 1614 3023 4358 5652 7678 9359
0866 1687 3137 4411 5776 7680 9382
0879 1863 3140 4476 5973 7764 9383
0964 1927 3222 4478 6269 7848 9407
1148 1960 3272 4541 6529 7857 9589
1165 2352 3453 4578 6580 7970 9625
1204 2390 3490 4664 6587 8223
1222 2391 3558 4733 6720 8442
1268 2405 3703 4779 6962 8577
1317 2638 3949 4783 7022 8639
1418 2768 3958 4864 7032 8831

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 447849
2nd Prize Rs.7000/- 34744
3rd Prize Rs.3500/-
10887 21749 31260 36417 50448
53815 54451 57603 93442 97321
4th Prize Rs.200/-
0418 1018 1107 3191 3590 4676 7665
7959 8993 9914
5th Prize Rs.100/-
0639 1743 1904 2502 3797 4877 4925
5980 7150 8814
6th Prize Rs.50/-
0018 1976 3440 5213 6763 8252 9474
0163 2240 3688 5413 6854 8258 9513
0217 2286 3802 5459 6897 8260 9547
0328 2399 3818 5478 6975 8486 9572
0893 2497 3884 5515 6987 8640 9661
0986 2555 3937 5518 7176 8673 9840
1040 2603 4052 5529 7330 8980 9888
1060 2681 4079 5554 7394 8986 9931
1070 2784 4139 5632 7420 9007 9965
1112 2803 4191 5729 7434 9118 9983
1148 2961 4324 5922 7570 9135
1291 2998 4374 6134 7601 9214
1337 3065 4622 6318 7773 9350
1706 3237 4798 6493 7803 9382
1846 3305 4888 6585 7836 9464

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 583543
2nd Prize Rs.7000/- 41925
3rd Prize Rs.3500/-
01476 11819 30251 38304 83617
85380 86676 90569 93381 93658
4th Prize Rs.200/-
0809 0853 1130 2167 2727 2825 4124
7302 7621 8470
5th Prize Rs.100/-
0492 0902 1577 1651 2134 2663 3830
5072 9132 9895
6th Prize Rs.50/-
0066 1608 3085 4844 6404 7939 9480
0266 1781 3236 5101 6484 8064 9641
0282 1937 3334 5327 6511 8313 9651
0319 2169 3392 5414 6592 8406 9710
0421 2170 3747 5422 6597 8462 9730
0503 2321 3945 5463 6621 8491 9746
0742 2324 4105 5556 6705 8511 9826
1045 2407 4148 5666 6892 8672 9906
1194 2425 4307 5737 6952 8824 9912
1243 2445 4324 5874 6967 8848 9982
1293 2520 4343 6009 6992 8903
1403 2657 4434 6112 7678 8935
1454 2899 4474 6188 7747 8972
1526 2964 4582 6208 7875 8974
1556 2999 4589 6217 7878 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 118397
2nd Prize Rs.7000/- 28411
3rd Prize Rs.3500/-
20816 35628 39191 66073 68505
69343 69554 75745 80926 82906
4th Prize Rs.200/-
2127 2579 2804 3244 4685 4762 5937
6116 8264 8382
5th Prize Rs.100/-
0463 0681 0862 1192 2825 3003 5301
6459 7746 8735
6th Prize Rs.50/-
0000 2871 4182 5473 6370 7723 9380
0367 2896 4183 5500 6385 7945 9437
0405 2920 4202 5503 6419 8006 9444
0798 3144 4776 5550 6571 8015 9657
1152 3194 4904 5616 6635 8052 9712
1171 3389 4951 5619 6735 8094 9719
1295 3487 4959 5791 6742 8125 9757
1585 3597 4978 5941 6820 8148 9812
1712 3644 5017 6037 7075 8194 9872
1865 3778 5022 6050 7084 8280 9887
1966 3796 5170 6108 7162 8374
2142 3830 5181 6141 7305 8514
2401 3892 5201 6143 7399 8765
2746 4028 5459 6180 7425 9118
2767 4059 5465 6233 7602 9247

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 237599
2nd Prize Rs.7000/- 85853
3rd Prize Rs.3500/-
02734 07696 17862 28977 30503
41530 78066 82170 82307 86700
4th Prize Rs.200/-
0181 1312 1370 3408 3532 4850 5087
5893 7452 7900
5th Prize Rs.100/-
1925 2644 3509 3908 3962 4916 6112
7591 8449 9144
6th Prize Rs.50/-
0030 1803 3167 4159 6003 8077 9416
0161 1820 3240 4280 6122 8212 9438
0214 1832 3256 4495 6154 8402 9497
0271 1941 3269 4556 6437 8473 9617
0282 1973 3363 4930 6438 8562 9715
0336 2029 3398 4998 6539 8599 9739
0397 2325 3440 5079 6728 8647 9879
0750 2646 3457 5108 6909 8689 9926
1173 2714 3505 5161 7188 8692 9968
1234 2729 3535 5172 7449 8834 9990
1296 2738 3630 5237 7519 8841
1450 2889 3716 5307 7550 8947
1524 2965 3928 5407 7642 9025
1638 3133 3998 5617 7698 9162
1787 3153 4089 5677 7727 9192

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 926620
2nd Prize Rs.7000/- 52423
3rd Prize Rs.3500/-
09595 27652 30907 36689 38082
51469 60684 73452 75254 89429
4th Prize Rs.200/-
0814 1653 3288 4579 5716 7283 7679
8349 8625 9871
5th Prize Rs.100/-
0960 1535 3114 3623 4169 4685 7364
8314 8424 9643
6th Prize Rs.50/-
0058 1728 3945 5514 6264 7594 9040
0237 1765 4006 5568 6374 7701 9111
0491 1829 4309 5634 6382 7978 9139
0522 1922 4778 5723 6550 8052 9192
0556 2209 4913 5732 6665 8127 9417
0635 2703 4982 5805 6752 8234 9441
0746 2713 5078 5848 6786 8325 9533
0799 2881 5127 5979 6799 8428 9631
0808 2998 5197 5992 6819 8433 9722
0884 3146 5202 6131 6864 8639 9986
0952 3252 5266 6156 7161 8786
1048 3537 5270 6165 7389 8861
1085 3578 5428 6202 7522 8906
1140 3674 5430 6214 7533 8908
1274 3887 5473 6226 7565 8941

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 452494
2nd Prize Rs.7000/- 72265
3rd Prize Rs.3500/-
10900 42492 42604 49994 54258
54711 80916 86711 91184 97926
4th Prize Rs.200/-
0873 1083 4025 4602 4810 8479 8726
9073 9748 9971
5th Prize Rs.100/-
1342 1629 2178 3060 6347 6450 8189
8212 9569 9840
6th Prize Rs.50/-
0148 1689 2567 4270 5602 7209 9135
0265 1764 2685 4307 5613 7225 9309
0425 1815 2904 4308 5677 7346 9345
0439 1926 2914 4553 5723 7468 9379
0500 1932 2921 4567 5951 7487 9456
0533 1966 2930 4635 6189 7494 9673
0535 2019 3174 4789 6493 7550 9703
0778 2056 3287 4834 6614 8083 9791
0797 2073 3347 4898 6814 8356 9933
0806 2248 3638 4911 6914 8754 9987
1123 2272 3703 5108 6920 8838
1204 2334 3724 5176 6986 9023
1349 2388 3950 5237 7145 9045
1497 2472 4023 5474 7176 9129
1566 2497 4202 5476 7183 9130

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 351490
2nd Prize Rs.7000/- 84978
3rd Prize Rs.3500/-
16617 27806 38712 49433 49920
51887 62523 73361 84173 95371
4th Prize Rs.200/-
0563 1731 1757 2125 4194 6074 7317
7681 7812 8839
5th Prize Rs.100/-
0396 0523 0903 1173 3045 5008 6304
6876 8736 9187
6th Prize Rs.50/-
0013 1449 3374 5023 5938 7176 8992
0128 1509 3403 5055 6031 7510 8997
0165 1510 3530 5111 6202 7538 9211
0178 1823 3545 5123 6214 7637 9337
0180 1910 3765 5248 6226 7677 9343
0423 1969 3784 5287 6350 7891 9387
0456 2274 3963 5507 6378 7899 9564
0539 2319 4082 5578 6587 7970 9829
0590 2476 4104 5616 6648 8105 9996
0660 2531 4338 5620 6676 8119 9998
0809 2569 4476 5683 6810 8233
0897 2969 4869 5694 6845 8472
0938 3118 4908 5795 6929 8686
1135 3154 4952 5799 6998 8885
1381 3157 4980 5813 7151 8906

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 126956
2nd Prize Rs.7000/- 59222
3rd Prize Rs.3500/-
15377 26337 37442 48345 48908
59412 61823 72335 83688 94372
4th Prize Rs.200/-
1196 1285 1913 2169 3027 6704 7309
8342 8830 9951
5th Prize Rs.100/-
0102 2085 2188 2817 3075 4105 5180
5981 7439 9375
6th Prize Rs.50/-
0235 1090 3138 4913 6700 7939 8916
0270 1200 3207 4959 6779 7966 9233
0386 1232 3310 5066 6797 7989 9299
0415 1360 3700 5119 6824 8064 9345
0476 1693 3727 5193 6901 8132 9407
0498 1888 3770 5695 6902 8243 9449
0537 2368 3922 5807 6954 8297 9453
0605 2453 4241 5811 7209 8308 9502
0757 2508 4243 6101 7271 8375 9528
0769 2646 4323 6160 7273 8557 9677
0803 2702 4384 6277 7290 8558
0879 2738 4459 6495 7504 8663
0934 2858 4551 6527 7554 8686
0975 2997 4686 6563 7744 8730
1013 3098 4856 6664 7878 8792

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 16 పేజీలు: 12 వెల: 6.50

అజిత్ పవార్‌దే నిజమైన ఎన్సీపీ: స్పీకర్ 5లో

ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు



## రైతుల ఆందోళన మరింత ఉధృతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ఢిల్లీ సరిహద్దుల్లోకి చేరుకున్న రైతులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేస్తున్నారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని ప్రధాన డిమాండ్‌తోపాటు ఉద్యమంలో రైతులపై పెట్టి నకేసులు ఎత్తివేయాలని, అలాగే పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులపై వరిదుబ్బులు దగ్ధంకేసులు ఎత్తివేయాలన్న డిమాండ్లతో రైతులు పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లనుంచి భారీ సంఖ్యలో వచ్చినసంగతి తెలిసిందే. వీరందరినీ ఎక్కడికక్కడ కట్టడిచేస్తూ ఢిల్లీపోలీసులు భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేసినా రైతులు అవేమీ లక్ష్యపెట్టడంలేదు. ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ చల్లోకు మద్దతుగా పంజాబ్‌లో రైతులు రైలు పట్టాలపై కూర్చుని నిరసనలు తెలిపారు. దీనితో రెండురైళ్లను రద్దుచేసి మరో ఆరింటిని దారిమళ్లించినట్లు అంబాలా రైల్వే డివిజన్ అధికారులుప్రకటించారు. అలాగే టోల్‌ప్లాజాలవద్దకూడా రైతులు ఆందోళనలు చేపట్టారు. దీనితో టోల్ వసూళ్లకేంద్రాలవద్ద భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ స్తంభనతో రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. ఇప్పటికే హర్యాణాప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మార్చ్ కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నేతలతో మూడోదశ చర్చలకు సిద్ధం అయ్యారు. నిరసనల రైతుసంఘాల నాయకులతో కేంద్ర మంత్రులు అర్జున్‌ముండా, పియూష్‌గోయల్, నిత్యానంద్‌రాయ్‌లు గురువారం చర్చలుజరిపారు. మా డిమాండ్లు నెరవేరేంతవరకూ ఉద్యమాన్ని నిలిపివేసే ఆలోచన లేదని రైతునేతలుప్రకటించారు.

## 'ఎన్నికల బాండ్లు' రాజ్యాంగ విరుద్ధం..



### మార్చినెలాఖరుకల్లా తీసుకున్న మొత్తాలు తిరిగి ఇచ్చేయాలి

### ఎన్నికల సంఘం మొత్తం వివరాలు వెల్లడించాలి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని భారతీయ స్టేట్‌బ్యాంకు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు సిజెఐ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచారహక్కును ఉల్లంఘించడమేనని ధర్మాసనం తెలిపింది. నల్లధనాన్ని అరికట్టేందుకు ఇదొక్కటే మార్గం కాదని, ఆ కారణంతో సహ చట్టాన్ని ఉల్లంఘించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. విరాళాలు ఇచ్చిన పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని అవుతుందని ధర్మాసనం తెలిపింది. సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే 'కంపెనీలచట్టం'లో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రో కో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండడంతో పారదర్శకత లోపించిందని, అందువల్ల ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చే విరాళాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాల్సిందేనని స్పష్టం చేసింది.

2019 ఏప్రిల్ 12 నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు సుప్రీం ఆదేశాలు జారీచేసింది. మార్చి 13లోగా ఆ వివరాలను వెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఇసిని ఆదేశించింది. రాజకీయ పార్టీలకు అందే నిధుల్లో పారదర్శకత తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చింది. ఈ పథకాన్ని సవాల్ చేస్తూ ఎడిఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకుర్, సిపిఎం, మరో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబరులో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు రిజర్వుచేసిన తీర్పును తాజాగా గురువారం వెలువరించింది. ఎన్నికల బాండ్లు ఒక >>2

# వలంటీర్లు నా సేవా సైన్యం



గురువారం గుంటూరుజిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన కార్యక్రమంలో చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

### ప్రజల చెంతకు సంక్షేమాన్ని చేరవేసే వారధులు

### ప్రతిగ్రామంలో స్కూళ్లు, ఆసుపత్రులు మారాయి

### గడపగడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ మనదే

### చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం

### రాష్ట్రవ్యాప్తంగా 7రోజులపాటు పురస్కార వేడుకలు

### వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో సిఎం జగన్

**గుంటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజాసంక్షేమ పథకాలైన నవరత్నాల పథకాలను పరిపాలనా సంస్కరణలను ప్రజలకు చేరవేసే బాధ్యత తీసుకున్న యువసైన్యమే వాలంటీర్ల వ్యవస్థ అని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో దోచుకున్నారని సిఎం మండిపడ్డారు. జన్మభూమి కమిటీ, సచివాలయ వ్యవస్థ మధ్య చాలా తేడా ఉందన్నారు. పేదలకు సేవచేయటానికి మన వ్యవస్థలు పుట్టాయన్నారు. మన వ్యవస్థల ద్వారా అన్నిగ్రామాల్లో పాఠశాలలు ఆసుపత్రులు మారాయని పేర్కొన్నారు. ఇంటింటి ఆరోగ్యాన్ని దృష్టిలోపెట్టుకుని 'సురక్ష' పథకాన్ని ప్రవేశ పెట్టటం జరిగిందని సిఎం పేర్కొన్నారు. గురువారం గుంటూరుజిల్లా ఫిరంగిపురంలో 'వాలంటీర్ల అభినందన సభ'లో సిఎం ప్రసంగించారు. గత ప్రభుత్వంలో ప్రతిపథకానికి లంచం ఇవ్వాల్సిందే అని చెబుతూ, గత ప్రతి పనికి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వాలంటీర్లు సూర్యుడు ఉదయించే ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు.

కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని, గడపగడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ఏరకంగా పేదవాడి భవిష్యత్ మార్చాలని తపన, తాపత్రయపడుతూ అడుగులు వేశామో, ఏ రకంగా ఒక విప్లవాన్ని తీసుకొచ్చామో; అనే విషయాలు ఇవాళ జ్ఞాపకం చేసుకుంటున్నామని అన్నారు. వాలంటీర్ల సైన్యం ప్రతి పేద ఇంట వారి బతుకులు మారాలని, ఆ పేదవాడి ఇంట్లోనుంచి బయటకు రాబోయేతరం.. ఆ పేదరికం సంకెళ్లు తెంచుకోవాలన్న తపన, తాపత్రయంతో మనంతీసుకొస్తున్న విప్లవాత్మక పథకాలన్నీ, ఒక్క రూపాయి >>2

# సీటు ఉంటుందా, ఊడుతుందా?

### • వైఎస్సార్సీ నేతల్లో టెన్షన్ టెన్షన్ • సిఎం జగన్‌తో పలువురు నేతల చర్చలు

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపిలో వైఎస్సార్సీ నేతలల్లో టెన్షన్‌తో కూడిన వాతావరణం నెలకుంది. ఎవ్వరి సీటు ఉంటుందో, ఊడుతుందో తెలియని వాతావరణ వైకాంగ్రెస్ ఎంపీల్లో ఉంది. ఒక ప్రభుత్వ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటునే సిఎం జగన్ పార్టీలో మార్పులు చేస్తున్నారు. గతంలో ఆరు విడుతలో అభ్యర్థుల మార్పు వ్యవహారంలో కొందరు ఇతర పార్టీల వైపుకు మరలినా, ఎక్కువ భాగం తిరిగి పార్టీలో కొనసాగడానికి సిద్ధమవుతున్నారు. ఆ దిశలో వారిని జగన్ బుజ్జగించగలుగుతున్నారు. నిన్నంతా దాదాపుగా ఇదే వ్యవహారంలో సిఎం జగన్ గడిపారు. ఈ రోజు ఆయన ప్రభుత్వ కార్యక్రమాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అయినప్పటికి పార్టీ అంశాలపై కొంత కసరత్తు చేసిన వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆలూరు నియోజవకర్గ సమన్వయకర్త విరూపాక్షి అక్కడ టికెట్ రేసులో ఉన్న కప్పట్రాళ్ల బొజ్జమ్మతో ముఖ్యమంత్రి జగన్ వేర్వేరుగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలో



సమన్వయంతో పనిచేసుకోవాలని వారిద్దరికీ చెప్పినట్లు తెలిసింది. తిరిగి అధికారంలోకొస్తే తగిన గుర్తింపునిస్తామని బొజ్జమ్మకు సిఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. తర్వాత విరూపాక్షితో మాట్లాడిన సిఎం నియోజకవర్గంలో బొజ్జమ్మ ఆమె వర్గం మీకు సహకరిస్తారు. కలిసి పనిచేసి పార్టీని గెలిపించుకురండి అని చెప్పినట్లు తెలిసింది. నియోజవకర్గంలో తాగునీటి సమస్య గురించి విరూపాక్షి చెప్పగా. పరిష్కారానికి చర్యలు తీసుకుందామని సిఎం హామీ ఇచ్చారు మంగళగిరి నియోజకవర్గంలో పరిస్థితిపై సోమవారం ముఖ్యమంత్రి జగన్‌తో కలిసి మాట్లాడిన ఆ నియోజకవర్గ వైఎస్సార్సీ సమన్వయకర్త గంజి చిరంజీవి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చి సజ్జల గుంటూరు జిల్లా పార్టీ సమన్వయకర్త విజయసాయిరెడ్డితో చర్చించారు. నియోజకవర్గ పార్టీ నేతలు వేర్వేరు గ్రూపులుగా విడిపోవడంతో వారి మధ్య సమన్వయం చేసి పార్టీని బలోపేతం చేయాలనే దిశగా ఈ చర్చలు జరిగాయి. మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తను మారుస్తారు విస్తృత ప్రచారం సాగుతున్న నేపథ్యంలో నేతలంతా వరుసగా మూడు రోజుల నుంచి సీఎంవో చుట్టూ తిరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తన కుమారుడు మేకా >>2



## సింహం నోట యువకుడు బలి

### తిరుపతి ఎస్వీజూలో ఊహించని విషాదం

**తిరుపతి,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్‌క్లోజర్‌లో ఉన్న సింహంతో సెల్ఫీ తీసుకోవడానికి మొండిధైర్యంతో దూకిన ఓ యువకుడు చివరకు సింహం దాడితో బలయ్యాడు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్‌క్లోజర్‌లోకి దూకడంతో ఈ విషాద సంఘటన గురువారం మధ్యాహ్నం తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో చోటు చేసుకుంది. సింహాల ఎన్‌క్లోజర్ బయట మాత్రమే సందర్శకులకు అనుమతి ఉంది. నిత్యం సందర్శకుల సందడితో ఉండే ఎస్వీజూలో సింహాల ఎన్‌క్లోజర్స్ లోపలకు ఎవరికీ అనుమతి లేదు. ఈ నిబంధనలను ఉల్లంఘించి రాజస్థాన్‌కు చెందిన సందర్శకుడు ప్రహ్లాద్ గుర్జార్ (38) గురువారం మధ్యాహ్నం సింహాలకు >>2

## 3 రాజ్యసభ సీట్లకు నలుగురి నామినేషన్

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజ్యసభ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ నేటితో ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. నలుగురు అభ్యర్థులు నామినేషన్లు వేసారు. రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయని భావించారు. అయితే చివరి క్షణాల్లో ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్‌ను దాఖలు చేసారు. మూడు సీట్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు నామినేషన్ల దాఖలు చేశారు. వీరు రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు వైఎస్సార్సీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి గొల్ల బాబురావు రంగంలో ఉండగా నామినేషన్లు చివరి రోజున రాజ్యసభ రేసుకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ సారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని నేతలకు క్లారిటీ ఇచ్చారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు. దీంతో వైఎస్సార్సీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని భావించారు.

అయితే నామినేషన్లు గడువు ముగిసే సమయానికి నెల్లూరు చెందిన పెమసాని ప్రభాకర నాయుడు ఇండిపెండెంట్‌గా రాజ్యసభకు పోటీ చేసేందుకు నామినేషన్ వేసినట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ అంశం ధృవీకరించలేదు. ఈ సాయంత్రంతో ఎన్నికల అధికారి ఈ విషయాన్ని ధృవీకరించారు. పెమసాని ప్రభాకరనాయుడుతో పాటు నలుగురు అభ్యర్థులు రంగంలో ఉన్నట్లు రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. దీని తరువాత అభ్యర్థుల తమ ఏకగ్రీవంగా ఎంపికవుతారనే విశ్వాసంతో వైకాంగ్రెస్ పార్టీ ఉంది. వారి గెలుపు ఏకగ్రీవమేనని ఈ విషయం లాంఛనంగా జరుగుతుందనివారంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్ని >>2

## మాజీమంత్రి కిశోర్ చంద్రదేవ్ టిడిపికి రాజీనామా



**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా) ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ తెలుగుదేశం పార్టీకి, ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. ఈమేరకు తన రాజీనామాను పార్టీ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పంపించారు. ఎన్డీఏ కూటమిలో చేరేందుకు టిడిపి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. విధ్వంసకర శక్తులతో చేతులు కలపడం సహించరాని >>2



వార్త

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

- శ్రీ రమణ మహర్షి

# క్విడ్‌ప్రోకో ఎన్నికల బాండ్లకు చెల్లుచీటీ...!

రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న ఎన్నికల బాండ్లచెల్లుబాటుపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించి ఇప్పటికయినా పార్టీల్లో పారదర్శకతను పెంపొందించుకోవాలని హితవు చెప్పింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం తేల్చి చెప్పింది. రాజ్యాంగంలోని 19(1) అధికరణం ప్రకారం సమాచార హక్కుచట్టానికి కూడా ఇవి విఘాతం కలిగిస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగధర్మాసనం వివరించింది. స్వాతంత్ర్యానంతరం రాజకీయ పార్టీలు తమ మనుగడ కోసం, ఆర్థిక పరిపుష్టికోసం, ఎన్నికల వ్యయాలు, ప్రచారం ఇతరత్రా వాటికోసం విరాళాలు సేకరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పారిశ్రామిక రంగంనుంచి ఈనిధులు ఎక్కువగా అందు తున్నాయి. కార్పొరేట్లు, ప్రభుత్వనుంచి ఎక్కువప్రోత్సా హ కాలు ఆశించేవారే స్వతహాగా ఎక్కువ విరాళాల రూపంలో అందిస్తారన్నది జగమెరిగిన సత్యమే. తద్వారా వారి సొంతప్రయోజనాలు, పారిశ్రామికప్రయోజనాలను కూడా నెరవేర్చుకునేందుకు ఎక్కువ సౌలభ్యం ఏర్పడు తుందనేది ప్రజాస్వామ్య వాదుల వాదన. సుదీర్ఘకాలంగా నడుస్తున్న ఈతతంగానికి ఎన్నికల బాండ్లు కొంత పారదర్శకతను తెచ్చినా ఎంతమాత్రం సరిపోదని నేటి సుప్రీం కోర్టు తీర్పు తేటతెల్లంచేసింది. ఎంతమొత్తం విరాళాలచ్చినా ఇప్పటివరకూ అత్యంత గోప్యంగా నడిచేది. ఇకపై పూర్తి పారదర్శకత ఉండాలనికూడా హితవు పలికింది. వాస్తవానికి ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ఇతర పౌరహక్కులసంఘాలు దాఖలుచేసిన ఈ పిటిషన్లపై విచారణను గత ఏడాది నవంబరులోనే పూర్తిచేసి తీర్పును రిజర్వుచేసింది. గురువారం ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఈ బాండ్లురాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టంచేసింది. ఒకవిధంగా ఈ బాండ్ల సేకరణ అనేది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకిందకే వస్తుందని నల్లధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వెల్లడిస్తూనే రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం అనేది క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. విరాళాలు అందచేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం సమంజసం కాదని రాజకీయ పార్టీలకు ఎవరెవరు విరాళాలు ఇస్తున్నారో తెలియాల్సిన ఆవశ్యకతను కూడా ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈపథకాన్ని వెంటనే నిలిపివేయాలని, ఎన్నికల బాండ్లరూపంలో సేకరించిన విరాళాలను మొత్తం తిరిగి ఇచ్చివేయాలనికూడా రాజకీయ పార్టీలకు ఝులక్ ఇచ్చింది. ఎన్నికల కమిషన్లు, సెబీలు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని వచ్చే నెలాఖరునాటికి ఈ బాండ్ల పూర్తి వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఈ బాండ్లరూపంలో ఇస్తున్న విరాళాల మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం కూడా ఉల్లంఘించినట్లవుతుందని, సంస్థలనుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించేకంపెనీల చట్టంలోచేసిన సవరణలు ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని కేంద్రాన్ని తప్పుపట్టింది. కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటం పారదర్శకత లోపించిందని అందువల్ల ఎన్నికల బాండ్లవల్ల వచ్చిన రాబడులను అన్ని పార్టీలు కూడా స్పష్టంచేయాల్సిన అవసరం ఉందని వివరించింది. అంతేకాకుండా 2019 ఏప్రిల్ 12నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని భారతీయ స్టేట్ బ్యాంకును సైతం ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు బాండ్లసేకరణకుముందే ఈపథకంపై సమగ్ర విచారణ అవసరమని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టుపరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గత ఏడాది అక్టోబరులోనే విచారణజరిపిన న్యాయస్థానం తీర్పును తాజాగా వెలువరించింది. మొత్తంగా రాజకీయ పార్టీలకు 16,500 కోట్లరూపాయలు విరాళాలు అంటే ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. విరాళాల్లో అత్యధిక భాగం ఈపార్టీకే వచ్చాయి. 30విడతలుగా భారతీయ స్టేట్‌బ్యాంకు 28 వేల ఎన్నికల బాండ్లు విక్రయించింది. మొత్తం 16,518 కోట్లు వీటి విలువఅని తేల్చింది. ఒక్క బిజెపికే 6565 కోట్లు వస్తే కాంగ్రెస్ పార్టీకి 1122, టిఎంసి 1093, బిజెపికి 773కోట్లు, డిఎంకెకు 617 కోట్లు బాండ్ల రూపంలో అందాయి. మిగిలిన అన్నింటికి కూడా 500 కోట్లలోపే విరాళాలరూపంలో వచ్చాయి. గతంలో ఎవరు ఎంతమొత్తం విరాళాలు ఇచ్చారన్నది కూడా ఎంతోకొంత బయటకు తెలిసేది. ఈ ఎన్నికలబాండ్లు ఒకవిధంగా ప్రామిసరీ నోటు లాంటివి. ఎస్‌బిఐలో మాత్రమే ఇవి లభిస్తాయి. వ్యక్తులు, సంస్థలు, ట్రస్టులు, రాజకీయ పార్టీలు వీటిని కొనుగోలుచేసుకోవచ్చు. పార్టీలు తమకు బాండ్లరూపంలో వచ్చిన విరాళాలను ఎన్నికల ఖర్చులు, పార్టీప్రచారానికి వినియోగించుకుంటుంటాయి. అయితే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మరింత పారదర్శకత కోసమని ఎన్నికల బాండ్లపథకం అమలుకు తెచ్చింది. అయితే ఆర్థికచట్టాన్ని మాత్రం వివరాలు, విరాళాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని సవరణలు చేసింది. దీనితో పారదర్శకత లోపించిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఎన్డీయేప్రభుత్వం వాటిని లక్ష్యపెట్ట లేదు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదికతోపాటు కాంగ్రెస్ నేత జయాఠాకూర్ సిపిఎం, మరొక పిటిషనర్‌సుప్రీం కోర్టులో దాఖలుచేసిన వ్యాజ్యం సుదీర్ఘ విచారణ తర్వాత పార్టీలకు చెంపపెట్టు లాంటి తీర్పును వెలువరించిందనే చెప్పాలి. ప్పటికయినా రాజకీయ పార్టీలకు వేలకోట్ల రూపంలో ఇచ్చే విరాళాలను పారదర్శకంగా స్వీకరిస్తే కొంతవరకూ పార్టీల్లో ఉన్న లోపాయికారీ తనాన్ని నిర్మూ లించవచ్చు. ఏది ఏమైనా లోక్‌సభ ఎన్నికలకుముందు సుప్రీం వెలువరించిన తీర్పుతో రాజకీయ పార్టీలకు పెద్ద షాక్ అనే చెప్పాలి.

విజయమే అంతిమ లక్ష్యంకాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైనది ధైర్యం.



డబ్ల్యు.ఎమర్సన్

శత్రువుని గెలవడం కన్నా, శత్రుత్వాన్ని నిర్మూలించడం క్షేమదాయకం.



స్వామి వివేకానంద

# వ్యూహ ప్రతివ్యూహాలలో పార్టీలు తలమునకలు

**రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియాలంటే మరికొంత కాలం ఆగక తప్పదు**

భాస్కర్ యాలకంటి

ఏకపార్టీ పాలన నుండి సంకీర్ణ శకం ఆరంభం అయ్యాక ఏర్పడ్డ ప్రభుత్వాలు కుప్పకూలుతుండడంతో దాని నివారణ కోసం ఎన్నికలకు ముందే భారత ఎన్నికల యవనిక మీద కూటములు కట్టే సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టబడింది. అందులో భాగంగానే ఇప్పటికీ సరికొత్త రాజకీయ కూటములు ఏర్పడుతూనే ఉన్నాయి. భావసారూప్యత గల పార్టీల రాజకీయ పునరేకీకరణలో భాగంగా ఆర్నేళ్ల కిందట ఆర్బాటంగా ఆవిర్భవించిన ఇండియా కూటమి ఇప్పుడు మెల్లగా బీటలు వారుతున్నది. ఇరవైఆరు ప్రతిపక్ష పార్టీలతో గత జులై నెలలో పాత యూపిఏ తన పేరు మార్చుకొని ఇండియా కూటమిగా పురుడుపోసుకుంది. ప్రారంభంలో ఈ కూటమి బాగా విస్తరించి ఎన్డీయేను ఎదుర్కొనే ధీటైన శక్తిగా జాతీయ మీడియా దృష్టిని సైతం ఆకర్షించింది. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 422 స్థానాల్లో పోటీచేసింది. అయితే రానున్న 2024ఎన్నికల్లోమాత్రం కూటమిలోని మిత్రులకు దాదాపు 300 సీట్లు ఇవ్వవలసి వస్తుందని, కొన్ని ముఖ్యస్థానాలను సైతం త్యాగం చేయవలసి ఉంటుందని పార్టీ శ్రేణులకు ముందు నుంచే కాంగ్రెస్ ఉద్బోధిస్తూ వస్తున్నది. ఇదిలా వుండగా ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్‌కు శరాఘాతంగా మారాయని చెప్పవచ్చు. కనీసం మూడు రాష్ట్రాలలో సత్తా చట్టాలని ఆశపడ్డ కాంగ్రెస్‌కు నిరాశే మిగిలింది. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అధికారంలోకి రాగలిగింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. కూటమిలోని కొన్నిపార్టీలు కాంగ్రెస్‌ను బాహాటంగా విమర్శించటమే కాకుండా ఖాతరు కూడా చేయడంలేదు. కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరడంతో కొన్నిపార్టీలు కూటమికి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండగా మరికొన్ని పార్టీలు వేరే దారి వెతుక్కుంటున్నాయి. అందుకు విరుద్ధంగా ఎన్డీయే కూటమి మాత్రం తాను బలంగా లేని రాష్ట్రాలలో కొత్త పొత్తులకు తెరలేపుతున్నది. ప్రత్యర్థులకు సైతం అర్థం కాని కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఇండియా కూటమిలోని పార్టీలను సైతం తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతో, ఉత్తరప్రదేశ్‌లో ఆరెల్డీతో కొత్త పొత్తుల దిశగా సంకేతాలు వెలువడుతుండడం చూస్తుంటే రోజురోజుకు ఎన్డీయే మరింత బలపడే అవకాశాలు కనబడుతున్నాయి. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జెడిఎస్‌తో పొత్తు కుదర ఎన్డీయే కూటమి బలంగా కనబడుతుంది. తమిళనాడులో అన్నామలై నేతృత్వంలో బిజెపి రోజురోజుకు బలపడుతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, బిజెపిలో చేరడం ఆ పార్టీలో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. దక్షిణాదిన బలహీనంగా ఉన్నపార్టీకి ఇది కొంత ఊపిరిపోసినట్టు అయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువ సంఖ్యలో సీట్లు, ఓట్లు, పొందడంతో కనీసం పది లోక్‌సభ సీట్లపై కన్నేసింది. ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష



పార్టీలతో పొత్తు కుదిరితే తప్ప ఇండియా కూటమి బతికి బట్టకట్టే పరిస్థితి లేదని విశ్లేషకులు అంటున్నారు. ఉత్తరన్‌ప్రదేశ్ విషయానికొస్తే లా అండ్ ఆర్డర్ నియంత్రణతోపాటు అభివృద్ధి మంత్రం జపిస్తుండడంతో యోగి ఆదిత్యనాథ్ తిరుగులేని నాయకుడిగా విజయపరంపర కొనసాగిస్తున్నా డు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రామమందిర నిర్మాణంతో ఉత్తరప్రదేశ్ కేంద్ర బిందువుగా మారింది. అత్యధిక స్థానాలను తిరిగి కైవసం చేసుకోవడం ద్వారా ఢిల్లీ పీఠంపై ముచ్చటగా మూడోసారి పాగా వేయాలని బిజెపి సన్నాహాలు చేస్తుండగా కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు దాన్ని నియంత్రించేందుకు తెరవెనుక మంత్రాంగం జరుపుతూనే ఉన్నాయి. దేశంలోని అన్నిశక్తులు ఏకమై మోడీని గద్దెదించాలని గర్జించే మమతా బెనర్జీమాత్రం బెంగాల్‌లో ఎవ్వరితో కలవనంటోంది. మోడీని ఎదుర్కొవడంతోపాటు కమ్యూనిస్టులతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ను సైతం ఖతం పటిస్తానని బెంగాల్ దీదీ శపథం చేస్తున్నది. ఒడిశా విషయానికి వస్తే ప్రతిపక్షం ఎవరనేది నిర్ణయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. చాలా ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బిజెపికి ఇప్పటికీ నిరాశే మిగిలింది. నవీన్ పట్నాయక్ రూపంలో బలమైన ప్రజల మద్దతు గల నాయకుడు ఉన్నంతవరకు ఇతర పార్టీలకు అధికారం కాస్త కష్టమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక బీహార్‌లో కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఐ కూటమిని దెబ్బతీసి నితీష్‌కుమార్, బిజెపితో చేతులు కలిపాడు. నితీష్‌ఆఫర్‌ను బిజెపి స్వాగతించడం వెనుక భవిష్యత్తు రాజకీయ కోణం దాగిఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీహార్‌లో ఏ ఒక్కపార్టీ ఒంటరిగా అధికారాన్ని చేపట్టే స్థాయిలో లేదన్నది నగ్నసత్యం. ఓట్ల బదలీకాకుండా అధికారం రాదని, పొత్తుల ద్వారా మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోవచ్చని గ్రహించిన బిజెపి నితీష్‌తో దోస్తీకి సిద్ధపడింది. లోక్‌సభ ఎనికలలో కీలకమైన స్థానాలను జెడియు మైత్రితో కైవసం చేసుకోవడంతోపాటు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నఆర్జేడి నాయకుడు తేజస్వి యాదవ్ దూకుడుకు కళ్లెం వేయడం అనివార్యమని బిజెపి గ్రహించింది. బీహార్‌లో కాంగ్రెస్‌పార్టీ ప్రభావం కొంతే అయినప్పటికీ ఓట్ల బదలీ మాత్రం కీలకం కావడంతో అది ఎవరి కొంప ముంచుతుందోనని అన్ని పార్టీలు లోలోపలే బెంబేలెత్తుతున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నఎన్డీయే కూటమి ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లో ఎలాంటి ప్రత్యేక ప్రజాకర్షక పథకాలు ప్రకటించలేదు. ఎన్నికలవేళ అయినప్పటికీ ప్రజాకర్షణకు ప్రాధాన్యత నివ్వకపోవడం సాహసోపేత నిర్ణయమని, అది రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామనే అధికార పార్టీ, దీమాని, దృఢ సంకల్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శకులు సైతం అంటున్నారు. అలాగని పూర్తిస్థాయిలో బిజెపి పథకాలకు వ్యతిరేకం కాదు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియా లంటే మరికొంత

# వాతావరణ ప్రతికూల మార్పులను అధిగమించలేమా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

గత కొన్ని దశాబ్దాలుగా విశ్వమానవాళి సాధించిన బహుముఖీన వికాసంతోపాటు భూగోళంపై వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. మానవ అభివృద్ధితోపాటు అపరిమితంగా కార్బన్‌ఉద్గారాలు పెరగడం, భూతాపం పడడం, సముద్ర మట్టం పెరగడం, ఆహార ఉత్పత్తులు ప్రభావితం కావడం, నీటి వనరులు తరగడం, హరిత కవర్ పడిపోవడంలాంటి అనారోగ్యకర మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదకరమైన వాతావరణ మార్పులను అధిగమించడం అంతసులభమేమీకాదు. ఈ మార్పులకు కారణమైన వారికి ఆ విషయాలు ఏమీతెలియదు. తెలిసినా వాటిని కట్టడి చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడంలేదు. వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం పౌరులైతే వాటిని నిలువరించడం ప్రభుత్వ కర్తవ్యంగా భావించబడుతున్నది. 'తాగిన వాడే తాళ్లపన్ను కట్టాలి' మార్పులకు కారణమైనవారే వాటికి సమాధానం చెప్పాలి అనే కనీస బాధ్యత మరచిపోతున్నాం. వాతావరణ మార్పులను కట్టడిచేయడం ఒక సంక్లిష్టసమస్య. వీటిని అధిగమించడానికి సాధారణ వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, పౌర సమాజం, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వాలు చేయి చేయి కలిపి నిలువవలసిందే. భారతంలాంటి పేదదేశంలోని విభిన్న జాతులు, మతాలు, అభిప్రాయాలు, ఆచారాలు పాటించే మానవ సమాజం ఏకంకావడం అసాధ్యంగానే తోస్తున్నది. ప్రతి ఒక్కరు తమతమ పరిధిలో వాతావరణ మార్పుల దిశగా సానుకూల ఆలోచనలు చేస్తూ, ఆచరణయోగ్యమైన చర్యలు చేపట్టాలి. పర్యావరణం, పౌరసమాజం, ప్రభుత్వం ఏకమైతేనే రాబోయే వాతావరణ విపత్తులను అధిగమించవచ్చు. కార్పొరేట్ వ్యవస్థలు సామాజిక బాధ్యతగా వాతావరణ ప్రతికూల మార్పులకు విరుగుడు వెతకాల్సిందే. వ్యక్తులు నెలకొల్పే కార్పొరేట్ వ్యవస్థలు స్వలాభం ఆశిస్తూ వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం కావడం, ప్రభుత్వ అవినీతి వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని విచ్చలవిడిగా వ్యవహరించడం అనాదిగా జరుగుతూనే ఉన్నది. వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలకు అవినీతి చెదలు పట్టి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. కార్పొరేట్ దిగ్గజాలు పర్యావరణ విచ్ఛిన్నానికి కారణం అవుతూ, స్వచ్ఛందంగా వాటి విరుగుడుకు ఆలోచించడం లేదు. ప్రభుత్వ చొరవతో ప్రవేశపెట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను ఏవిధంగా వినియోగిస్తున్నారో పర్యవేక్షించే పటిష్ట యంత్రాంగాలులేవు. ఉన్నా కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకుంటున్నాయి. ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రభుత్వాలను నడిపిస్తున్నారు. వ్యవసాయరంగంలో విచక్షణారహితంగా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంతో కలుషిత, విషపూరిత ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతూనే నేల నిస్సారమై ఎడారీకరణకు దారి తీస్తున్నది. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాలతో నేల, నీరు, గాలి, విషతుల్యం అవుతున్నది. సాధారణ పౌరుడి నుంచి ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవస్థల వరకు విచ్చలవిడిగా శిలాజ ఇంధనాలను వినియోగించడంలో కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. పర్యావరణహిత 'ప్రత్యామ్నాయ తరగని సాంప్రదాయేతర ఇంధనాల' వినియోగాలను ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. విద్యుత్ వాహనాలను ప్రవేశపెడుతూనే శిలాజ ఇంధన వినియోగ వాహనాల వాడకాన్ని క్రమంగా, వేగంగా తగ్గించాల్సిందే. రైతులు 'పంట మార్పిడి' పద్ధతులను ఆచరిస్తూ నేల సత్తువను పెంచడానికి ప్రయత్నించాలి. అడవుల నరికివేతను తక్షణమే యుద్ధప్రాతిపదికన ఆపివేస్తూ, అటవీ వైశాల్యాలను, సామాజిక అటవీ సంపదలను పెంచి పోషించాలి. జీవవైవిధ్యాన్ని విచ్ఛిన్నంచేస్తున్న మనిషి 'తన గోతిని తానే తవ్వుకుంటున్నాడు' తను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కుంటున్నాడు మానవుడు. రాబోయే తరానికి జరుగబోయే ప్రమాదాలను ఊహించలేకపోతున్నాడు. సామాన్య జనాల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం, రాజకీయ వ్యవస్థలపై ఒత్తిడి పెంచడం, ప్రజారవాణా వ్యవస్థలను అందుబాటులోకి తేవడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, కూరగాయల వినియోగాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, ఆహారాన్ని వ్యర్థం చేయకపోవడం, పర్యావరణహిత దుస్తులు వాడడం, పచ్చదనాన్ని పెంచడం, పోషించడం, భూగోళ పరిరక్షణ దిశగా సుస్థిరాభివృద్ధికి పెట్టుబడులు పెంచడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, తరగని ఇంధనాల వినియోగాన్ని పెంచడం, కార్చిచ్చులను నియంత్రించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం, నీటిని పొదుపుగా వాడడం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడడం లాంటి అనేకచర్యలు వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడిచేస్తాయి. ఏక కణంతో ప్రారంభమైన ప్రాణి జీవితం చివరికి మట్టిలో కలిసి 'లైఫ్ సైకిల్'ను పూర్తిచేస్తూ నేల నాణ్యతను స్థిరీకరించాల్సిందే. పర్యావరణంలోని మానవహిత సూక్ష్మజీవులను కాపాడవలసిందే. వ్యక్తులు, కుటుంబాలు, పల్లెలు, పట్టణాలు, పౌర సమాజాలు, వ్యాపారులు, కార్పొరేట్లు, ప్రభుత్వ యంత్రాంగాలు ఏకతాటిపై నిలబడి వాతావరణ ప్రతికూల మార్పులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టవలసిందే. పర్యావరణ విధ్వంసం మానవాళి మనుగడకే విధ్వంసమని కళ్లుతెరవాల్సిందే. దీపంఉండగానే ఇల్లు చక్కదిద్దుకోనప్పుడు సమీప భవిష్యత్తులో అణువిధ్వంసంతో కాని లేదా వాతావరణ ప్రతికూల మార్పుల సంక్షోభాలతో కాని విశ్వమానవాళి, సమస్త జీవకోటి, నేల నీరు, గాలి నాశనం కావలసిందే. ప్రపంచ మానవాళి నివాసమైన భూమాతను కాపాడుకుంటూ 'ధరణితో దోస్తీ' చేయడానికి కార్యోన్ముఖులు కావలసిందే. •

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎస్.బాల్‌రాజ్

ప్రపంచవ్యాప్తంగా భూస్వామ్య, పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులు బలపడుతూ పేద ప్రజల, కార్మికులపై మహిళా ఉద్యోగుల, రైతు కూలీలపై ప్రత్యక్ష ఆర్థిక విధానాలతో దాడులు కొనసాగిస్తూ ధనవంతులు, కోటీశ్వరులు మరింత వేగంగా ఆర్థిక అభివృద్ధి చెందుతుంటే, మరోపక్క ప్రపంచంలోని అన్ని ఖండాలలో, దేశాలలో కార్మికులు, రైతులు, రైతుకూలీలు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు రోజురోజుకు పేదలు మరింత పేదలుగా అవుతున్నారంటే కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణం. ఐరోపా దేశాలలో పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, పెరుగుతున్న ధరలు కారణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, పేద మధ్యతరగతి ప్రజలపై వ్యతిరేక విధానాలతో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న నిరసనలు, ప్రదర్శనలు, ఆందోళనలు జరుపుతూ ఐరోపాదేశాలలో ప్రభుత్వాలను కట్టడిచేస్తూ ప్రభుత్వాలను ఊపిరి తీసుకోకుండా చేస్తున్న చర్యలు నేడు ప్రపంచ కార్మిక, కర్షక, ప్రజలకు మేలుకొలుపుగా భావించాలి. వారు చేస్తున్న పోరాటం భారతదేశ కార్మిక, కర్షక లోకానికి మార్గదర్శి కావాలి. ఐరోపా ఖండంలోని ఫ్రాన్స్, జర్మనీ, పోలాండ్, రుమేనియా, గ్రీస్, ఇటలీ, యునైటెడ్ కింగ్‌డమ్, బెల్జియం, బ్రసెల్స్, నెదర్లాండ్స్ తదితర దేశాలలో కార్మికులు, కర్షకులు, పేద మధ్యతరగతి ప్రజలు తమ డిమాండ్ల సాధనకు రోడ్లపైకి వచ్చి పోరాటాలు, ఉద్యమాలు, ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తూ నిరసన ధర్నాలు కొనసాగిస్తూ ప్రభుత్వాలు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు సబ్సిడీలు, రాయితీలు ఘనంగా ఇస్తూ కార్మికుల కర్షకులకు ఇచ్చే సబ్సిడీలకు కోతను ఆపాలని, అదేవిధంగా పన్ను రాయితీ ఇవ్వాలని ఐరోపా కార్మికులు, కర్షకులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ఆర్థిక మాంద్యం ఫలితంగా కార్మికుల, కర్షకులు సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పెరిగి జీవన విధానం అస్తవ్యస్తం అయింది. దానికితోడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన కార్మికులకు చెల్లించే పెన్షన్‌లో భారీగా కోతలు విధిస్తుంటే, ఇక పెన్షన్ పెంచాల్సిన అసవరం ఉన్నదని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. వ్యవసాయదారులపై ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలకు తట్టుకోలేక చితికిపోయిన రైతుల బతుకులపై పెరుగుతున్న ఆర్థికభారం, తగ్గుతున్న ఆదాయం, రైతుల ఆందోళనలకు మరింత తెగింపు వచ్చింది. పలు ఐరోపా దేశాలలో రైతు వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ మరిఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దానికితోడు ప్రభుత్వాలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆయా దేశాల ప్రభుత్వాలు కార్మికుల రైతులపై ఆర్థికభారాన్ని మోపుతున్నారు. మరో



పక్క రైతుల పంటలను దెబ్బతీసే రీతిలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. జర్మనీ, ఇతర దేశాలలో ప్రభుత్వాలు రైతులకు డీజిల్ సబ్సిడీలు క్రమంగా తగ్గిస్తూ వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లపై పన్నులను భారీగా పెంచుతూ మినహాయింపులను రద్దు చేసింది. దీంతో రైతులపై ఆర్థిక భారం పెరిగింది. దీనికి ఆగ్రహం చెందిన రైతులు, తమ ట్రాక్టర్లతో ఒకేసారి హారన్ కొడుతూ నిరసన, నినాదాలు చేస్తూ బెర్లిన్‌లో ప్రవేశించారు. ఫ్రెంచ్ రైతులు తమ ట్రాక్టర్లతో అనేకచోట్ల హైవేలను దిగ్బంధం చేశారు. పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం, దిగజారుతున్న పనిచేసే పరిస్థితులను వ్యతిరేకిస్తూ వేతనాలపెంపు కోరుతూ పోరాడుతున్నారు. మనదేశంలోని రైతులకు వ్యతిరేకంగా బిజెపి ఎన్డీయే ప్రభుత్వాలు మూడు రైతువ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పంటకు మద్దతుధర, ఎరువులు, విత్తనాలు, రైతులకు సబ్సిడీలను పెంచకుండా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశ రైతులు దేశ రాజధానిని ముట్టడించి, రోడ్లపై వంటవార్పు చేసుకొని 13నెలల నిరంతరాయంగా పోరాటాలు, ఉద్యమాలు, ధర్నాలు, నిరసన ప్రదర్శనలు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి భారత ప్రభుత్వానికి సవాలు విసురుతూ ఢిల్లీ నగర వీధులలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు తీయడంతో దిగివచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయమని కేంద్ర ప్రభుత్వం తరపున స్వయాన మోడీగారే రైతులకు హామీ ఇచ్చి నేటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. దేశంలో 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఢిల్లీ చలో మార్చ్'ను అడ్డుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకపోగా ఢిల్లీ ప్రధాన రోడ్లను మూసేశారు. 144వ సెక్షన్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఐదువేల పారామిలటరీ పోలీసులతో ఎంతకైనా తెగించేలా పోలీసులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం అప్రజాస్వామికం. భారతదేశ కార్మికులు స్వాతంత్ర్యానికిపూర్వం తర్వాత నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ ప్రభుత్వాలపై పోరాటాలు, ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను, కార్మికులకు ప్రయోజనం కలిగించే వేలాది సెక్షన్‌లతో కార్మికుల హక్కులను కాపాడింది. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాలలో 44 చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్‌లు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగులసమస్యలైన షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్‌లలో కనీస వేతనాల జి.ఓ.లను వెంటనే సవరించి వేతనాలనుపెంచాలి. 2021లో తెచ్చిన ఐదు కనీస వేతనాల జి.ఓ.లను గెజిట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి అమలు చేయాలి. ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసివారిని పర్మినెంట్ చేయాలి. సంవత్సరానికి 200రోజుల పనిదినా లతో ఉపాధి హామీకల్పించాలి. రోజుకు రూ.600కూలిని నిర్ణయించాలి. అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలి. వారికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలి. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి జిఎస్టీని తొలగించాలి. పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. •

# ప్రజావాక్కు



## ఇన్ని ఖాళీలుంటే ఎలా?

తెలంగాణరాష్ట్రంలో విద్యావ్యవస్థఅగమ్యగోచరంగాఉంది. రాష్ట్రంలో మొత్తం 612మండలాలుంటే కేవలం 17 మండలాలకుమాత్రమే పూర్తిస్థాయి ఎంఈవోలున్నారు. అంటే 97శాతంమండలాలకు ఇంచార్జి ఎంఈవోలే దిక్కు. విద్యా హక్కు చట్టం 2009ప్రకారం పిల్లలకు ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి విద్యను ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం గుర్తించింది. ఇంతటి ప్రాముఖ్యం గల పోస్టులకు గత ఇరవై ఏళ్ల నుంచి భర్తీ చేయడం లేదు. ఎంఈఓ పోస్టు ఖాళీ అయితే హైస్కూల్ హెడ్‌మాస్టర్‌కు ఇంచార్జీ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకొంటుంది తప్ప వీటిని ఏవిధంగా పూర్తిస్థాయిలో భర్తీచేయాలో ఆలోచించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో పేద పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## సలహాలు, సూచనలు పాటించాలి

**రాజ్యసభకు** అధికరణ 80ప్రకారంగా కళలు, సాహిత్యం, సాంస్కృతిక క్రీడారంగాలకుచెందిన పన్నెండుమందిని రాష్ట్రపతి నామినేట్ చేసే అవకాశం ఉన్నా దానిని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. కుల గణన ప్రజాస్వామ్యం గురించి విస్తృతంగా చర్చజరుగుతున్న సమయంలోరామ్‌జెట్ మలాని లాంటి న్యాయకోవిదులు ఎవరిని రాజ్యసభలో నామినేట్ చేయడం లేదు. ప్రస్తుత తరుణంలో విదేశాంగ విధాన నిపుణులను అలాగే ప్రపంచ సరఫరా గొలుసులు తెగిన సందర్భంలో ఆర్థిక పరిణామాలపై విస్తృతంగా చర్చ చేసి తగు సలహాలు సూచనల పాటించాలి.

-భారత అవినాష్, జనగామ

## మోడీ ట్రిక్స్

**తనపాలనలో** జరిగిన వైఫల్యాలను ఒకటి, రెండు మంచి పనులు చేసి కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని ఎన్నికలు జరగబోయే ముందు ప్రతిసారీ చేస్తుంటారు. అంతా తనవల్లేనని తాను ప్రధానిగా ఉండటం వల్లనే సాధ్యపడిందని ప్రచారం చేసుకుంటుంటారు. మొదటిసారి కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాలు, రెండోసారి పూల్వామా ఘటన, ఇక ఇప్పుడు అయోధ్యలో రాములవారి విగ్రహప్రతిష్ట. నలుగురు ప్రముఖులకి ఒకేసారి భారతరత్నతో తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శించారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రాజధానికి తరలిన రైతన్నలు

డిమాండ్ల సాధన కొరకు రైతన్నలు చలో ఢిల్లీ పేరుతో ఆందోళన బాటపట్టారు. పంటకు కనీసం మద్దతు ధర చెల్లించే చట్టం తీసుకురావడం, గత ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, ఆనాటి ఆందోళనల్లో మరణించిన వందలాది మంది అన్నదాతల కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించడం, వివాదాస్పద 2020 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయడం, భూసేకరణ చట్టం 2013ను పునర్ వ్యవస్థీకరణ చేయడం రైతుల ప్రధాన డిమాండ్లు. ఈ డిమాండ్లల్లో కొన్ని గతంలో కేంద్రం రైతులతో జరిపిన చర్చల్లో ఆమోదించినవే కావడం. రైతన్నల ఆగ్రహానికి కారణం. ఆరు నెలలకు సరిపడా ఆహార ధాన్యాలు, నిత్యవసరాలు వెంట తీసుకొని రైతుల ప్రయాణం ఢిల్లీవైపునకు సాగడం ఉద్యమతీవ్రతను తెలియచేస్తుంది. ప్రధాని జోక్యం చేసుకొని రైతుల డిమాండ్లకు పరిష్కారం చూపి ఆందోళనను తక్షణమే విరమింప చేయించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## స్కూల్ ఫీజుల భారం

**తెలంగాణ** రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్‌స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతి సంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తం విద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేవిధంగా పాఠ్యాంశాలుండాలి.

-శ్రవణ్, హైదరాబాద్

## గురుకుల లెక్చరర్స్?

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లెక్చరర్స్ పోస్టుల ఫలితాలను కూడా విడుదల చేయాలి. పిజిటి ఫలితాలను విడుదల చేసింది. టిజిటి ఫలితాలను కూడా వెంటనే విడుదల చేయాలి. పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి, బి.ఎడ్ విద్యార్హత కలిగిన వారు లెక్చరర్ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. పిజిటి సెలెక్ట్ అయినవారు తిరిగిలెక్చరర్ పోస్టుకుకూడా సెలెక్ట్ అయ్యే అవకాశం ఉంది. కనుక లెక్చరర్ పోస్టులను కూడా విడుదల చేయాలి. బిఎడ్ పూర్తిచేశారు. పి.హెచ్‌డిలు కూడా పూర్తి చేశారు.

-రాపాక రవీందర్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



## లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమికి మరో దెబ్బ

### ఎన్నికల్లో ఫరూక్ పార్టీ ఒంటరి పోటీకే నిర్ణయం

**శ్రీనగర్,ఫిబ్రవరి 15:** ప్రతిపక్ష ఇండియ కూటమికి మరో ఎదురు దెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు లేకుండా నేషనల్ కాన్ఫరెన్స్ స్వతహాగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత ఫారుక్ అబ్దుల్లా వెల్లడించారు. సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంత వరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంలో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దీని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు లేవు అని పేర్కొన్నారు. కాగా మూడు సార్లు జమ్మకాశ్మీర్ ముఖ్య మంత్రిగా పనిచేసిన ఫారుక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో బలమైనపార్టీగా ఉంది.

ప్రతిపక్ష కూటమి అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అయితే తన అనూహ్య నిర్ణయం వెనక కారణాలు అబ్దుల్లా వెల్లడించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ప్రతిపక్ష ఇండియా కూటమి నుంచి ఒక్కొక్క పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జెడియ చీఫ్, బీహార్ సిఎం నితీష్ యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో తొమ్మిదోసారి బీహార్ సిఎంగా ప్రమాణం చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

మరోవైపు ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిపోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీకూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు వుండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు. గత నెలలో అబ్దులా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాటుపై ఏకాభిప్రాయం లేకపోవ డంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఒప్పందా నికి రావాల్సిన ఆవశ్యకత నొక్కిచెప్పారు. దేశాన్నిరక్షించాలంటే, ముందుగా విభేధాలను మరిచిపోయి దేశం గురించి ఆలోచించాలని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా.. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఇటీవలే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన వీటిని దాటవేశారు.

## 22వరకూ మాజీ సిఎం సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ

**రాంచి,ఫిబ్రవరి 15:** మనీలాండరింగ్ నిరోధక చట్టం కిందకేసులు విచారించే కోర్టు జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్‌సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. భూకుంభకోణంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, ఇందుకు అనుగుణంగానే వారికి అనేకముడుపులు ముట్టాయని, వాటిని ఇతర మార్గాలకు మళ్లించారన్న అభియోగాలపై ఇడి మాజీ సిఎం హేమంత్ సోరెన్‌పై కేసులునమోదుచేసిన సంగతి తెలిసిందే. చివరకు ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకు సహకరించడంలేదని మరింతగా వివరాలు రాబట్టాల్సిన అవసరం ఉందని ఇడి కోర్టుకు నివేదించింది. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా హేమంత్ సోరెన్ కొనసాగుతున్న సంగతికూడా తెలిసిందే. కాంగ్రెస్, జెఎంఎం సంయుక్త కూటమిగా ఏర్పడి జార్ఖండ్‌లోప్రభుత్వం ఏర్పాటుచేసింది. సోరెన్‌ను ఇడి అధికారులు జనవరి 31వ తేదీ అరెస్టు చేసారు. అప్పటినుంచి ఇడి కస్టడీలోనే ఉన్న సోరెన్‌ను అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. ఈనెల 22వ తేదీవరకూ సోరెన్‌ను జ్యుడిషియల్ కస్టడీకి పంపిస్తున్నట్లు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేసారు. ఈసందర్భంగా అడ్వకేట్ జనరల్ రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ తాము బెయిల్ పిటిషన్ దాఖలుచేస్తామని చెప్పారు. సోరెన్‌ను బిర్సా ముండా సెంట్రల్‌జైలుకు తరలించారు. గతనెల 31వ తేదీనుంచి ఇడి కస్టడీలో ఉన్న సోరెన్‌ను చివరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపించారు. ముందు ఐదురోజులు మాత్రమే అనుమతించారు. ఆ తర్వాత మరో ఏడురోజుల పాటు పొడిగించారు.

## 'నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువని రుజువైంది'

### సుప్రీం తీర్పుపై కాంగ్రెస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, ఈసీ తీరుపై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ, 'ఎన్నికల బాండ్లను మోడీ ప్రభుత్వం కమీషన్లకు మాధ్యమంగా మార్చేసింది. గురువారం ఇది కోర్టులో రుజువైంది' అని దుయ్యబట్టారు. 'మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువ అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చింది. దీన్ని మేం స్వాగతిస్తున్నాం' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న మోడీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. వివిప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో సమావేశమయ్యేందుకు ఇసి ప్రతిసారీ నిరాకరిస్తోందని, ఈ అంశాన్ని కూడా సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఓటింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుంటే, రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తున్నారని ఇసిని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఈ విరాళాలు క్విడ్ ప్రోకోకు దారితీయొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బిఐ నిలిపివేయాలని ఆదేశించింది.

## మరో భారీ నౌకను ధ్వంసం చేసిన ఉక్రెయిన్ సముద్ర డ్రోన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** రష్యాకు చెందిన భారీ ల్యాండింగ్ నౌక 'సీజర్ కునికోవ్'ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ప్రకటించింది. ఈ దాడి క్రిమియా జలాల్లో జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక విడియోను విడుదల చేసింది. ఈ నౌకపై మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో స్పెషల్ ఫోర్స్‌లోని యూనిట్-13 దాడి చేసినట్లు తెలిపింది. దీంతో ఈ నౌక మునిగిపోవడం మొదలుపెట్టింది.

ఇక్కడ రష్యా దళాలు సహాయ కార్యక్రమాల కోసం హెలికాప్టర్లను కూడా ఉపయోగించినట్లు కొన్ని కథనాలు చెబుతున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. మాస్కో మాత్రం ఈ ఘటనలపై మౌనం వహిస్తోంది. దీనిపై ప్రశ్నకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, ఈ విషయాన్ని రక్షణ శాఖలోని వారిని అడగాలన్నారు.

సీజర్ కునికోవ్‌ను రష్యా ప్రాజెక్ట్ 775 కింద తయారు చేసింది. ఇది 87 మంది సిబ్బందిని తీసుకెళ్లగలదు. సిరియా, జార్జియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఇది కీలక పాత్ర పోషించింది. ఇటీవల కాలంలో రష్యాకు చెందిన చాలా ముఖ్య నౌకలు నల్ల సముద్రంలో ఉక్రెయిన్ దెబ్బకు మునిగిపోయాయి. ఒక దశలో రష్యా నల్ల సముద్ర దళంలోని నౌకలను నోవోరోస్యాక్ పోర్టు తరలించాల్సి వచ్చింది.

ఫిబ్రవరి నెలలోనే ఉక్రెయిన్ రెండు నౌకలను ముంచినట్లైంది. 1వ తేదీన జరిపిన దాడిలో ఒక మిసైల్ బోటును ధ్వంసం చేసింది. అప్పుడు కూడా మాగురా వినియోగించింది. గతంలో జెట్‌స్కీలుగా వాడిన వాటితో ఉక్రెయిన్ ఈ సముద్ర డ్రోన్లను అభివృద్ధి చేసింది. వీటిని రిమోట్ కంట్రోల్ సాయంతో విడిగా లేదా గుంపుగా కూడా వినియోగించవచ్చు. నాటో కూటమి రక్షణ మంత్రుల సమావేశానికి ముందు సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బెర్గ్ మాట్లాడుతూ, రష్యా నల్లసముద్ర దళం భారీగా దెబ్బతినడంతో ఉక్రెయిన్ ధాన్యం ఎగుమతుల కారిడార్ సాధ్యమైందని పేర్కొన్నారు.

# అజిత్‌పవార్‌దే నిజమైన ఎన్సీపీ!



### మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఉత్తర్వులు

**ముంబయి, ఫిబ్రవరి 15:** ఎన్సీపీనుంచి చీలిక వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయలేమని, వారంతా కూడా పార్టీ అభిమతానికిఅనుగుణంగా నడుచుకున్నారని, కొత్తప్రభుత్వం ఏర్పాటుకోసం బిజెపితోను, శివసేనతోను కలిసి పనిచేసారని ఈతరుణంలో వారిపై అనర్హత వేటు వేయలేమని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ స్పష్టం చేసారు. శరద్‌పవార్ స్థాపించిన ఎన్సీపీనుంచి ఆయన సమీపబంధువు అజిత్‌పవార్ నాయకత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు శివసేన షిండే ప్రభుత్వానికి మద్దతునిచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగానే అజిత్‌కు డిప్యూటి సిఎం పదవిని ఇచ్చారు. ఇదే తరహాలోనే శివసేననుంచి ఒక వర్గం బ్రేక్ అయి షిండేనాయకత్వంలో బిజెపికి మద్దతివ్వడంద్వారా అప్పట్లో మహా కూటమి ప్రభుత్వాన్ని కూలదోసి కొత్తప్రభుత్వం ఏర్పాటయింది. తదనంతరం ఎన్సీపీలో కూడా చీలికను తెచ్చి అజిత్‌పవార్ నేతృత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతుపలికారు. వీరంతా ప్రత్యేక కూటమిగా మద్దతిచ్చారని ప్రభుత్వం ఏర్పాటులో సహకరించారని స్పీకర్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించినట్లుగానే తాముసైతం అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీనే నిజమైన రాజకీయ పార్టీగా గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. అజిత్‌పవార్‌కు శాసనసభలో 41 మంది ఎమ్మెల్యేలతో మద్దతిస్తున్నారన్నది నిర్వివాదాంశమని అందువల్ల వారిపై అనర్హత వేటు వేయాలన్న అన్ని పిటిషన్లను తిరస్కరిస్తున్నట్లు నర్వేకర్ చెప్పారు. సుప్రీంకోర్టు సైతం గతనెలలో నర్వేకర్‌కు సూచనలిస్తూ ఈనెల 15వ తేదీలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయాలను ప్రకటించాలని సూచించింది. చీలికకు ముందు ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలున్నారు. ఆ తర్వాత 41 మంది అజిత్‌పవార్‌వైపు మళ్లారు. కేవలం 12 మంది మాత్రమే శరద్‌పవార్‌వైపు ఉన్నారు. గత వారంలోనే ఎన్నికల సంఘం అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తున్నామని, పార్టీ గుర్తు, పార్టీపేరు గోడగడియారం గుర్తును అజిత్‌వర్గానికే కేటాయించామని వెల్లడించింది. అంతేకాకుండా పార్టీకి కొత్తపేరు, కొత్త గుర్తును అందచేయాలని కోరడంతో కొత్తపార్టీని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ శరచ్ఛంద పవార్‌గా సూచించింది.

అయితే కేంద్ర ఎన్నికల సంఘం సంఖ్యాపరమైన బలం ఆధారంగానే నిర్ణయాన్ని ప్రకటించిందని, ఇపుడు నర్వేకర్‌కూడా అదేవిధంగా వ్యవహరించారని అజిత్‌వర్గం ఆరోపిస్తోంది. ఈ చర్యలను పవార్ వర్గం ప్రజాసామ్యాన్ని హత్యచేసినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఎన్నికల సంఘం ఉత్తర్వులపై ఎన్సీపీ శరద్‌పవార్‌వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రస్తుత స్పీకర్ నిర్ణయం కూడాసేన వర్సెస్ సేన అన్నట్లుగానే ఉంది. ఏక్‌నాథ్‌షిండేవర్గాన్నే నిజమైన శివసేనగా గుర్తించారు. ఉద్ధవ్‌థాకరే వర్గానికి కొత్తపేరు కొత్త గుర్తును కేటాయించింది.

## చేతిలో చేయి వేసుకుని అనంత లోకాలకు..

### డచ్ మాజీ ప్రధాని దంపతుల కారుణ్య మరణం



**డచ్, ఫిబ్రవరి 15:** నెదర్లాండ్స్ మాజీ ప్రధాని డ్రైస్ వాన్ అగ్ద్(93) ఆయన భార్య యూజినీ (93) కారణ్య మరణంతో లోకాన్ని విడిచారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న అనారోగ్య సమస్యల కారణంగానే వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు డ్రైస్ స్థాపించిన మానవ హక్కుల సంస్థ 'ది రైట్స్ ఫోరమ్' వెల్లడించింది. డ్రైస్ వాన్ 2019లో బ్రెయిన్ హేమరేజ్ బారినపడ్డారు. చికిత్స తీసుకున్నా దాని నుంచి పూర్తిగా కోలుకోలేకపోయారు. యూజినీ కూడా అనారోగ్యానికి గురయ్యారు. దీతో కారుణ్య మరణానికి సిద్ధమయ్యారు. ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, కళ్లలోకి చూసుకుంటూ స్వస్థలమైన నిజ్మెజన్‌లో 70యేళ్ల తమ దాంపత్య జీవితానికి ముగింపు పలికారు. 1977 నుంచి 1982 వరకు డ్రైస్ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. క్రిస్టియన్ డెమెక్రటిక్ అప్పీల్ పార్టీ నుంచి వచ్చిన తొలి ప్రధాని. ఇదిలా ఉండగా, నెదర్లాండ్‌లో కారుణ్య మరణం 2002లో చట్టబద్ధమైంది. ఆరు షరతులతో దీన్ని అమలు చేశారు. కారుణ్య మరణం కావాలనుకునేవారు అందుకు తగ్గ కారణాలు చూపించాల్సి ఉంటుంది. భరించలేని బాధలు, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందలేకపోవడం వంటివి ఇందులో ఉంటాయి. అనుమతి పొందిన వారికి వైద్యులు విషపు ఇంజెక్షన్‌ను ఇస్తారు. చట్టమైన తర్వాత నుంచి నెదర్లాండ్స్‌లో కారుణ్య మరణాల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. 2021లో 16 జంటలు ఏకకాలంలో ప్రాణాలు కోల్పోగా, 2022లో ఆ సంఖ్య 29కి చేరింది.



## కేన్సర్‌కి రష్యా వ్యాక్సిన్లు..

### టీకా తయారీ కీలకదశలో ఉన్నదన్న పుతిన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** కేన్సర్‌కి రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ప్రస్తుతం టీకా తయారీ కీలక దశలో ఉందని, త్వరలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. మాస్కోలో భవిష్యత్తు టెక్నాలజీపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'కేన్సర్ వ్యాక్సిన్, రోగనిరోధక శక్తిని పెంచే కొత్త మందు తయారీకి అతి చేరువలో ఉన్నాం. రాబోయే రోజుల్లో వీటిని చికిత్సల్లో ఉపయోగిస్తారని ఆశిస్తున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాక్సిన్ ఏ విధమైన కేన్సర్లను నయం చేస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇప్పటికే పలు దేశాలు వివిధ రకాల కేన్సర్లను టీకాలను తయారు చేస్తున్నాయి. బ్రిటన్ ప్రభుత్వం జర్మనీకి చెందిన బయోఎన్‌టెక్ అనే సంస్థతో కేన్సర్ వ్యాక్సిన్ కోసం ఒప్పందం చేసుకుంది. 2030 నాటికి పది వేల మంది రోగులకు దీన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పలు రకాల కేన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరల్ కట్టడికి, కాలేయ కేన్సర్‌కు కారణమయ్యే హైపటైటిస్-బి నివారణకు అవసరమయ్యే ఆరు వ్యాక్సిన్లకు అనుమతులు లభించాయి. భారత వైద్య పరిశోధన మండలి గణాంకాల ప్రకారం దేశంలో 2026 నాటికి 20 లక్షల మంది దీని బారిన పడే అవకాశం ఉందని అంచనా. భారత్‌లో 2019లోనే 12 లక్షల కేన్సర్ కేసులు నమోదుకాగా, 9.3లక్షల మంది మరణించారని లాన్సెట్ జర్నల్ పేర్కొంది. రష్యా వాక్సిన్ అందుబాటులోకి వస్తే, భారత్‌లో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

## వజ్రాల వ్యాపారికి బిజెపి రాజ్యసభ సభ్యత్వం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. అయితే గుజరాత్ నుంచి జెపి నడ్డా, గోవింద్ భాయ్ డోలాకియా, మయాంక్‌భాయ్ నాయక్, శ్వంత్ సిన్హ్ జలంసింహ పర్మార్‌లను ఎంపిక చేసింది. అయితే ప్రస్తుతం గోవింద్ భాయ్ డోలాకియా ఎవరు? ఆయనను బిజెపి ఇంత ప్రాధాన్యం ఇవ్వటం ఏంటి?అని చర్చ జరుగుతోంది. రాజ్యసభ అభ్యర్థిగా ఆయన పేరును ప్రకటించిన అనంతరం గోవింద్ భాయ్ డోలాకియా మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నా ప్రయాణం వ్యాపారవేత్తగా సాగటం ఆనందం. కొన్ని గంటల ముందు నేను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక అయినట్లు తెలిసింది. అయితే నా పేరును ఫైనల్ చేసేముందు బిజెపి అధిష్టానం ఆలోచించి ఉండాల్సిందని అన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో శ్రీరామకృష్ణా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంస్థకు గోవింద్ భాయ్ డోలాకియా వ్యవస్థాపకుడు, చైర్మన్. ఇది సూరత్ కేంద్రంగా ఉన్న వజ్రాల తయారీ కంపెనీ. 1970లో ఈ వజ్రాల కంపెనీని ఆయన ప్రారంభించారు. లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆయన కంపెనీలో అయిదువేల మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ మొత్తం ఆదాయం ప్రస్తుతానికి 1.8 బిలియన్ డాలర్లు ఉన్నట్లు సమాచారం. ఇక ఆయన ఒక ప్రముఖ ప్రజావక్త. సామాజికసేవకుడు. దేశంలో పేరుమోసిన పలు విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో వక్తగా వ్యవహరించారు. 2011లో అయోధ్యలోని రామ మందిరం నిర్మాణం కోసం రూ.11 కోట్ల భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు.

2014లో తన దాతృత్వం ద్వారా ఎస్ఆర్‌కె నాలెడ్జ్ ఫౌండేషన్‌ని స్థాపించారు. అమ్రేలికి చెందిన గోవింద్ భాయ్ డోలాకియా వజ్రాల వ్యాపార రంగంలో మొదట ఒక కార్మికుడిగా తన ప్రయాణం ప్రారంభించారు. తర్వాత అంచెలంచెలుగా వజ్రాల వ్యాపారిగా ఎదిగారు. ఇక తన కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు దీపావళి సందర్భంగా బహుమతులు ఇస్తూ ఉద్యోగుల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. గతంలో తన కంపెనీలో పనిచేసే 300 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను గోవింద్ భాయ్ డోలాకియా సుమారు రూ.90 లక్షల ఖర్చుతో ఒక ప్రత్యేక ఎసి రైలు బుక్‌చేసి మరీ 10 రోజులుపాటు ఉత్తరాఖండ్ పర్యటన తీసుకెళ్లి వార్తల్లో నిలిచారు. ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులంతా కాకాజీ అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.

## సందేశ్‌కాలి లైంగిక వేధింపుల ఘటనపై దర్యాప్తునకు కమిటీ

### కేంద్రం కీలక నిర్ణయం




**కలకత్తా,ఫిబ్రవరి 15:** దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలీ లైంగిక వేధింపుల ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. మహిళపై లైంగిక వేధింపులు, హింసకు సంబంధించిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కేంద్ర మంత్రి అన్నపూర్ణదేవి నేతృత్వం వహించనున్నారు. విచారణ, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదిక బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు అందించనుంది. ప్రతిమా భౌమిక్, సునీతాదుగ్గల్, కవితా పటీదార్, సంగీత యాదవ్, బ్రిజ్‌లాల్ మిగతాసభ్యులుగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళల వేధింపులు నిత్యకృత్యంగా మారాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలాయని జెపి నడ్డా ఆరోపించారు. ఉత్తర 24పరగణాలజిల్లా బసిర్‌హత్ సబ్‌డివిజన్ లోని సందేశ్‌ఖలీలో సుకాంత్ మంజుదార్ నేతృత్వంలో బిజెపి కార్యకర్తలు చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు, నిరసనకారులు మధ్య జరిగిన ఘర్షణలో మజుందార్‌కు గాయాలయ్యాయి. ఉద్రిక్త పరిస్థితుల నడుమ సందేశ్‌ఖలీతో సహా చుట్టపక్కల గ్రామాల్లో సెక్షన్ 144ను అమలు చేసింది. సుందర్‌బన్ చిన్నద్వీపం సందేశ్‌ఖలీ,బంగ్లాదేశ్ సరిహద్దుకు అతి సమీపంలో ఉంటుంది. ఇప్పుడు ఆప్రాంతం చర్చనీయాంశంగా మారింది. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు తీవ్రమయ్యాయంటూ స్థానిక మహిళల ఆరోపిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం కలకలం రేపింది. స్థానికంగా ఉండే టిఎంసి నేత నచ్చిన వారిని పార్టీ ఆఫీసుకు తీసుకెళ్తారని,రాత్రంతా అక్కడే ఉంచి, ఉదయం ఇంటికిపంపిస్తారని ఓ మహిళ ఏడుస్తూ చెప్పేదృశ్యాలు ప్రకంపనలు సృష్టించాయి. ఈ ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న పేరు షేక్ షాజహాన్. ఆయన స్థానిక జిల్లాపరిషత్ సభ్యుడు. అత్యాచారాలు, లైంగిక దాడులు,తమ భూమలను లాగేసుకున్నారని ఆయనపై ఆరోపణలున్నాయి. తాజా పరిణామాలతో వెస్ట్ బెంగాల్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. సిఎం మమతా బెనర్జీ మౌనంగా ఉండటం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మమతా బెనర్జీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని బిజెపి సభ్యులు ఆరోపిస్తున్నారు.

## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదరింపులు..

### అప్రమత్తమైన పోలీసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15:** ఢిల్లీ హైకోర్టు వచ్చిన బాంబు బెదిరింపులు కలకం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులను ఈ మెయిల్ ద్వారా పంపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైకోర్టుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఢిల్లీ హైకోర్టులో భారీ బాంబు పేలుడు స్తంభిస్తుందని కోర్టు రిజిస్టార్ జనరల్ ఈ మెయిల్ వచ్చింది. ఫిబ్రవరి 15న హైకోర్టులో బాంబు పేల్చుతాం. ఈ పేలుడు ఢిల్లీలోనే అది పెద్దది కానుంది. ఎంత మంది భద్రతా బలగాలైన పెట్టుకోండి. అందరినీ పేల్చివేస్తాం అని గుర్తు తెలియని దుండగులు ఈమెయిల్‌లో బెదిరింపులుకు పాల్పడ్డారు. ఇదే రోజుల మరోవైపు బీహార్ డీజీపీకి వాట్సప్ ఆడియో క్లిప్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అయితే ఈ ఘటనలో నిందితుడిని కర్ణాటకలో పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి అతన్ని విచారణ కోసం పట్నా తరలించారు.

## మహువా మొయిత్రాకు ఇడి సమన్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** లోక్‌సభ బహిష్కృత ఎంపి, టిఎంసి నాయకురాలు మహువా మొయిత్రాపై ఇడి దృష్టిసారించింది. విదేశీ కరెన్సీ చట్టం ఉల్లంఘించారన్న అభియోగాలపై ఇడి అధికారులు ఆమెకు సమన్లు జారీచేసారు. సోమవారం ఇడి కార్యాలయంలో హాజరు కావాలని ఇడి ఆదేశాలు జారీచేసింది. గత ఏడాది డిసెంబరులోనే తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు, లోక్‌సభ ఎంపిగా బహిష్కరణకు గురయ్యారు. నైతికనియమావళి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలుచేపట్టారు. లోక్‌సభలోప్రశ్నలు వేసేందుకు సొమ్ములు అన్న అభియోగాలపై ఎథిక్స్ కమిటీ ఆమెను విచారించింది. అయితే ఆమె తన బహిష్కరణను సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుచేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ప్రశ్నలు వేసినందుకుగాను మహువామొయిత్రా రెండుకోట్లవరకూ నగదు, విలాసవంతమైన బహుమతులు స్వీకరించారని, వ్యాపారి దర్శన్ హీరానందానినుంచి ప్రశ్నలు వేసినందుకు ఈ సొమ్ములు గుంజారని ఆమెపై ఫిర్యాదులు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవిధంగా ఈప్రశ్నలు ఉన్నాయని అప్పట్లో మహువాపై ఆరోపణలు గుప్పించారు. అంతే కాకుండా ఒక ఎంపిగా పార్లమెంటరీ వెబ్‌సైట్‌తో తనకు ఉన్న ఈమెయిల్ ఐడి లింకులను వ్యాపారి హీరానందానికి ఇచ్చారని, దీనివల్ల హీరానందాని నేరుగాప్రశ్నలు పోస్టుచేసేందుకు వీలవుతున్నదని ఎథిక్స్ కమిటీ నివేదిక ఇచ్చింది. అయితే ఈ లంచాల ఆరోపణలను మహువా మొయిత్రా తోసిపుచ్చారు. తాను తనసొంత వివరాలు మాత్రమే ఇచ్చానని, ఒకప్రజాప్రతినిధిగా ఇది తనకు అవసరమని ఆమె వాదించారు.

## ఎంపి పదవికి నటి మిమి చక్రవర్తి రాజీనామా

**కోల్‌కతా, ఫిబ్రవరి 15:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత మిమి చక్రవర్తి.. ఎంపి పదవికి రాజీనామాచేశారు. తనరాజీనామా పత్రాన్ని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకి అందజేశారు. కానీ ఆ రాజీనామాను దీదీ అమోదించలేదని తెలుస్తోంది. జాదవ్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఎంపి మిమిచక్రవర్తి.. స్థానిక టిఎంసి నేతల మధ్య సఖ్యతకుదరడంలేదు. అయితే ఆసమస్యలను తాను పరిష్కరించనున్నట్లు బెంగాల్ సిఎం వెల్లడించినట్లు తెలుస్తోంది. జాదవ్‌పూర్ కోసం కల కన్నానని, కానీ ఎన్నో అవరోధాలను ఎదుర్కోవాల్సి వస్తోందని, ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్‌తో వచ్చినవ్యక్తిని కించపరచడం అలవాటైపోయిందని ఎంపి మిమి ఆరోపించారు. బెంగాల్ ఫిల్మ్‌స్టార్‌గా మిమికి మంచిగుర్తింపు ఉన్నది.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

16 శుక్రవారం ఫిబ్రవరి 2024



# అయోధ్య రామయ్యకు కోటి శుభలేఖల యజ్ఞం

## కోటి తలంబ్రాలకు మహాశాంతి హెూమం, పూజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

లోకకల్యాణం,జగత్ కల్యాణం,ఆత్మ సాక్షాత్కారార్థం కోటి గోటి తలంబ్రాల దీక్షలో భాగంగా కల్యాణం అప్పారావు ఆధ్వర్యంలో గురువారం పుష్కరాలరేవులో అయోధ్య రామయ్యకు కోటి శుభలేఖల యజ్ఞం, విశ్వశాంతి హెూమం,విశేష పూజలు నిర్వహించారు.కోటిగోటి తలంబ్రాల యజ్ఞం కమిటీ అధ్యక్షుడు కల్యాణం అప్పారావు సారధ్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్యాణం అప్పారావు మాట్లాడుతూ రామతత్వం ప్రచారంలో భాగంగా గత 13 సంవత్సరాలుగా భద్రచల రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు పంపిస్తున్నామని, శ్రీరామ తత్వాన్ని ప్రచారం చేయడంలో భాగంగా 13 సంవత్సరాలుగా భద్రాచలం, ఏడు సంవత్సరాలుగా ఒంటిమిట్ట రామయ్యకు, రెండు సంవత్సరాలుగాఅయోధ్య సీతారామచంద్రకు కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నామని చెప్పారు.ఈ ఏడాది కోటి గోటి తలంబ్రాలు సమర్పణలో భాగంగా ఈరోజు రాజమహేంద్రవరం గోదావరి పుష్కర ఘాట్ వద్ద కోటి తలంబ్రాలకు విశ్వశాంతి హారతి, కోటి వత్తులకు సీతారామ అష్టోత్తర శతనామ పూజ,అలాగే అయోధ్య రామయ్య కోటి శుభలేఖలు యజ్ఞం కార్యక్రమం ప్రారంభించి శుభలేఖలకు కూడా శాంతి హారతి కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో ప్రత్యేకంగా పూజ చేసిన వడ్లతో పండించిన పంట ఎనిమిది వందల కేజీలను ఐదు రాష్ట్రాలకు చెందిన 6,000 మంది భక్తుల గోటితో వలిచిన కోటితలంబ్రాల యజ్ఞం జరుగుతోందన్నారు. ప్రతి మనిషి కూడా కర్మలు వేద ధర్మం ప్రకారం చేసుకుంటూ వెళితే సమాజ కళ్యాణం లోక కల్యాణం వ్యక్తిగత కల్యాణం కలుగుతుందని కల్యాణం అప్పారావు చెప్పారు.



# త్వరలో ప్రో కబడ్డీ తరహాలో ఆంధ్ర కబడ్డీ లీగ్

**- ఏపీ కబడ్డీ అసోసియేషన్ కు నలుగురు క్రీడాకారులను అప్పగించిన సిఎం జగన్**

**- ఏపీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు విక్టరీ వెంకటరెడ్డి**

**రావులపాలెం ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :**

రాష్ట్రంలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి ( విక్టరీ వెంకటరెడ్డి ) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి విశాఖపట్నంలో ముగింపు కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన నలుగురు క్రీడాకారులకు మెరుగైన తర్ఫీదు ఇవ్వాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కు అప్పగించారు. ఈ వివరాలను వెంకటరెడ్డి బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారుల్లో సుమన్, బాలకృష్ణారెడ్డిలను లాంగ్ టర్మ్ కోచింగ్ లో భాగంగా ప్రో కబడ్డీ క్యాంపుకి, సంధ్య, సతీష్ లను ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కోచింగ్ క్యాంపులకు అప్పగించారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ అప్పగించిన నలుగురు క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇచ్చి మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రో కబడ్డీ తరహా ఆంధ్ర కబడ్డీ లీగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విక్టరీ వెంకటరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వై.శ్రీకాంత్, వైజాగ్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



# అయినవిల్లి విఘ్నేశ్వరునికి లక్ష పెన్నులతో పూజ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

అయినవిల్లి మండలం ప్రసిద్ధి చెందిన శ్రీ అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారి సన్నిధిలో లక్ష కలములతో పుజా కార్యక్రమం ఆలయ అర్చకులు గురువారం నిర్వహించారు. అత్యంత వైభవంగా ఆలయ ధర్మ మండల చైర్మన్ గుత్తుల నాగబాబు విద్యార్థిని విద్యార్థులకు రాబోయే పబ్లిక్ ఎగ్జామ్ పరీక్షలకు సిద్ధంగా కాబోతున్న విద్యార్థిని విద్యార్థులకు భక్తులకు పెన్నలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఎం విజయలక్ష్మి జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఆలయ ధర్మ మండలి బోర్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు



## ప్రతికుటుంబానికిసంక్షేమం మళ్లీ ఆశీర్వదించండన్న

# ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

**: హెూంమంత్రి తానేటి వనిత.**

**గోపాలపురం ఫిబ్రవరి 15. (ప్రభాతవార్త)**

జగనన్న.ప్రభుత్వ పాలనలో మీకు గానీ, మీ కుటుంబంలో గానీ ఎవరికైనా మంచి జరిగిందని అనుకుంటేనే మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా చెప్పిన దమ్మున్న ఏకైక నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం గోపాలపురం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని హుకుం పేట, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల తో సమావేశాలను హెూంమంత్రి అధ్యక్షత నిర్వహించడంతో పాటు పలు గ్రామాల్లో ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. హెూంమంత్రి తో పాటు రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గుడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.ముఖ్యమంత్రి.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఇంటివద్దకే అందించారన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా నవరత్నాల పథకాలను ప్రతిఇంటికీ అందించారన్నారు. జగనన్న పాద యాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని తెలిపారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందేవని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలు ఇబ్బందులు పడిన వైనం, జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్న వైనాన్ని బేరీజు వేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి కుటుంబానికి నేడు ఆర్థిక చేయూత లభించిందని ఆమె చెప్పారు. భారతదేశ చరిత్రలో ఏ రాజకీయపార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కానీ నేడు జగనన్న 99 శాతం అమలు చేసి చూపించాడన్నారు. మహిళా సాధికారతకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకై క నాయకుడు మన జగనన్న అని తెలిపారు. నేడు ప్రతి సంక్షేమ పథకం సొమ్ము నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లో చేరుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రభుత్వ పాఠశాలలో పెడితే ఈ పెత్తందారులందరూ కలిసి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు.? ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని



ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమయంలోనైనా తమ దృష్టికి సమస్యను తీసుకుని రావచ్చునన్నారు. అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలను ప్రజలకు వివరించాలన్నారు. పుట్టింటి ఆడపడుచుగా తమ పై చూపిస్తున్న ఆదరాభిమానాలకు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు సర్వదా రుణపడి ఉంటానన్నారు. ఏ కుటుంబంలోనైనా చిన్న, చిన్న గొడవలు ఉండటం సహజమని.వైసీపీ అనే పెద్ద కుటుంబంలో చిన్న చిన్న విభేదాలు వచ్చినా వెంటనే పరిష్కరించుకుని, ఐకమత్యంతో గెలుపు కోసం పోరాడాలని తెలిపారు. పార్టీ గెలవడానికి ప్రతి గ్రామంలో కూడా నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా సైనికుల పనిచేయాలి అన్నారు.గోపాలపురం నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీని మళ్ళీ గెలిపించి జగనన్నకి బహుమతిగా ఇవ్వాలంటే అందరం కూడా పార్టీ కోసం కష్టపడి మళ్లీ పనిచేసి అందరితో కలిసిమెలిసి వెళ్లాలని సూచించారు. మార్చి నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని హెూం మంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# దివిస్ అరబిందోతో అంతరించినున్న మత్స్య సంపద

**మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి**

**ఒంటిమామిడిలో మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు**

**తొండంగి (శంఖవరం) ఫిబ్రవరి 15 ప్రభాత వార్త**

దివిస్ అరబిందో ఫార్మా కంపెనీల వల్ల మత్స్య సంపద నశించిపోతుందని దీనిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలను కంపెనీలు ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు . తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలో మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ గంగమ్మను నమ్ముకుని ఏళ్ల తరబడి సముద్ర వేట జీవనోపాధిగా ఆధారపడి బ్రతుకుతున్నామని, తీర ప్రాంతంలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఇతర ప్రాంతాలను వచ్చే కార్మికులు వ్యాపారస్తులు రోజుకు 2000 కుటుంబాలు బ్రతుకుతున్నాయని, అరవిందో దివిస్ ఫార్మా షూటి కంపెనీల వలన ఈ కంపెనీలు వేసిన పైప్ లైన్ ద్వారా వచ్చే కెమికల్ వ్యర్థాల వలన మరియు నూతనంగా నిర్మిస్తున్న సి పోర్ట్ వలన కంపెనీల వల్ల జీవనోపాధి పరిస్థితి కనిపిస్తుందని, మత్స్యకారులకు వేరే ఆధారం లేదని వాపోయారు. రేషన్ కార్డు వున్న ప్రతి కుటుంబానికి జీవనభృతి కింద నెలకు 15 వేల రూపాయలు శాశ్వతంగా ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని తెప్పలు బోట్లో ఉన్న వారికి నష్టపరిహారం ఇవ్వాలని, మండలంలో ఉండే ప్రతి మత్స్యకార కుటుంబానికి 10 లక్షలు విలువచేసే హెల్త్ కార్డు ఇవ్వాలని మత్స్యకారులు ఉండే గ్రామంలో విద్య వైద్యం తాగునీరు వీధి రోడ్లు కరెంటు పార్కులు అభివృద్ధి పరచాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్యనిర్వహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కా అప్పారావు కొడ వెంకటరమణ చొక్కా కాశీ విశ్వేశ్వర రావు సూరుడు రాంబాబు చొక్కా బుల్లబ్బాయి కోడ అప్పలరాజు అధిక సంఖ్యలో మత్స్యకార కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**కొత్తపేట ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

పురుగుల మందు సేవించి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తపేట ఎస్సై ఎం అశోక్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఖండ్రిగ గ్రామ శివారు అల్లపల్లి వారి పాలెం కు చెందిన అల్లపల్లి వీరన్న(53) కూలీ పని చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నాడు.మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులకు మనస్థాపం చెంది గురువారం ఇంటి ముందు ఉన్న కొబ్బరి తోటలో పురుగుల మందు చెవించి ఇంటి బయట ఉన్న మంచంపై పడుకుని వాంతులు చేసుకుంటుండగా స్థానికులు చూసి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తన కుటుంబ సభ్యులకు తెలిపారు.వీరన్న చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటనపై మృతుని కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాధవీలత**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూరో, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించే ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ , పొలింగ్ మెటీరియల్ భద్ర పరిచి , పోలింగ్ సామాగ్రి పంపిణి కి సమగ్ర కార్యాచరణకు సిద్ధం చేసుకొవాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం గోపాలపురం నియోజక వర్గం కోసం ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని , స్ట్రాంగ్ రూమ్ ను రిటర్నింగ్ అధికారి కే . శివ జ్యోతి , ఇతర అధికారులతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ , ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాల లో భాగంగా గోపాలపురం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను నియోజక వర్గం పరిధిలో పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచి గోపాలపురం నియోజక వర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు పార్లమెంట్ , అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఈవిఎమ్ పరికరాలు, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపడం జరుగుతుందనీ అన్నారు . ఇందుకోసం అనువైన భవనాన్ని ఎంపిక చేయటం, అదే ఆవరణలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడా ఏర్పాటు చేసిన్నట్లు తెలియ చేశారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టర్ల ను ఏర్పాటు చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకి వాటినీ అప్పగించడం జరుగుతుందనీ అన్నారు. ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పార్లమెంట్, అసెంబ్లీ లకీ చెందిన బ్యాలెట్ యూనిట్స్ కమీషనింగ్ కోసం ప్రత్యేక గదులను కేటాయించి ఆమేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వివరాలూ, బి ఎల్ వో పేరు, ఫోన్ నెంబర్ పోలింగ్ కేంద్రం రూమ్ వద్ద, అదేవిధంగా స్కూల్ ఆవరణ లోనికి ప్రవేశించే గోడమీద ఆ కేంద్రం లోని మొత్తం పి ఏస్ వారీగా బీఎల్ వో పేరు వివరాలు, ఫోన్ నెంబర్ లను ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ వెంట అనపర్తి ఆర్ వో కే . శివ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్. కృష్ణా, వసతి గృహం అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నల్లా పవన్ కు శుభాకాంక్షలు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 15**

**ప్రభాతవార్త.**



దేశ వ్యాప్తంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పరిక్రమ యాత్ర తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జిగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పవన్ ను కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, కార్యదర్శి కొమ్మూరి వెంకటాచలం గౌరవ కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, చింతలపూడి సత్తిబాబు,మేడిచర్ల త్రిమూర్తులు, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావు, రేపాక వెంకటేశ్వరరావు, వలవల శివరావు ఆశెట్టి శ్రీను, రాయుడు నాని, సెట్ ప్రసాద్, ఛాంబర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో రావులపాలెం

- కాలనీల్లో అడుగడుగునా సమస్యల
- మద్యం, గంజాయిని విచ్చలవిడి చేసిన వైసీపీ
- మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :**

రావులపాలెం గ్రామంలోని చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, వైసీపీ పాలనలో అడుగడుగునా సమస్యలే అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు విమర్శించారు. రావులపాలెం గ్రామంలోని ఇందిరా కాలనీ, ఎంప్లాయిస్ కాలనీల్లో గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే పథకాలను వివరించారు. కర పత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెం గ్రామంలో డ్రైనేజీలు లేక దోమలు ప్రబలి అనారోగ్య సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. నేషనల్ హైవేను ఆనుకుని ఉన్న రావులపాలెం గ్రామం అభివృద్ధిలో పరుగులు పెట్టాల్సింది వైసీపీ నేతల స్వార్థానికి మద్యం, గంజాయి వాడకంలో ముందంజలో ఉందని ధ్వజమెత్తారు. నిబంధనలకు విరుద్ధంగా రావులపాలెంలో బార్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికం గానూ దోచుకుంటున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బార్ ఏర్పాటు చేసినా, నిబంధనలకు అనుగుణంగానే మద్యం బార్ ను ఏర్పాటు చేసారని వైసీపీ నాయకులు చెప్పడం ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధని తెలియజేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అనంతరం గంజాయి రహిత రావులపాలెంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి రావులపాలెం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని సత్యానందరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, పడాల బులికొండారెడ్డి, చిలువూరి సతీష్ రాజు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా హజరత్ అబ్బాస్ జయంతి.

**మామిడికుదురు.ఫిబ్రవరి15 ప్రభాతవార్త.**

ముస్లిం మతస్థుల ఆరాధ్యదైవం హజరత్ ఇమామ్ హుస్సేన్ సోదరులు హజరత్ అబ్బాస్ జయంతోత్సవాన్ని నగరం, మామిడికుదురు గ్రామాలకు చెందిన ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని నగరంలోని మంజిలే కర్బలా పంజాలోనూ,మామిడికుదురు లోని బార్గాహే హజరత్ అబ్బాస్ పంజాలోనూ మీలాద్ లు జరిగాయి. ఈ మీలాద్ లలో స్థానికులతో పాటు పలువురు కవులు తమ కవిత్వాలను ఆలపించారు.మీలాద్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

...విప్పర్తి.

**మామిడికుదురు.ఫిబ్రవరి15 ప్రభాతవార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించి,ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ చైర్మన్,పి.గన్నవరం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు కోరారు.ఆయన గురువారం పాశర్లపూడిలంక,ఆదుర్రు,మాకనపాలెం గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు అన్ని హామీలు నెరవేర్చారని,ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా,రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా జగన్ ముఖ్యమంత్రి గా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.అందువల్ల ప్రతీ ఒక్కరూ ప్రభుత్వాన్ని ఆదరించి, ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము,నాయకులు జక్కంపూడి తాతాజీ,కుసుమ మహాలక్ష్మమ్మ, కుసుమ శ్రీను,జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ,కాండ్రేగుల శ్రీనివాస్,చెల్లింగి రామకృష్ణ, ముత్యాల నర్సింహారావు,చిక్కం బుజ్జిబాబు,మద్దాల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో బత్తుల కు సీతానగరం ప్రజలు ఘన స్వాగతం

**సీతానగరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



మండలంలో జనసేన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల బలరామ కృష్ణ, బత్తుల వెంకటలక్ష్మిలు సీతానగరం బస్టాండ్ వద్ద కల ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక వెలమ పేట, సీతానగరం గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. జనసేన సిద్ధాంతాలు ఎన్నికల మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ సహకరించాలని అన్నారు. ప్రజలకు సంక్షేమం సుపరిపాలన అందిస్తామని బలరామ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు తోట పవన్ కుమార్ స్థానిక నాయకులు మట్ట వెంకటేశ్వరరావు, పెదబాబు, వలవల నానాజీ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి..

**యానం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి డిపార్ట్మెంట్ ఆఫ్ రెవెన్యూ అండ్ డిజాస్టర్మేనేజ్ మెంట్, స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ఎఫైర్స్ ఆధ్వర్యంలో గురువారం మాక్ ఎక్స ర్ సైజ్ నిర్వహించారు. తుఫానులు, వరదలు వంటి ప్రకృతివైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర విధులు, వివిధశాఖల బాధ్యతలను తెలియజేస్తూ మాక్ డ్రిల్ నిర్వహించారు. ముందుగా స్టేట్ ఎమర్జన్సీ సెంటర్ పుదుచ్చేరి నుంచి బంగాళాఖాతంలో సైక్లోన్ ఏర్పడిందని దాని పేరు ఓలీ గా నామకరణం చేసినట్లు అత్యవసర సందేశం యానాం పరిపాలనాధికారి కార్యాలయానికి వచ్చింది. ఈ నేపథ్యంలో పరిస్థితిని ఎదుర్కోనేందుకు స్థానిక మార్కెట్ వద్ద బేసా క్యాంపు ఏర్పాటుచేసుకుని ముందుగా వివిధశాఖలు ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకదళం, విద్యుత్, వైద్యం, పిడబ్ల్యుడి తదితరశాఖల అధికారులు సమావేశమయ్యారు. అనంతరం చేపట్టాల్సిన చర్యలు గూర్చి చర్చించి తీరగ్రామాలను అప్రమత్తం చేశారు. అనంతరం తుఫానుకు పడిపోయిన చెట్లను తొలగించడం, స్థానిక బోట్ హౌస్ వద్ద నుంచి గోదావరిలోకి వెళ్లిన బాధితులను తుఫాను రిలీఫ్కేంద్రాలకు తరలించడం, ఆహారపొట్లాలను పంపిణీచేయడం, బాధితులకు వైద్యసదుపాయాలను అందించడం. పడిపోయిన స్థంభాలను సరిచేయడం తదితరమైన వాటిని మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రాజశేఖర్న్, రెవెన్యూ శాఖడిప్యూటీ తాసిల్దార్ దండయాపాణి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు, ఇంచార్జ మున్సిపల్ కమిషనర్ కే రామకృష్ణ, ప్రజా పనుల శాఖ ఏఈ నాగరాజు, ఎస్సై శేరు నూకరాజు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సూర్య నమస్కారాలు

**అమలాపురం,పిబ్రవరి15,ప్రభాతవార్త**

మాఘమాసం సందర్భంగా అమలాపురం మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్. ఎస్. పద్మావతి ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు,యోగ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక శ్రీరామ్ నగర్ లోని డా. సర్వేపల్లి రాధాకృష్ణ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో యోగా ఉపాధ్యాయురాలు దువ్వూరి సుబ్బలక్ష్మి విద్యార్థులచే యోగాసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యర్రమిల్లి అనంతలక్ష్మి, కోశాధికారి కె.విజయలక్ష్మి,మాజీ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి, శ్రీగిరి పద్మావతి,భమిడిపాటి కనకాద్రి శాస్త్రి,పుత్సా కృష్ణ కామేశ్వర్,పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, దుర్గాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.పిల్లలకు పౌష్టికాహారం అందించారు.




# రెండవ రోజు బ్రహ్మోత్సవాలు

**గోకవరం ఫిబ్రవరి 15 ప్రభాత వార్త**

తంటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిని బ్రహ్మోత్సవాల్లో రెండో రోజుల్లో భాగంగా ఉదయం నుంచి శ్రీ స్వామివారికి విశ్వక్సేన పూజ పుణ్యా వాచనం స్వామి వారి అభిషేకం,గోపూజ విశేష హోమ కార్యక్రమాలు శ్రీ స్వామివారి కళ్యాణం ఈ కార్యక్రమం దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు (రెడ్డి) వారి భార్య సూర్య నాగ కళ్యాణి దంపతులచే ఈ కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో గీతాసస్ సంఘం వారు భక్తులందరూ పాల్గొన్నారు.



# పాయకరావుపేట లో"తిరుమల"

-తిరుమల విద్యాసంస్థల నూతన శాఖ ప్రారంభం

-తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**



రాజమహేంద్రవరం లోని తిరుమల విద్యాసంస్థ నూతన శాఖను గురువారం పాయకరావుపేటలోని మెయిన్ రోడ్ లో గల డిసిసి బ్యాంక్ పైన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసును తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యను అందరికీ అందించాలనే సదుద్దేశంతో తిరుమల విద్యాసంస్థల కాపే జామని పాయకరావుపేట చుట్టుపక్కల గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషుల కోరిక మేరకు పాయకరావుపేట పిఎల్ పురం సెంటర్ హైవే పక్కన మా క్యాంపస్ ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ క్యాంపస్ నందు ఎల్.కేజీ నుండి తొమ్మిదవ తరగతి,జూనియర్ ఇంటర్ డే స్కాలర్ గా ప్రారంభించామని పాయకరావుపేట ,తుని, అన్నవరం చుట్టుపక్కల గల అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసామని అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అడ్మిషన్లు ఇతర వివరముల కొరకు 8008478777 ,8520926777 నెంబర్ల నందు మా సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ యు.శ్రీహరి పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.

# 2.50 కోట్లు బిటి రహదారి పనులకు శంకుస్థాపన

: రెండు పంచాయతీల మధ్య తీరిన రహదారి సమస్యతో అనుసంధానం :

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త.**

అల్లూరి జిల్లా,రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయితీ జడ్డంగి నుండి సింగంపల్లి వరకూ రూ.2.50 కోట్లు వ్యయంతో ఉపాధి హామీ నిధుల ద్వారా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో చేపట్టిన బీటి రహదారి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురువారం పూజలను చేసి ప్రారంభించారు. జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలంలో ఈ గ్రామానికి రావాలంటే నరకాన్ని చూడడం జరిగేదన్నారు. తాను పలుమార్లు వచ్చిన సందర్భాల్లో ప్రజలు విజ్ఞాపనపై ఈ రహదారికి మోక్షం ఇప్పుడు కలుగుతుందన్నారు.మండల వైసీపీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ చిన్నయ్యపాలెం ఒక్క గ్రామానికి 13 సంక్షేమ పథకాలు ద్వారా 511 మంది లబ్ధిదారులుకు రూ.26470.000 లబ్ధి చేకూరిందని అన్నారు. గ్రామం లో వివిధ గ్రాంట్లు ద్వారా వేసిన సిసి రోడ్లను వెల్లడించారు. నాడు నేడు పథకం లో చిన్నయ్యపాలెం పాఠశాలలకు రూ.16 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందని రామకృష్ణ అన్నారు. అనంతరం ఇదే గ్రామంలో పివిటిజి లకు జన్ మన్ పథకంలో మంజూరైన ఇళ్ళ పనులను ఎమ్మెల్యే పూజలను చేసి ప్రారంభించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే నగదు వివరాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వివరించారు. చిన్నయ్యపాలెం నుండి సింగంపల్లి వరకూ ఎమ్మెల్యే పర్యటించారు తంటికొండ సర్పంచ్ ఆగురి సుబ్బలక్ష్మి అధ్యక్షత న సింగంపల్లి లో నూతనంగా మంజూరైన రోడ్ల వివరాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అక్కడ జన్ మన్ పథకం లో మంజూరైన ఇళ్ల పనులను ఎమ్మెల్యే పూజలు చేసారు. ఈకార్యక్రమంలో వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యం.పిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైసీపీ కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, మండల వైస్ యం.పిపి జుర్రా రాజేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, నాగులపల్లి కుశరాజు, అగూరి సుబ్బలక్ష్మి, మిరియల ధనలక్ష్మి,ఉపసర్పంచ్ లోతా దుర్గ, యంపిటిసి కనెం అచ్చియమ్మ, వైసీపీ నాయకులు సింగిరెడ్డి రవి, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, కానెం బాబ్జి,,దొంగర శ్రీనివాస్, బదిరెడ్డి శ్రీధర్, కుడుముల రాజబాబు, డిఇ గౌతమి, ఏఇ యాళ్ళ వీరభద్రరావు, హౌసింగ్ డిఇ, యం.వి.నరసింహారావు, ఇన్ చార్జ్ ఏ ఇ వెంకటరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీఆర్వో నానాజీ, రాజవొమ్మంగి సి ఐ సన్యాసినాయుడు, ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్ఐ జాన్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు విధులు నిర్వహించారు



# వేదమంత్రోత్సరణలతో విగ్రహాలు ప్రతిష్ట

**రౌతులపూడి, ఫిబ్రవరి 15( ప్రభాతవార్త ):**

రౌతులపూడి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో దాత వాసిరెడ్డి శోభన్ బాబు కృష్ణ దంపతులు నిర్మించిన ఆలయాల్లో వేదమంత్రోచరణలతో సూర్యనారాయణ స్వామి విగ్రహం, అయ్యప్ప స్వామి విగ్రహం లను ప్రతిష్టించారు. రెండు రోజులపాటు వేద పండితులచే విగ్రహాలకు పూజలు నిర్వహించి, హోమం చేసి భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుపుల సుబ్బారావు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వదించారు.



# ఆదిత్య సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సు

**గండేపల్లి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో హెల్త్ హార్వెస్ట్ పేరుతో ఆరోగ్యకర జీవనానికి ఆహారపు అలవాట్లు అనే అంశంపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్య గ్లోబల్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ఎన్ రఘు వంశీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని మన పూర్వీకులు మనకు చెప్పిన విషయం అయినప్పటికీ నేడు ప్రజలు రకరకాల జంక్ ఫుడ్ లను తీసుకుంటూ చేజేతులా ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు, వేళకాని వేళలో ఆహారం తీసుకోవడం సరైన నిద్ర లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఉబకాయంతో బాధ పడటం జరుగుతుందని డా. రఘు వంశీ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సివిల్ విభాగాధిపతి డాక్టర్ బి రామ్మోహన్ రెడ్డి , ప్రో. అయన్ యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కోఆర్డినేటర్ పి. శివ కుమార్ , బి రామ్ సాగర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రముఖ కవి భీమారావుకు ఉగాది పురస్కారం

**కొత్తపేట ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**



కొత్తపేటకు చెందిన ప్రముఖ కవి జినిపే భీమారావు (చిన్ని) అమలాపురం సాహితీ సేవా సంస్థ అందించే ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ద్వా.నా.శాస్త్రి ఉగాది సాహితి పురస్కారానికి ఎంపికయ్యారు. సంస్థ అధ్యక్షుడు, ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపకుల సంఘం గౌరవ ఉపాధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీపాద రామకృష్ణ గురువారం జినిపే భీమారావుకు ఉగాది పురస్కారాన్ని ప్రకటించారు. ఉగాది రోజున అమలాపురంలో జరిగే ప్రత్యేక సమావేశంలో భీమారావుకు ఈ పురస్కారం అందజేయనున్నట్లు వారు తెలిపారు. వేలాది కవితలు రచించి భీమారావు ఆధునిక తెలుగు సాహిత్యంలో గుర్తింపు పొందారన్నారు. మనసు పరిమళాలు సిసింద్రీలు పుస్తకాన్ని రచించి అందరి హృదయాలను ఆకట్టుకున్నారని వారు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి సృష్టించిన గాలిపటాలు ప్రక్రియలో ఎన్నో కవితలు రాసారని వారు తెలిపారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ,మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జాక్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వంటి ఎన్నో అవార్డు పొందారని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుంచి ఎన్నో సన్మానాలు, ప్రశంసా పత్రాలు పొందారని చెప్పారు. ఈ పురస్కారం ఇవ్వడం ద్వారా భీమారావు ప్రతిభను గుర్తించినట్లు అవుతుందని వారు తెలిపారు

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన పిఠాపురం,

**ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

పిఠాపురం పరిధిలో అధికారులు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జెసి ప్రవీణ్ ఆదిత్య పరిశీలించారు. గురువారం స్థానిక ఆర్.ఆర్. బి.హెచ్.ఆర్ ప్రభుత్వ పాఠశాల, రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్, ఆదిత్య పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అవసరమైన సదుపాయాలపై ఆరా తీశారు. అదేవిధంగా మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాలు ఏవిధంగా ఉన్నాయో స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాలకు చేయాల్సిన మార్పులు చేర్పులపై అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటు పై కూడా తగు చూచనలు ఇచ్చారు. ఈ జెసి వెంట పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహసిల్దార్ కాళి లక్ష్మి, ఆర్.ఐ వెంకటేశ్వరావు, మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆవిష్కరణలకు సైన్స్ ఎగ్జిబిషన్లు పునాది..

**అంబాజీపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**

నూతన ఆవిష్కరణలు చేపట్టే విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్లు పునాది వంటివని, వీటి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావులు అన్నారు. ఇరుసుమండ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ హన్సి అబ్రహం,కరస్పాండెంట్ రెనీ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి,ఎంపీపీలు మాట్లాడుతూ ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే అంశాలను విద్యార్థులకు కళ్ళకట్టినట్టు వివరించడం అభినందనీయమన్నారు. ఈ ఎగ్జిబిషన్లో సైన్స్ ఉపాధ్యాయులు పి.అరుణ్ ప్రకాష్,ఐ.రాజశేఖర్,ఎ. భీమశంకరం, జి.రమ్య, కె.రవీంద్ర పర్యవేక్షణలో 500 మంది విద్యార్థులు పాల్గొని 250 పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కిశెట్టి నాగలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ నాగాబత్తుల సత్యానందరావు, మామిడిశెట్టి బలరామకృష్ణ, ఆర్సిఎం సెర్చ్ ఫాదర్స్ వినయ్, ఏసు, పాఠశాల సిబ్బంది లూయా జూలీ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నాను ఆశీర్వదించండి

**గోకవరం ఫిబ్రవరి 15 .ప్రభాత వార్త**

విజవంతంగా 800 రోజులు పూర్తి చేసుకున్న "జనం కోసం జనసేన మహాయజ్ఞం ఇంటికి దూరంగా ప్రజలకు దగ్గరగా" కార్యక్రమం. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ వ్యవస్థ మార్పు కోసం, సమాజ శ్రేయస్సు కోసం, అవినీతి రహిత పరిపాలన కోసం, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడినది జనసేన పార్టీ అని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే గా పోటీ చేసి సమయం తక్కువ ఉండడం వలన ఓడిపోవడం జరిగిందని, కానీ ఓడిపోయిన మరుసటి రోజు నుండి 2021 వరకు "జనం కోసం జనసేన" కార్యక్రమం ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుగుతూ నియోజకవర్గంలోని ఒక లక్షా ఇరవై ఐదు వేల కుటుంబాలను 4 సార్లు కలవడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో వారికి ఉన్న సమస్యలను తెలుసుకోవడమే కాకుండా చాలా సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. తదుపరి 2021 నవంబర్ 21వ తేదీ నుండి నేటి వరకు "ఇంటికి దూరంగా - ప్రజలకు దగ్గరగా" అనే కార్యక్రమం ద్వారా మా ఇల్లు వదిలి నియోజకవర్గంలోని గ్రామాలలోని గుడులు, చర్చిలు, మసీదుల్లో పల్లె నిద్ర చేస్తూ గ్రామాలలోనే ఉంటూ నియోజకవర్గం మొత్తంగా మరొక 4 సార్లు పర్యటించి నేటికీ 800 వందల రోజులు పూర్తి కావడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ తరపున జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ ప్రజలందరూ కూడా తమ ఇంట్లో బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోదీతో జిప్మెర్ ఆసుపత్రి వర్చువల్ గా ప్రారంభం

**యానం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం లో కేంద్రప్రభుత్వ నిధులు సుమారు రూ.40కోట్ల ఖర్చుతో నిర్మాణం పూర్తి చేసుకున్న జవహర్లాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్మెర్) మల్టీస్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ను ఈనెల 25న దేశప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో ప్రారంభం కానుంది. ఆరోజు ఉదయం 11 గంటలనుంచి 1 గంట మధ్య ఈ ప్రారంభం జరుగనుందని సమాచారం అందింది. అదేవిధంగా కేంద్రమంత్రి ఒకరు యానాం రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రారంభ కార్యక్రమాల ఏర్పాట్లు గూర్చి చర్చించేందుకు జిప్మెర్ ఆసుపత్రి ఆవరణలో ఆర్ఎఒ మునిస్వామి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సోమవారం జిప్మెర్ డైరెక్టర్ రాకేష్ అగర్వాల్ రానున్నారని తెలిపారు. ప్రధాని పాల్గొననున్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటుచేయడానికి తదితర కార్యక్రమాలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రాజశేఖరన్, జిప్మెర్ అధికారులు పాల్గొన్నారు. పిడబ్ల్యుడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి లక్ష్మయ్య, సిఎంఒ డాక్టర్ ఆనందరాజ్, మెడికల్ సూపరిండెంట్ దిలీప్ మౌర్య పాల్గొన్నారు. పర్మినెంట్ వైద్యుల నియామకం.. రాక.. జిప్మెర్ ఆసుపత్రిలో సేవలు అందించేందుకు రిక్రూట్మెంట్ ద్వారా వచ్చిన పర్మినెంట్ వైద్యులు గురువారం వచ్చారు. ఈ నేపథ్యంలో వెద్యసేవలు పూర్తిస్థాయిలో అందనున్నాయి.



# మధ్యాహ్న భోజనపథకం కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మామిడికుదురు.ఫిబ్రవరి15 ప్రభాతవార్త.**

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కార్మికుల సంక్షేమ సంఘం కోరింది.సంఘ సమావేశం మామిడికుదురులో శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. ఈసమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.15000 లు జీతం, ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేసి,గుర్తింపు కార్డులు కూడా ఇవ్వాలన్నారు.దీనికి సంబంధించిన వంట గ్యాస్,కూరగాయలు,కిరాణా ప్రభుత్వం వారే ఏర్పాటు చేయాలని గతంలో కోరియున్నామని,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దీనిపై స్పందించి కార్మికుల డిమాండ్లు పరిష్కరించి,సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మామిడికుదురు మండల కమిటీ సభ్యులుగా నీలం ధనలక్ష్మి, చెల్లుబోయిన నాగలక్ష్మి,చింతా కృష్ణవేణి,ఆకుల వెంకటలక్ష్మి, మొల్లేటి పార్వతి,సదలాడ భవాని,నీలం మంగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# గ్రామ పరిపాలనా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది..

## తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షులు పుసులూరి నరేంద్ర..

**అంబాజీపేట,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త..**

పల్లెలు, గ్రామాలు దేశానికి పట్టు గొమ్మలని, అటువంటి గ్రామాలను పాలించే పంచాయతీరాజ్ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షులు పుసులూరి నరేంద్ర విమర్శించారు. ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు, మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులతో నరేంద్ర గురువారం సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా మాచవరం పంచాయతీ కార్యాలయంలో నరేంద్ర స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 72,73 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచిన 25 అంశాల కోసం దేశ వ్యాప్త ఉద్యమానికి సిద్ధపడుతున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థకు సమాంతరంగా వాలంట్రీ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామ సర్పంచ్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సర్పంచులు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి పలు రకాల పనులు చేపట్టారని, టిడిపి ప్రభుత్వం స్థానంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడడంతో సర్పంచులకు కన్నీళ్లే మిగిలాయని ఆక్షేపించారు. టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల నాయకుల మధ్య విభేదాలు కారణంగా వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టిన పాత సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడంతో 150 మంది గ్రామ సర్పంచులు వివిధ కారణాలతో చనిపోయారన్నారు. పంచాయతీల అభివృద్ధికి 14,15 ఆర్థిక సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను అడ్డదారుల్లో కాజేసిన వైసిపి ప్రభుత్వం సర్పంచ్ల పాలిట యమపాశమైందన్నారు. పంచాయతీలకు,సర్పంచ్ లకు జరిగిన అన్యాయాన్ని నిలదీస్తే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.బి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచ్ల హక్కులను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై కోర్టుకు సైతం వెళ్లేందుకు వెనకాడమన్నారు. గ్రామ సర్పంచుల్లో 62 శాతం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళ, మిగిలినవారు పురుష సర్పంచులు ఉన్నారన్నారు. సర్పంచులకు నెలకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి, ఉద్యోగ అవకాశంలో లేని నిరుద్యోగ యువత తప్పుదారి పట్టకుండా వ్యవసాయ రంగంలో శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేయాలని నరేంద్ర సూచించారు. అనంతరం నరేంద్రను సర్పంచులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి, పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు, లూటుకుర్రు సర్పంచి అడబాల తాతకాపు, అమలాపురం రూరల్ మండలం సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు పెద్దిరెడ్డి రాము, కుంపట్ల నాగలక్ష్మి, చిక్కం జంగమయ్య, వార్డు సభ్యురాలు కోమలి విజయశ్రీ, స్థానిక నాయకులు కొప్పినీడి ఈశ్వరరావు, కుంపట్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మరేగులలో వరుపుల ఆత్మీయ సమావేశం

**రౌతులపూడి, ఫిబ్రవరి 15( ప్రభాతవార్త ):**


మండలంలోని గుమ్మరేగులలో సర్పంచ్ రాపర్తి రామకృష్ణ నియోజవర్గం ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు తో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరుపుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సర్వేలో జనాలు నాకు ఇచ్చిన అభిమానంతో మరొక్కసారి పోటీకి అవకాశం కల్పించారన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆ అభిమానం చూపించాలన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ముందుగా రౌతులపూడి శివాలయం నుండి గుమ్మరేగులకు పాదయాత్రగా తరలివచ్చారు. ఇన్చార్జి సుబ్బారావు, సర్పంచ్ రామకృష్ణ ను గజమాలతో గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం ఎంపీపీ పర్వత రాజు బాబు, జడ్పిటిసి గొల్లు చిన్నదివాణం, సర్పంచులు, ఎంపీటీసీలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులకు 9 గంటల విద్యుత్ అందించాలి.

## తెదెపా నాయకులు, గాజింగం సత్తిబాబు డిమాండ్...

**గోకవరం ఫిబ్రవరి 15.ప్రభాత వార్త**



విద్యుత్ సరఫరా సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. గోకవరం మండలంలో ప్రస్తుతం వరితో పాటు మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తున్నారన్నారు. వ్యవసాయ కనెక్షన్ల ద్వారా పూర్తిస్థాయిలో విద్యుత్ అందక పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. 9 గంటలపాటు విద్యుత్ అందించవలసి ఉండగా క్షేత్రస్థాయిలో కనీసం 7 గంటలు కూడా విద్యుత్ అందని దుస్థితి నెలకొందన్నారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టి 9 గంటలపాటు పూర్తిస్థాయిలో విద్యుత్తు విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు,ఆర్ బి కె ద్వారా అమ్మిన ధాన్యంనకు ఇప్పటి వరకు కూడా రైతులకు డబ్బులు అందకపోవడం దారుణమని సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు ఏదైనా నష్టం జరిగితే ఎట్టి పరిస్థితులలోను సహించేది లేదని, రైతే దేశానికీ వెన్నుముకని అటువంటి రైతు కష్టాల పాలైతే ప్రజలకు సుభిక్షం కాదని సత్తిబాబు అన్నారు.అధికారులు స్పందించకపోతే త్వరలో భారీ ఎత్తున రైతాంగంతో విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ను ముట్టడిస్తామని సత్తిబాబు హెచ్చరించారు.



# పండూరు గ్రామంలో మోడీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 15(ప్రభాతవార్త):**

రూరల్ మండలం పండూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీ కాళ్ల దనరాజు ఆధ్వర్యంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఘంటసాల గోవిందరాజు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అవగాహన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వికసిత సంకల్ప యాత్రలో భాగంగా గురువారం ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాళ్ల ధనరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలలో మార్పు తీసుకువచ్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల వాటిని వినియోగించు కోలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శులు పైడా రవీంద్ర , స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస రాజు , జిల్లా కోశాధికారి చొడిసెట్టి రమేష్ బాబు , జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ అప్పాజీ జిల్లా మీడియా ఇన్చార్జి తుమ్మల పల్లి నారాయణ రావు, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ సింగ్ , జిల్లా మోర్చ ఉపాధ్యక్షులు త్రినాథ్, రూరల్ అసెంబ్లీ విస్తారక్ ధర్మేంద్ర , బీజేపీ కార్యకర్తలు, దుర్గ, స్వామి, గంటసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి మండలం పారిశ్రామిక, ఉన్నత విద్యతో అంతర్జాతీయ గుర్తింపు

## ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ గీత

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

ఉప్పాడ కొత్తపల్లి మండల తీరప్రాంతం పారిశ్రామికంగా, ఉన్నత విద్యా పరంగా శరవేగంగా అభివృద్ధి దిశగా సాగుతూ అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతలు సంపాదించుకుంటుందని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ వంగా గీత అన్నారు. మండలం లోని ఉప్పాడ శివారు కొత్త మాయాపట్నం లో ఎంపీ నిధులు రూ. 9.50 లక్షల తో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం దిశగా పరిపాలన సాగిస్తున్నారు. అలాగే తీరప్రాంత గ్రామాల రక్షణ కోసం ఇప్పటికే పలుమార్లు వివిధ ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని తీసుకువచ్చి సముద్ర కోత నివారణకు అధ్యయనం చేయించడం విధితమే. ఇప్పటికే హెూటల్ మేనేజ్ మెంట్ కాలేజీ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. దేశంలోనే మరో ఉన్నత విద్య సంస్థ అయిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐ.ఐ.ఎఫ్.టీ) రూ. 220 కోట్లతో కాకినాడకు కేటాయించడం అందులో భాగంగానే కోనపాపపేట సమీపంలో శరవేగంగా నిర్మాణం జరుగుతోంది. ఇది దేశంలోనే మూడో విద్యా సంస్థ. ఆర్థిక సంవత్సరం జెఎన్ టీయూకేలో తరగతులు సాగుతున్నాయి. అంతర్జాతీయ విద్యాసంస్థ తో పిఠాపురం నియోజకవర్గంలో కొత్తపల్లి మండలానికి పేరుప్రతిష్టలు వస్తాయన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, వైస్ ఎంపిపి చెట్టుబత్తిన సురేష్ కుమార్, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, ఎస్సీ, ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, మండల బీసి సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గింజాల శ్రీనివాసరావు, సాకా చిన్నబ్బాయి, వైఎస్ఆర్ సీపీ నాయకులు వడిశెట్టి నారాయణ రెడ్డి, జ్యోతుల చక్రబ్బాయి, సానా నాగు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# 25న పవర్ లిఫ్టింగ్ పోటీలు

**అమలాపురం,పిబ్రవరి15,ప్రభాతవార్త**

ఉభయగోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్,బెంచ్ ప్రెస్(మెన్ అండ్ ఉమెన్)-2024 పోటీలు ఈనెల 25 వతేదీన నిర్వహిస్తున్నట్లు కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్,సెక్రెటరీ లు ఎనుముల కృష్ణ పద్మరాజు,వంటెద్దు వెంకన్నాయుడు తెలిపారు. డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ఆరోగ్య ఉద్యానవనం (2 వ వార్డు)లో జరిగే పోటీల్లో కోనసీమ పవర్ లిఫ్టింగ్ టీం సెలక్షన్స్ లను జరుగుతుందన్నారు.అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల వేదికైన పార్కును వారు సందర్శించారు.ఈ పోటీలను12 విభాగాలుగా నిర్వహించి ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్న క్రీడ విజేతలకు నగదు పురస్కారం,మెడల్,మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్లను బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. అదేవిధంగా అత్యధిక బరువులెత్తిన క్రీడాకారులకు స్ట్రాంగ్ మెన్,స్ట్రాంగ్ ఉమెన్ లకు విన్నర్,రన్నర్ ట్రోఫీల్ తో పాటు నగదు పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు. మెడల్స్ పట్టికలో అగ్రస్థానంలో ఉన్న టీములకు విన్నర్,రన్నర్ చాంపియన్ ట్రోపీలను అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలతోపాటు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు కోనసీమ పవర్ లిఫ్టింగ్ టీమ్ ను ఎంపిక చేయడం జరుగుతుందని కోచ్ కంకిపాటి వెంకటేశ్వర రావు తెలిపారు. ప్రథమంగా ఈ పోటీలను నిర్వహించడానికి డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ఆరోగ్య ఉద్యానవనంలో క్రీడాపోటీలను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన స్థానిక కౌన్సిలర్ ఆశెట్టి నాగ దుర్గ ఆది బాబుకి కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# వేలంక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో చేరిక

## జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి అందరూ సిద్ధంగా ఉండాలి

**-జ్యోతుల నెహ్రూ**

**కిర్లంపూడి/గండేపల్లి ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సొసైటీ త్రిమెన్ కమిటీ సభ్యులు గండే గోపి, వేలంక గ్రామపంచాయతీ 11వ వార్డ్ మెంబర్ గుత్తుర్తి శ్రీను వంటిపల్లి బాబ్జి, చేదులురి లచ్చయ్య, వంటిపల్లి సూరి, వంటిపల్లి మాంజి, గుత్తుర్తి యశోద కృష్ణ, దేవర కాటన్న, దూళి అప్పన్న , యడల నాగరాజు, గండికోట రాంబాబుతదితర కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని ఈరోజు టిడిపిలో చేరుతున్న వీరందరూ పాత, కొత్త కలయికలో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. వేలంక గ్రామానికి సమృద్ధిగా సాగునీరు అందించడానికి వేలంక కాలవ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, తోట రవి, తోట గాంధీ,కంచుమర్తి రాఘవ, సుంకవిల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత పై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవగాహన సదస్సు.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 15( ప్రభాతవార్త )**

ఆత్రేయపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజరు ప్రవీణ్ కుమార్ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గురువారం ఈ మేరకు వాడపల్లి, లొల్ల, ఉచ్చిలి, కట్టంగ గ్రామాలలో ప్రజలకు నగదు రహిత లావాదేవీలు, బీమా సదుపాయాలు, బ్యాంకులు పనితీరుపై అవగాహన కల్పించారు. రాజమహేంద్రవరం కు చెందిన బుర్రకథ దళం ,విభూతి బ్రదర్స్ మ్యాజిక్ షోలు తదితర ప్రదర్శనలు నిర్వహింపజేశారు.. ఈ కార్యక్రమాలలో బ్యాంకు సిబ్బంది,డ్వాక్రా సంఘాల సభ్యులు,మహిళలు,రైతులు, గ్రామాల ప్రజలు బ్యాంక్ వినియోగదారులు పాల్గొన్నారు.



# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా గదర్ 2

**రాజమహేంద్రవరం , ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఎమోషనల్ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5గంటల30 నిముషాలు కు ,జీ తెలుగులో ప్రసారం కానున్నదని తెలిపారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందని బాలీవుడ్ యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని . జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథని .థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు .

# తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలి

## ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ సత్యప్రభ

**శంఖవరం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వరుపుల సత్యప్రభ కోరారు. శంఖవరం మండలం సీతయ్యమ్మ పేట గ్రామంలో గురువారం పలు కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమని అందుకే గ్రామాల్లో విరివిగా పార్టీలో చేరుతున్నారని ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆమె కోరారు. అనంతరం శస్త్ర చికిత్సలు చేయించుకున్న తాడిపర్తి పెద్ద అప్పారావు, కొయ్య తిరుపతయ్య ముత్తున చిన్న అప్పారావు కుటుంబాలను పరామర్శించారు. రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ, మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు ఉపాధ్యక్షులు ఉల్లి వీరభద్రరావు పీర్ల అప్పారావు అంబటి రాంబాబు ఏళ్ల జగదీష్, గాబు కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ కంచి బోయిన శ్రీను కొయ్య రమణ కొయ్య వీర సత్యనారాయణ అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



# మహిళాభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం...

## ఎమ్మెల్సీ తోట..

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కేవలం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు.మండపేట పట్టణానికి సంబంధించిన వైస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమం విజయలక్ష్మి నగర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని డ్వాక్రా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు.పట్టణంలో 919 స్వయం సహాయక సంఘాలకు రూ.7కోట్ల 47లక్షల రూపాయల చెక్కును అందజేశారు.దీంతో 5 సంవత్సరాల లో మొత్తం 4విడతలకు గాను రూ. 29 కోట్ల 88లక్షల రూపాయలు అక్కచెల్లమ్మలకు లబ్ది చేకూరిందని తెలియజేసారు. అనంతరం మెప్మా విభాగంలో ఉత్తమ సేవలు అందించిన అర్పి లను శాలువాలతో సత్కరించి సర్టిఫికేట్ లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్యా చౌదరి, కోప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి పాపారాయుడు, వైస్సార్సీపీ యువ నాయకులు తోట పృధ్వి రాజ్, షేక్%ఉ%షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు,పట్టణ జేసీ ఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, సొసైటీ చైర్మన్ పెంకే గంగాధరం,,లేగా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతు ఉత్తమ సేవలకు గాను అవార్డులు అందుకుంటున్నా వాలంటీర్లు అందరికీ అభినందనలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి గురువారం వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద హల్ లో నిర్వహించిన వాలంటీర్లకు అభినందన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో 11,877 మంది వాలంటీర్లకు సేవా మిత్ర , సేవ రత్నా , సేవా వజ్ర అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సేవా మిత్ర అవార్డు కింద 11,691 మందికి రూ.15 వేల చొప్పున నగదు, ప్రసంశ పత్రం, సాలువ, బ్యాడ్జిబీ సేవ రత్న కింద 152 మందికి రూ.30 వేల చొప్పున నగదు, ప్రసంశ పత్రం, సాలువ, బ్యాడ్జి, మెడల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవా వజ్ర క్రింద జిల్లాలో 34 మందికి రూ.45 వేలతో పాటు ప్రశంస పత్రం, సాలువ, బ్యాడ్జి, మెడల్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ వాలంటీర్లు అందించిన సేవలకు గుర్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా వాలంటీర్లు అందరూ ఉత్తమ సేవలో అందించి ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని ఆయన సూచించారు. వాలంటీర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందించి ప్రజల మన్ననలను పొందుకుంటున్నారని ఆయన తెలిపారు. వాలంటీర్లు సేవలు రాష్ట్ర ముఖ్యమంత్రి గుర్తించి మిమ్ములను సన్మానించడం గొప్ప అదృష్టమని వాలంటీర్లకు భవిష్యత్తులో మంచి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ్ గోపాల్, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పీ.నారాయణమూర్తి, కెఎస్ఎస్వీ. ప్రసాదరాజు, గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# షిప్పింగ్ ఆర్బర్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ శుక్లా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

అంతర్వేది పల్లిపాలెం ఫిషింగ్ హార్బర్ నిర్వహణ కొరకు 14 మంది సభ్యులతో ఒక కమిటీని నియ మించినట్లు జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ లో ఫిషింగ్ హార్బర్ నిర్వహణ కమిటీ మొట్టమొదటి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కమిటీలు ఎనిమిది మంది అధికారులు ఆరుగురు అనధికారులు సభ్యులుగా ఉన్నా రని తెలిపారు. హార్బర్ ప్రాంతాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన కమిటీ సభ్యులు సూచించారు. కమిటీ సభ్యులకు రెండు రోజులు ముందుగా నోటీసు అందించి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయా లను క్రోడీకరించా లని జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావును ఆదేశిం చారు. హార్బర్ కు వచ్చే మూడు, నాలుగు చక్రాల వాహనాలకు టోల్గేట్ నిర్వహణ కొరకు టెండర్లు పిలిచి ఎక్కువగా కోడ్ చేసిన ఏజెన్సీలకు టెండర్ ఖరారు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు నాలుగు త్రైమాసి కాలలో నిధులు ఏజెన్సీ నుండి కమిటీ జాయింట్ ఖాతాకు జమ చేసేలా విధివిధానాలు రూపొందిం చాలని జిల్లా మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. కమిటీ సభ్యుల ఆమో దంతో వాహనాల సైజు పరిమాణం ఆధారంగా టోల్ గేట్ నిర్ణయించాలని ఆయన ఆదేశించారు. ఐదు కేజీల పరిమాణం వరకు హార్బర్ నుండి చేపలు కొనుగోలు చేసి తీసుకెళ్లే గృహ వినియోగ దారుల పై ఎటువంటి టోల్ గేట్ చార్జీలు విధించరాదని సూచించారు. హార్బర్ భద్రత కొరకు ఏజెన్సీ ద్వారా ఇద్దరు సెక్యూరిటీ గార్డులను నియమించాలని ఒకరు 12 గంటలు మరొకరు మరో 12 గంటలు విధులు నిర్వహించే విధంగా విధివిధానాలు ఖరారు చేయాలన్నారు. మినీ ఫిష్ హార్బర్ నిర్మాణానికి అంచ నాలు రూప కల్పన చేయాలన్నారు. హార్బర్ ప్రధాన మెయిన్ గేటు ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలన్నారు. పట్టుబడిన చేసిన చేపలు ఒకటి రెండు టన్నులయ్యే వరకు నిల్వ ఉంచే గదులకు సైజు ప్రాతిపదికన అద్దెను కమిటీ సభ్యుల అనుమతితో నిర్ణయించాలని సూచిం చారు అదేవిధంగా కమర్షియల్ షాప్ షెడ్డులకు అద్దెలను నిర్ణయించాలన్నారు. ప్రభుత్వపరంగా హార్బర్ను నిర్మించి ఇవ్వడం జరిగిందని ఇకపై నిర్వహణ బాధ్యత అంతా కమిటీ సభ్యులే వివిధ రకాలుగా వచ్చిన ఆదాయం ద్వారా అభివృద్ధికి పట్టం కట్టాలని ఆయన స్పష్టం చేశారు. మీయొక్క ఆస్తి అయిన హార్బర్ను కమిటీ సభ్యులే ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా తద్వారా చక్కటి నిర్వహణ ప్రణాళికను రూపొందిం చుకొని అంచెలంచెలుగా హార్బర్ పురోగతికి సమిష్టిగా పాటుపడాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ కొరకు టెండర్లు పిలిచి ఎక్కువ ధర కోడ్ చేసిన వారికి టెండర్ను ఇవ్వాలన్నారు. అదే విధంగా వివిధ రకాలు బోట్లు మరమ్మ త్తుల కొరకు ఏర్పాటు చేసిన వర్క్ షాప్ అద్దెను కమిటీ సభ్యుల అనుమతితో నిర్ధారించాలన్నారు. మరుగుదొడ్లను సులభ కాంప్లెక్స్ మాదిరిగా టెండర్లు పిలిచి పే అండ్ యూజ్ ప్రాతిపదికన అప్ప గించాలన్నారు. ఎండు చేపలు తయారీ కై ఎండ పెట్టుటకు ఒక ఎకరం విస్తీర్ణంలో ప్లాట్ఫారం నిర్మాణానికి అంచనాల రూపొం దించాలన్నారు. త్రాగునీరు సరఫరా కొరకు ఒక ఓవర్ హెడ్ ట్యాంకు సంబంధిత కుళాయిలతో, విద్యుత్ సరఫరా కొరకు ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కూడా అంచనాలు రూపొం దించాలని ఆదేశించారు. హార్బర్ క్లీనింగ్ కొరకు ఒక ఏజెన్సీని నియమించాలని సూచించారు మోటార్లు పైపులు కొను గోలుకు జిల్లా మత్స్య శాఖ అధికారి చర్యలు చేపట్టాలన్నారు హార్బర్ నందు ఒక పరిపాలనా భవనం లో సహాయ సంచాలకులు, మత్స్య అభివృద్ధి అధికారి, సాగర్ మిత్రలు విధులు నిర్వర్తించేందుకు అనువుగా గదులు నిర్మాణానికి అంచనాలు రూపొందిం చాలన్నారు. కమిటీ సభ్యుల పేరున జాయింట్ బ్యాంక్ ఖాతా తెరవాల న్నారు. స్థానికంగా ఉన్న రోడ్డు రిపేరు బ్రిడ్జింగ్ పనులను త్వరలో చేపట్టి పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఒక పెట్రోల్ బంకు, బంకు పరిసరాలలో సూపర్ మార్కెట్ అందుబాటులో తీసుకుని వచ్చేందుకు ఆలోచన చేయాలని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు ఎడి వర్ధన్, ఎఫ్ డి ఓ లు, సాగర్ మిత్ర బేగం , గ్రామ మత్స్య సహాయకుడు అర్జున్, సర్పంచ్ వి శ్రీనివాస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మండపేట విజయలక్ష్మి నగర్ లో చోరీ.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



విజయలక్ష్మి నగర్ లోని ఓ అపార్టుమెంట్ లో చోరీ ఘటన కలవరం రేపుతోంది. ప్రముఖులు నివసించే అపార్టుమెంట్ లో చోరీ సంచలన కలిగిస్తుంది. రామచంద్రపురం డిఎస్పి రామకృష్ణ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. విజయలక్ష్మి నగర్ లో సుధా తిరుమల అపార్ట్మెంట్ మూడవ అంతస్తులో రెడ్డి వీర వెంకట సత్యనారాయణ అద్దెకు ఉంటున్నారు. ఆయన ఈనెల 11న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. తిరిగి బుధవారం వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తాళం బద్దలు గొట్టి ఉంది. వీరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు 30 గ్రాములు బంగారం 20వేల రూపాయలు చోరీ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన పోలీసులు ఆశ్రయించారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం ను రప్పించారు. ఈ అపార్ట్మెంట్ పలువురు ప్రముఖులతో బాటు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నివసిస్తున్నారు. అపార్టుమెంట్ కు ముందే వైసీపీ కార్యాలయం ఉంది.భాదితుడు రెడ్డి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ హరికోటి శాస్త్రి కేసు నమోదు చేశారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నమని డిఎస్పి స్థానిక మీడియాకు తెలిపారు.

# జగన్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెబుదాం.. నారా భువనేశ్వరి

## మహిళలంతా స్వయం శక్తితో ఎదగాలి



**మడకశిర టౌన్, ఫిబ్రవరి 15 ప్రభతవార్త** రాబోతున్న ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే ప్రజల ఆయుధమని తెలుగుదేశం అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతై పోతున్నాయని ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించడం కోసం అందరూ ఓటుతో సిద్ధం కావాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు ప్రజలు చూసిన అభిమానాన్ని ఊపిరి ఉన్నంత వరకు మర్చిపోనని పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం దిన్నె హట్టిలో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మడకశిర నియోజకవర్గంలో రైతులు, రైతుకూలీ పని చేసే మహిళలతో భువనేశ్వరి నిర్వహించిన ముఖాముఖికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. రైతులు, మహిళలు నియోజకవర్గంలో పరిశ్రమలు లేక ఏ విధంగా నష్టపోతున్నారో తనకు బాగా తెలుసని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు భువనేశ్వరి గుండె నిండా ధైర్యం నింపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో గుండెపోటుతో మృతి చెందిన నలుగురు టిడిపి కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఆమె అందించారు. అనంతరం నారా భువనేశ్వరి గురువారం మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం దిన్నె హట్టి గుండెపోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్తప్ప కుటుంబంను పరామర్శించి ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయల చెక్కును ఆమె అందజేశారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతూ గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో భీమా మిత్రులుగా విధులు నిర్వర్తించిన ఐదు మండలాల లతా రాణి, పూర్ణిమ తదితరులతో కలిసి సిపిఐ పార్టీ ఇన్‌చార్జ్ పవిత్ర భీమా మిత్రల డిమాండ్ల వినతిపత్రాన్ని నారా భువనేశ్వరికు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పార్థసారధి, రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ పరిటాల సునీత, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, పట్టణ మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి కుమారస్వామి, లక్ష్మీనారాయణ, మనోహర్, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు గోవిందప్ప, నాయిబ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, కౌన్సిలర్లు రాజా, శ్రీనివాసులు, హనుమంత ఉమాశంకర్, కళ్లుమరి సర్పంచు నాగరాజు, రామాంజినేయులు, మాజీ సర్పంచు చంద్రప్ప, సీనియర్ నాయకులు ఓబులేసు, మాధవరాజు, రామాంజినేయులు, మాజీ సర్పంచు చంద్రప్ప, సీనియర్ నాయకులు ఓబులేసు, మాధవరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచు జైపాల్, మహిళలు నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం మరో అద్భుత అవకాశం

## ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాం 'ఎడెక్స్'ల మధ్య ఒప్పందం



**విజయవాడ,ఫిబ్రవరి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో మరో అడుగు ముందుకు వేసింది. పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థులు సైతం అంతర్జాతీయ విశ్వవిద్యా లయాలు అందించే కోర్సులను ఉచితంగా చదివేందుకు వీలు కల్పించింది. ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో ఏపీ ప్రభుత్వం, ప్రపంచ స్థాయి వర్సిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాం " ఎడెక్స్"ల మధ్య ఒప్పందం కుదిరింది. టీచింగ్, లెర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ, బోధనా విధానాలను ఎడెక్స్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి., రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్థుల వరల్డ్ క్లాస్ వర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000+ఎడెక్స్‌స ఆన్‌లైన్ కోర్సులను రెగ్యులర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యా లయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్థులకు బోధన అందించనున్నారు. హార్వర్డ్. ఎంఐటీ., ఆక్స్‌ఫర్డ్. కేంబ్రిడ్జి సహభా అత్యుత్తమ వర్సిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీ కానున్నాయి, ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు మంచి వేతనాలతో జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగాయి. మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో అనుహ్యంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబంధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు కలుగుతుంది. విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలురి ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్స్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్ట్, కేంబ్రిడ్జి, యుసి బర్కిలీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు, ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు. ఆ క్రెడిట్స్ మన కరిక్యూమ్లో భాగమవుతాయి. తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు. ప్రొఫెషనల్. సంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లును సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి, విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణ, అభ్యసనా నైపుణ్యాలను అందించేందు ఎడెక్స్ సహకారం అందిస్తోంది.



రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎన్నికల రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

## రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాజకీయపార్టీలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల ప్రకటనలకు ఎంసిఎంసి కమిటీ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా రాజకీయపార్టీలను ఆదేశించారు. రాజకీయపార్టీల ఎన్నికల ప్రకటనల పై గురువారం మధ్యాహ్నం మీనా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రకటనలకు రాష్ట్రకమిటీ ఆమోదం పొందాలని, జిల్లాస్థాయిలో ప్రకటనలకు జిల్లా ఎంసిఎంసి కమిటీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసారు. రాజకీయ ప్రకటనలు ప్రసారం చేసే తేదీకి కనీసం మూడురోజుల ముందుగా రిజిస్ట్రర్ అయిన రాజకీయపార్టీలు కమిటీకి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తును పరిశీలించిన కమిటీ రెండురోజుల్లో నిర్ణయం తీసుకుంటుందన్నారు. రాజకీయ ప్రకటనల అంశంలో ఎన్నికల కమీషన్ నియమ నిభందనలను అన్ని రాజకీయపార్టీలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంసిఎంసి కమిటీ సభ్యులు అడిషనల్ సీఈఓ కోటేశ్వరావు, దూరదర్శన్ కేంద్రం విజయవాడ రీజినల్ న్యూస్ యూనిట్ డిప్యూటి డైరెక్టర్ జి. కొండలరావు, పీఐబి మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ టి. హెన్రీరాజ్, జాయింట్ సీఈఓ వెంకటేశ్వరావు, కమిటీ కన్వీనర్ మల్లిబాబు, రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీణ వాద్య కచేరీలు దేశవ్యాప్తంగా జరగాలి

### - 50మంది కళాకారులతో 12 గంటల నిర్విరామ కచేరి జ్ఞానసరస్వతికినీరాజనం



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 15, ప్రభాత'వార్త'** దేశవ్యాప్తంగా శాస్త్రీయ సంగీతానికి పట్టుగొమ్మలుగా నిలిచే వీణా వాద్య కచేరీలు జరగాలని స్టార్ హాస్పటల్స్ ఛీఫ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా వై రాఘవేంద్రరావు అభిలషించారు. గురువారం విజయవాడలో 50 మంది కళాకారులతో 12 గంటలపాటు నిర్విరామంగా జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతి మాత జన్మదినం వసంత పంచమి సందర్భంగా జరిగిన వీణా కచేరిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో పాశ్చాత్య ప్రభావం అన్ని రంగాల్లో ఎక్కువవుతుందని శాస్త్రీయ సంగీత పరిరక్షణకోసం ఇటువంటి కచేరీలు దేశవ్యాప్తంగా జరిపితే కర్నాటక సంగీతం విశిష్టతను, శాస్త్రీయ సంగీతంలోని గొప్పదనాన్ని రాబోయే తరాలకు అందించవచ్చన్నారు. సంగీత విద్వాంసులు కెవిస్ గోవిందరాజన్, మోదుమూడి సుధాకర్, సుబ్బరాయ ఫల్గుణ్, సివి రావులు ప్రసంగిస్తూ ఈ వీణా కచేరిలతో జ్ఞానప్రదాయిని సరస్వతిమాతకు నీరాజనాలందించడం శుభపరిణామమన్నారు. శ్రీ సుబ్రహ్మణ మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో అష్టమ వార్షి అఖండ కచ్ఛపి మహోత్సవం సందర్భంగా ఉదయం 7,45 నుండి సాయంత్రం 7.45 వరకు ఘంటశాల సంగీత కళాశాల కళావేదికపై గురువారం జరిగిన వీణా కచేరితో కళాకారులు ఆహుతుల మన్ననలందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 50 మంది వైణిక విద్వాంసులు అమ్మవారికి వీణా కచేరితో నీరాజనాలందించారు. సుప్రసిద్ధ వైణికవిద్వాంసులు వాసా కృష్ణమూర్తి, ఈమని శంకరశాస్త్రి, సంగమేశ్వరశాస్త్రి, పప్పు సోమేశ్వరరావు, అయ్యగారి సోమేశ్వరరావు, డా సి చిట్టిబాబులను స్మరిస్తూ పొట్లూరి భారతీ కుమారి, ఘంటశాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ల సౌజన్యంతో జరిగిన ఈ ఉత్సవంలో కెవిస్ గోవిందరాజన్, అయ్యగారి సత్యప్రసాద్, చిట్టాకార్తిక్, కొండా శశిధర్, విష్ణు గౌరీ శంకరశాస్త్రి తదితర ప్రముఖ వైణికులు పాల్గొని తమ వీణానాదంతో ఆహుతులనలరించగా పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్, ఫణిభూషణ్, హరిబాబు, నగధరరావు, హనుమంతరావు తదితరులు ఇతర వాయిద్యాలతో సహరించారు.

# 17కోట్ల రూపాయల మంచినీటి బిల్లులు మంజూరు

**కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల నిరీక్షణకు తెరపడింది. గురువారం ఉదయం నుంచే వారి బ్యాంకుఖాతాల్లో మంచినీటి బిల్లుల నగదు జమ అయినట్లు ఫోన్లకు మెసేజ్‌లు రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. బిల్లుల నగదు మంజూరు కావడంతో వారంతా బ్యాంకులకు పరుగులు తీశారు. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి 17 కోట్లు, పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి సుమారు 14 కోట్ల మేర మంచినీటి బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపు నాలుగేళ్ల కాలంగా గ్రామాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా చేసిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు బిల్లుల కోసం పడిగాపులు కాశారు. ఇటీవల వి.కోటలో మం త్రి పెద్దిరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకోవడం, నాలుగు రోజుల క్రిందట కుప్పం ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి తాళాలు వేసి వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు నిరసన తెలిపిన విషయం విదితమే. గురువారం వీరికి ప్రభుత్వం నుంచి తీపికబురు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. మంచినీటి బిల్లుల సమస్య తీరడంతో పార్టీ ముఖ్య నేతలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా కుప్పం నియోజకవర్గానికి బిల్లులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో మంజూరైనట్లు తెలిపారు.

# దివిస్ అరబిందోతో అంతరించనున్న మత్స్య సంపద

### - మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి
### - ఒంటిమామిడిలో మత్స్యకారుల రిలే నిరాహార దీక్షలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** దివిస్ అరబిందో ఫార్మా కంపెనీల వల్ల మత్స్య సంపద నశించి పోతుందని దీనిపై



ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల కుటుంబాలను కంపెనీలు ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు. తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలో మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ గంగమ్మను నమ్ముకుని ఏళ్ల తరబడి సముద్ర వేట జీవనోపాధిగా ఆధారపడి బ్రతుకుతున్నామని, తీర ప్రాంతంలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఇతర ప్రాంతాలను వచ్చే కార్మికులు, వ్యాపారస్థులు రోజుకు 2వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయని, అరబిందో దివిస్ ఫార్మా షూటి కంపెనీల వలన ఈ కంపెనీలు వేసిన పైప్‌లైన్ ద్వారా వచ్చే కెమికల్ వ్యర్థాల వలన మరియు నూతనంగా నిర్మిస్తున్న సి పోర్ట్ వలన కంపెనీల వల్ల జీవనోపాధి పరిస్థితి కనిపిస్తుందని, మత్స్యకారులకు వేరే ఆధారం లేదని వాపోయారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి జీవనభృతి కింద నెలకు రూ. 15వేల రూపాయలు శాశ్వతంగా ఇవ్వాలని, ప్రతీ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని తెప్పలు బోట్లో ఉన్న వారికి నష్ట పరిహారం ఇవ్వాలని, మండలంలో ఉండే ప్రతీ మత్స్యకార కుటుంబానికి రూ. 10లక్షలు విలువ చేసే హెల్త్ కార్డు ఇవ్వాలని మత్స్యకారులు ఉండే గ్రామంలో విద్య, వైద్యం , తాగునీరు , వీధిరోడ్లు, కరెంటు, పార్కులు అభివృద్ధి పరచాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కా అప్పారావు, కొడ వెంకటరమణ, చొక్కా కాశీ విశ్వేశ్వరరావు, సూరుడు రాంబాబు, చొక్కా బుల్లబ్బాయి, కోడ అప్పలరాజు, అధిక సంఖ్యలో మత్స్యకార కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 150 అడుగుల ఎత్తుతో భారీ జాతీయ జెండా నేడు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ఈనెల 16వ తేదీ ఉదయం గం.11లకు రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ 150 అడుగుల ఎత్తుతో భారీ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రథమం కాగా జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నందిగామ ఆర్డీఓ సాయిబాబు జగ్గయ్యపేటకు విచ్చేసి జెండా ఆవిష్కరణకు చేసిన ఏరా ్పట్లు పరిశీలించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టటంతోనే దేశభక్తిని ప్రబోధిస్తూ ఆహ్వానం పలుకురీతిలో భారీ జాతీయ జెండా కనువిందు చేయనున్నదనేది పాఠకులకు విదితమే. రూ60 లక్షల నిధులతో దాదాపు 1.50 ఎకరాల స్థలంలో 150 అడుగుల ఎత్తులో భారీ జాతీయ జెండాను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద జాతీయ జెండాను జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసుకోవటం సంతోషం కలిగిస్తుందన్నారు. పట్టణ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ఈబృహత్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) కూడా ఈకార్యక్రమానికి హాజరవుతారన్నారు. కాగా ఈకార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రామయ్య, విజయవాడ దుర్గామాత ఆలయ ట్రస్టీ నంబూరి రవి, సచివాలయ కన్వీనర్ గింజుపల్లి కృష్ణ, సలాది సూరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు: టిడిపి

### - ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న అధికార పార్టీనేతలు - గవర్నర్‌కు టిడిపి నేతల ఫిర్యాదు

**అమరావతి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని టిడిపి నేతలు గవర్నర్ అబ్దుల్ నజీర్‌నుకలిసి ఫిర్యాదుచేశారు.. నేరాలను ప్రేరేపిస్తూ, నేరస్థులనువైకాపా పాలకులు కంటికి రెప్పలా కాపాడుతున్నారని గవర్నర్‌కుఫిర్యాదుచేశారు.. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుంటూ ప్రతిపక్షాలు ప్రశ్నించరకుండా చూసుకుంటోందన్నారు. శేషాచలం అడవుల్లోనే దొరికే అరుదైన ఎర్రచందనంను ప్రభుత్వమే స్మగ్లర్లలో సంబంధాలు పెట్టుకుని మాఫియాను ప్రేరేపిస్తుందని వారు ఆరోపించారు.. వైకాపా నేతల ఎర్రచందనం అక్రమ రవాణాకు అదుపులేకుండా పోతోందన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకున్న అన్నమయ్య జిల్లా చిన్నపల్లెగ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కె. గణేష్‌ను సైతంఎర్రం చందనం మాఫియా కారుతోగుద్దిచంపారని నేతలుతెలిపారు.. ఎర్రచందనం స్మగ్లరైన విజయనందరెడ్డిని ఎపిఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్‌గా నియమించటమే కాకుండా రానున్న ఎనినకల్లో చిత్తూరు నుంచి బరిలోకి దింపేందుకు



అధికారపార్టీ ఆలోచిస్తుందని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రం లో క్రైమ్ రేటు అధి కంగా ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడి, ఎర్రచం దనం మాఫియాకు బలైన కె. గణేష్ కుటుంబానికి న్యా యం జరిగేలా చర్యలు తీసు కోవా లని గవర్నర్‌ను కోరారు. గవర్నర్‌ను కలిసినవారిలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దెరామ్మోహనరావు, టిడిపి జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ఉన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారిక గుర్తింపు సంతోషకరం

### - రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్



**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో** సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలను అధికారికంగా గుర్తించి ప్రభుత్వం జీవో ఇవ్వడం ఎంతో సంతోషకరమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి బంజారా జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంనగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి మహోత్సవాలను జిల్లా పండుగగా గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, ప్రభుత్వ పెద్దల సహకారంతో ఈ నెల 13వ తేదిన జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. గుత్తి మండలం సేవాగడ్‌లో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జయంతి ఉత్సవాలు ట్రస్టు న ఇర్వహకులు, జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో ఎంతో గొప్పగా జరిగాయన్నారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చాక ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని, రాష్ట్రంలోని, దేశంలోని 15 కోట్ల మంది బంజారాలు ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ సేవా గడ్‌లో 285 సంవత్సరాల ముందు ఈ ఋఆంతంలో పుట్టారని, సంచరించారని, బంజారా జాతి జాగృతి, ఆత్మగౌరవం, సంఘటితం కోసం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తిరుగుతూ ప్రజల్ని చైతన్యవంతం చేశారని చరిత్ర చెబుతోందన్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతినినిర్వహించేందుకు గుర్తించడం పట్ల ఎ ంతో సంతోషంగా ఉందన్నారు. సేవా గడ్ నిర్వహించిన సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె. ఉషాశ్రీ చరణ్, స్థానిక ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ విధియా దేవి, డిటిడబ్ల్యూఓ తదితరులు పాల్గొన్నారన్నారు. ఈ రోజు సేవా లాల్ మహారాజ్ జయంతి చిన్న కార్యక్రమంలో మొదలైందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర నలుమూలల ఈ కార్యక్రమం అధికారికంగా జరగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్. జగన్ వెూహన్ రెడ్డి ఆశీస్సులు గిరిజన జాతి మీద, బంజారా, లంబాడి, సుగాలి సోదరుల మీద మెండుగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. సేవాఘడ్‌లో అభివృద్ధి పనుల కోసం నిధులు అవసరమవుతాయని ట్రస్ట్ సభ్యులు కోరడం జరిగిందని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, జీవో నామ్స్ ప్రకారం నిధులు తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ జీవో జారీ చేయడం పట్ల గిరిజన సంఘాల నాయకులు, బంజారా జాతి పెద్దలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి గిరిజన బంజారా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మధును కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. గాంధీ భవన్‌కి బయలుదేరే ముందు చిట్కుల్ లోని మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవిరళ కృషి

### -కేంద్ర మత్స్య, పశుసంవర్ధక , డెయిరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల

**విశాఖపట్నం, ఫిభ్రవరి 15, ప్రభాతవార్త** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవిరళకృషి చేస్తున్నాయని కేంద్ర మత ్స్యపశుసంవర్ధక డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. ఎ డి ఐ పి పథకం కింద గురువారం విశాఖలోని కైలాసపురం డీఎల్బీగ్రౌండు లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శిబిర్ పేరుతో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎంపీ జీవీఎతల్ నర్సింహరావు విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్‌రాజా, జిల్లా జాయింట్ కలెక ్టర్ కె మయూర్ అశోక్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలోని దివ్యాంగులకు అందజేశారు. రూ. 2.25కోట్లతో 2,925 పరికరాలను ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయగా 1,589 మంది దివా ్యంగులు అధికారుల చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విజన్, సున్నిత మనస్తత్వం కారణంగానే దివ్యాంగులకు ఇంత స్థాయిలో మంచి జరుగుతుందని అన్నారు. ప్రజల సుకాలు దుఖా ్కలు గురించి బాగా తెలిసిన వ్యక్తి రాజుగా ఉండటం మనందరి అదృష్టం గా పేర్కొన్నారు. పేదల కోసం చేసే మంచి పని ఏదైనా విస్తృత ప్రచారం కల్పించాలని ప్రసార మాధ ్యమాలనుద్దేశించి అన్నారు. అంగవైకల్యం అనేది కోరుకుంటే వచ్చింది కాదని, దురదృష్టాం వల్ల వచ్చిందని దివ్యాంగుల పట్ల మనమంతా గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు సూచించారు. దివ్యాంగులకు సంబంధించిన కార్యక్రమం విశాఖలో నిర్వహిస్తున్నామని చెప్పాగానే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారని సహకారం అందించారని గుర్తు చేశారు. వారి ఆమెదంతో రాష్ట్ర జిల్లా యంత్రాంగం సమాయంతో దివా ్యంగుల సమస్యలు అవసరాలు తెలుసుకున్నామని చెప్పారు. ఈ మేరకు 1,589మందికి రూ. 2.25కోట్ల తో 2,925 ఉపకరణాలను తయారు చేయించామని జీవీఎల్ వివరించారు. దివ్యాంగులు అనే పదం వచ్చిందని పేర్కొన్నారు. రెండు దఫాల భాజాపా పాలనలో సుమారు 45లక్షల మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించామని వచ్చే ఐదేళ్ళలో మరొక 50లక్షల మందికి పరికరాలు అందజేస్తామని జీవీఎల్ చెప్పారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టలలో చేపట్టే ప్రతి పనినీ దివ్యాంగులను దృష్టి లో ఉంచుకునే చేపడుతున్నామన్నారు.

## ప్రభుత్వకార్యక్రమాలు జయప్రదం చేయటంలో మహిళాసంఘాల కీలకపాత్ర

### గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రాజశేఖర్



**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయటంలో మహిళాసంఘాల కీలకపాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో రూ. 5కోట్లఖర్చుతో నిర్మించనున్న శిక్షణాసాంకేతిక అభివృద్ధి కేంద్రం, జిల్లాసమాఖ్య భవనాల నిర్మాణానికి గురువారం జిల్లాకలెక్టర్ పి. రాజబాబుతో కలిసి రాజశేఖర్ శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా జరిగిన సభలో మహిళాసంఘాలను ఉద్దేశించి రాజశేఖర్ ప్రసంగిస్తూ మన రాష్ట్రంలో 2000 సంవత్సరంలో ప్రారంభమైన మహిళాసంఘాలు రోజురోజుకీ అభివృద్ధి చెందుతూ బలోపేతం అయ్యాయన్నారు. మహిళాసంఘాలు పొదుపు చేయటం, రుణాలు తీసుకోవటం తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారని కొనియాడారు. మన దేశంలో బా ్యంకులు మంజూరు చేస్తున్న రుణాలలో మన రాష్ట్ర స్వయం సహాయకసంఘాలు 30శాతం బాగస్వామ్యంతో పాటు బ్యాంకు రుణాలు రూ. 20లక్షల వరకు తీసుకుంటున్నారని వివరించారు. రుణాల చెల్లింపులు 99శాతం ఉందని ఇలాంటి వ్యవస్థ ఇతర రాష్ట్రాల్లోనూ, ఇతర దేశాల్లోనూ లేదని తెలిపారు. జిల్లాకలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ కలెక్టరేట్‌లో అధికారిక సమావేశాలు, అవగాహనా సదస్సులో నిర్వహించేందుకు రాష్ట్రసెర్ప్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా అందుబాటులో ఉన్న డిఆర్‌డిఏ నిధులు, కలెక్టర్ నిధులు మొత్తం రూ. 5కోట్ల వ్యయంతో ఈభవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

# రాష్ట్ర మున్సిపాలిటీలలో సోలార్‌పవర్‌ప్రాజెక్ట్‌ల ఏర్పాటు

## :విద్యుత్ మంత్రి పెద్దిరెడ్డి


పుంగనూరులో సోలార్ పవర్‌ప్రాజెక్టు ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో సోలార్‌పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు సాధ్యాసాధ్యాలు అధ్యయనంచేసి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెడుతామని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శస్త్రసాంకేతిక, భూగర్భ వనరుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన పుంగనూరులో రూ.6కోట్లతో నిర్మించిన ఒక మెగావాట్ ఉత్పాదక సామర్థ్యం కల సోలార్‌పవర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వనరులతో స్వయం ఉత్పాదక దిశగా పురపాలక సంఘాలు ప్రయాణించినపుడే పట్టణాలు అభివృద్ధిని సాధించగలవనే వాస్తవాన్ని నిరూపిస్తూ రాష్ట్రంలోనే తొలిసారిగా, పుంగనూరు మున్సిపాలిటీ ఒక మెగావాట్ సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తిచేసే కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించామన్నారు. సమ్మర్ స్టోరేజి ట్యాంకు వెంబడి ఉన్న టాంక్‌బండ్ ఆసరాగా ఏర్పాటుచేసిన సోలార్‌పానెల్స్‌నుంచి ఒక మెగావాట్ విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తామన్నారు. ఈవిద్యుత్‌ను పుంగనూరు పట్టణానికి కేటాయిస్తామన్నారు. ఈప్రాజెక్టు ద్వారా పుంగనూరు మున్సిపాలిటీకు ఏటా రూ.1.20 కోట్ల వరకు విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఆరు కోట్ల రూపాయలతో నెడ్‌క్యాప్ ద్వారా నిర్మించిన ఈప్రాజెక్టు గరిష్టంగా 30 ఏళ్ళపాటూ సేవలందిస్తుందని తెలిపారు. 30 ఏళ్ళపాటూ విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పుంగనూరు పట్టణానికి మెరుగైన సేవలందించేందుకు అవకాశం లభించిందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు రాష్ట్రంలో అవకాశం ఉన్న అన్ని మున్సిపాలిటీలలో ఏర్పాటుచేయడం వల్ల ఆయా మున్సిపాలిటీలకు విద్యుత్ ఖర్చులు ఆదా అవుతాయన్నారు. ఈప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా ఒకటిన్నరనెల వ్యవధిలోనే పూర్తిచేసిన అధికారులను ఆయన అభినందించారు. మంత్రిచే ప్రారంభించబడిన ఈప్రాజెక్టు వల్ల ఆదా అయ్యే య విద్యుత్ బిల్లుల మొత్తాన్ని ఏడాదికా ఏడాది స్థానికంగా అభివృద్ధిపనులకు కేటాయిస్తామని ఛైర్మన్ అలీంబాషా, కమీషనర్ నర్సింప ్రప్రసాద్‌లు తెలిపారు. పట్టణాభివృద్ధికి మంచి నిర్ణయాత్మకమైన వనరు చేకూరడంతో ఇపుడు పుంగనూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే స్వయం ఉత్పాదక సోలార్‌పవర్ ప్లాంట ఎనిర్వహిస్తున్న ఏకైక మున్సిపాలిటీగా రికార్డు సాధించింది. అనంతరం ఆయన పట్టణ, మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మంత్రి పర్యటనలో రాష్ట్రజానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, ఎపిఎస్పీడిసిఎల్ ఏఇఇ కృష్ణారెడ్డి, డైరెక్టర్ శివప్రసాద్, సిజిఎం చలపతి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి, ఛైర్మన్ అలీంబాషా, కమీషనర్ నర్సింహప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేద మంత్రాల నడుమ శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవాలయ పునప్రతిష్ఠ ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 15, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేంచేసియున్న దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దేవాలయ పునప్రతిష్ట ఉత్సవాలు రెండోరోజు వేదమంత్రాల నడుమ అగ్ని హోమాలు నిర్వహిస్తూ అర్చకస్వాములు గురువారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహవచనము, మండపపూజలు, మంటపదేవతా హోమాలు, మూలమంత్ర హోమములను వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఉప ప్రధానార్చకులు కోట ప్రసాద్, శంకరశాండిల్య, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొని పూజాది క్రతువులు నిర్వహించారు. మాఘమాసం శుద్ధ షష్టి సందర్భంగా గురువారం వైభవంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అర్చకస్వాములు ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను కళ్యాణ వధూవరులుగా చూడముచ్చటగా అలంకరించి పసుపు, కుంకుమ, పూలతో సిద్దం చేసి వుంచిన వేదికపై వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని పరిపూర్ణం చేశారు. వేదమంత్రాల సాక్షిగా మేళతాళాల నడుమ శ్రీ స్వామివారు సిగ్గులమొగ్గలవుతున్న అమ్మవార్లకు మాంగల్యధారణ చేస్తుండగా భక్తులు హర్షద్వానాలతో జేజేలు పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన పి శివరామకృష్ణారావు, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రు.1,01,116ల విరాళాన్ని దుర్గమ్మ ఆలయాధికారులకు అందజేశారు. అలాగే దుర్గమ్మకు అలంకరించడానికి గాను చిలకలూరి పేటకు చెందిన నక్కా రమేష్‌బాబు, కోటేశ్వరమ్మలు 61.8 గ్రాముల బరువుకల బంగారు రాళ్ళ హారాన్ని ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ కెవిఎస్ఆర్ కోటేశ్వరరావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.


నిత్యాన్నదాన పథక దాతలకు దుర్గమ్మ మెమొంటో అందజేస్తున్న ఛైర్మన్

# మంచి ఆరోగ్యం కోసం వైద్యరంగంలో సంస్కరణలు

**- జాతీయ ఆరోగ్య సూచిలో రాష్ట్రం ముందంజ - దేశంలో టెలిమెడిసిన్‌లో ఏపీకి తొలి స్థానం**

**- గ్రామాల్లో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు 12 రకాల వైద్యసేవలు : సిఎంజగన్**

**విజయవాడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలందరికి మంచి ఆరోగ్యం కోసం వైద్యరంగంలో పలు సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు..జాతీయ ఆరోగ్య సూచి ఏపీ ముందంజన నిలిచింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగానికి, కీలకంగా క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆయన అభినందన సందేశాలు పంపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం క్షేత్ర స్థాయినుంచి సిబ్బందిన భాగస్వామ్యం చేసుకుని సేవలను అందిస్తోందన్నారు. మనం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా రెండు విడుతల ద్వారా ప్రజల ఆరోగ్యస్థితి గతులను గమనించామన్నారు. ఆరోగ్యశిబిరాలను నిర్వహించి, దీర్ఘకాలిక రోగులను గుర్తించి వారికి సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, అందుకు తగినట్లు మంచి వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆశావర్కర్లు, ఆరోగ్యకార్యకర్తలు. ఇతర సిబ్బంది, వైద్యులు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఓన్ చేసుకుని మరి పనిచేస్తున్నారు. జగనన్న ప్రజలకు మంచిచేస్తున్నాడు, మనం ఆయనకు అండగా నిలుద్దామనే భావన వారిలో ఉందన్నారు. మనం చేసే పనిలో చిత్తశుద్ధి ఉంటే గుర్తింపు దానంతట అదే వస్తుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా మన ప్రభుత్వంనిలుస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలతో ప్రభుత్వం తొలినుంచీ ముందడుగు వేస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ జగనన్న ఆరోగ్య సురక్ష వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వంటీ అనేక కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారోగ్యానికి భరోసాగా నిలుస్తోంది. నీతిఅయోగ్ విడుదల చేస్తున్న ఆరోగ్య సూచీల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంటోంది. రక్తహీనత నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీని నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్న ఏపీకి జాతీయ స్థాయిలో మొదటి అవార్డు లభించింది. అంగన్‌వాడీలు, పాఠశాలల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ సంపూర్ణ పోషణ ప్లస్ జగనన్న గోరుముద్ద కార్యక్రమాల కింద ప్రభుత్వం పోషకాహారం పంపిణీ చేస్తోంది. స్కూల్ హెల్త్ యాప్‌తో విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేపడుతోంది. ప్రజలకు డిజిటల్ వైద్యసేవల కల్పనలో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ నిలుస్తోంది. పౌరులకు డిజిటల్ హెల్త్ అకౌంట్‌లు సృష్టించి అందులో వారి ఆరోగ్య వివరాలను అప్‌లోడ్ చేయడం భవిష్యత్‌లో వారు పొందే వైద్య వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. మొత్తం జనాభాలో అత్యధికులకు హెల్త్ అకౌంట్‌లు సృష్టించడంతోపాటు ఆస్పత్రుల్లోనూ డిజిటల్ వైద్య సేవల కల్పనలో ఏపీకి ఇప్పటికే జాతీయస్థాయిలో అనేక మొదటి బహుమతులు అభించాయి. డిజిటల్ వైద్య కల్పనలో ఇతర రాష్ట్రాలు సైతం ఏపీ విధానాలను అవలంభించాలని అన్ని రాష్ట్రాలకు నేషనల్ హెల్త్ అథీరిట స్పష్టం చేసిందన్నారు. ఆ దిశలో ఆయా రాష్ట్రాలకు లేఖలు రాసిందన్నారు. రాష్ట్రంలోని పౌరులకు టెలీ మెడిసిన్ సేవల కల్పనలో దేశంలో ఏపీ తొలి స్థానంలో నిలుస్తోంది. 2019 నుంచి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 20.41 కోట్లకు పైగా టెలికన్సల్టేషన్లు నమోదు కాగా. ఇందులో 25 శాతానికిపైగా టెలీకన్సల్టేషన్లు కేవలం ఏపీ నుంచే ఉంటున్నాయి. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా మధ్యతరగతి పేద కుటుంబాల ఆరోగ్యానికి సీఎం జగన్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. రూ.5 లక్షలలోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ ఈ పథకం పరిధిలోకి తెచ్చింది. దీంతో ఏపీలోని 95 శాతం కుటుంబాలకు ఆరోగ్య బీమా లభిస్తోంది.

# పర్యావరణాన్ని చెరపట్టి వైఎస్సార్సీ ఇసుక దోపిడి

## జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలకులకు ప్రజాక్షేమం, పాలనఅనేవి ఏనాడూ పట్టలేదని, వనరులను దోచుకోవటమే ధ్యాస అని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. పాలన మొదలుపెట్టిన తొలి నెలలోనే ఇసుక దోపిడీ కోసమే భవన నిర్మాణ కార్మికులను రోడ్డునపడేశారన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం కూడ హైకోర్టుకు తెలిపిందంటే, వైకాపా దుర్మార్గం ఏ స్థాయిలో ఉందోప్రజలందారికీ తెలియజెప్పాలని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని అన్నారు. ఇసుక దోపిడీపై పవన్ గురువారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో చర్చించారు.. ఈ సందర్భంగా ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టుఇచ్చిన ఆదేశాలు, నదీతీరాల వెంబడి భారీ యంత్రాలతో చేస్తున్న దోపిడీ గురించి పవన్‌కు వివరించారు.. గుంటూరు జిల్లాలో కృష్ణానదిలో అడ్డగోలుగా తవ్వేయటం వల్ల ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది దుర్మరణం పాలయ్యారని తెలిపారు.. అదేవిధంగా పెదకూరపాడునియోజకవర్గంలో విలేకరిపై ఇసుక మాఫియా దాడిని పవన్‌కు తెలిపారు. అనంతరం పవన్ మాట్లాడారు.

# వైఎస్సార్సీ అవినీతి.. టిడిపి చిత్తశుద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

## శంఖారావం సభలో జగన్‌కు లోకేష్ సవాల్

వైసీపీ అవినీతి, టీడీపీ చిత్తశుద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏపీ సీఎం జగన్‌ను సవాల్ చేశారు. తేదీ, సమయం చెబితే చాలని కూడా జగన్‌కి ఆఫర్ ఇచ్చారు. గురువారం రాజాంలో జరిగిన శంఖారావం సభలో పాల్గొన్న లోకేష్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల పైనా, జగన్‌పైనా తీవ్ర విమర్శలు, ఆరోపణలు సంధించారు. జగన్‌ను 420 గాను, సజ్జల రామకృష్ణారెడ్డిని 840 గాను ఆయన అభివర్ణించారు. పనికిమాలిన సలహాలిచ్చేందుకు జీతాల రూపంలో సజ్జల 150 కోట్లు లాగేశారని ఆరోపించారు. వైసీపీ వాళ్ళు వచ్చే ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని, సజ్జలకే మంగళగిరిలో ఒకటిగా, పొన్నూరులో మరొకటిగా రెండు ఓట్లు ఉన్నాయని విమర్శించారు. దొంగ ఓట్లకు సంబంధించి ఈసీ ఇప్పటికే కొందరు అధికారులపై చర్యలు తీసుకుందని, రేపో మాపో మరికొందరిపై కూడా చర్యలు తీసుకోబోతోందని వ్యాఖ్యానించారు. తన రెడ్ బుక్‌లో ఎందుకు ఎక్కాలని అనుకుంటారని అధికారులను ప్రశ్నిస్తూ చట్టాన్ని ఉల్లఘించే వారినెవరినీ వదలబోనని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. తాను అంబేద్కర్ రాజ్యాంగాన్ని నమ్ముకున్నానని, కానీ జగన్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని నమ్ముకున్నాడని విమర్శించారు. తాను జనంలో తిరిగే వ్యక్తినైతే జగన్ పరదాల మధ్య తిరిగే వ్యక్తని వ్యాఖ్యానిస్తూ తనకు క్లాస్‌మేట్స్ ఉంటే జగన్‌కి జైల్‌మేట్స్ ఉన్నారని సెటైర్ వేశారు. దేశంలోనే అతి చెత్త క్యాబినెట్‌గా జగన్ క్యాబినెట్‌కి కొత్త అవార్డు వచ్చిందని, తమకు ఏ శాఖ కేటాయించారో కూడా సదరు మంత్రులకు తెలియదని ఎద్దేవా చేశారు. బుగ్గన తెల్లారి లేస్తే అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతారని,

పెద్దిరెడ్డి ఏకంగా గనులనే మింగేస్తారని, కాకాణి గోవర్ధన్ నకిలీ మద్యం అమ్మడంతో పాటు కోర్టుల్లో ఫైళ్ళు కొట్టేస్తారని ఆరోపించారు. పిల్ల కాలువలు కూడా తవ్వలేని అరగంట అంబటి రాంబాబు ఇరిగేషన్ మంత్రి అని, కనీసం సొంతూళ్ళో కూడా ధాన్యం సంచులు ఇవ్వలేని వెర్రి మంత్రి కారుమూరి నాగేశ్వరావని, పిల్లలు బాగా చదవకపోవడం వల్లే ఉద్యోగాలు ఇవ్వలేకపోయామని వ్యాఖ్యానించిన బొత్స సత్యనారాయణ విద్యా శాఖా మంత్రని, పరిశ్రమలు ఎప్పుడొస్తాయి అంటే కోడి, గుడ్డూ అంటూ సొల్లు కబుర్లు చెప్పేవాడు అమర్నాథ్ పరిశ్రమల శాఖా మంత్రని లోకేష్ ఈ సందర భ్ంగా ఆక్షేపించారు. రా ష్ట్రంలోని రోడ్ల మీద ఉన్నవి గోతులు కాదని, స్విమ్మింగ్‌ఫూల్స్ అని అభివర్ణిస్తూ వాటిని దాటాలంటే ప్రజలు స్మిమ్మింగ్ నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు.

# రైతులకు ప్రశ్నించే హక్కు లేకుండా అణిచివేస్తున్న ప్రధాని మోడీ

## చైనా దురాక్రమణచేసినా రాజీపడుతున్న ప్రధాని

### కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్‌సింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భారతదేశంలో రైతలు ప్రశ్నించకుండా నరేంద్రమోడి ప్రభుత్వం అణిచివేస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్ సింగ్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో దస్‌సాల్ అన్యాయ్‌కాల్ అనే పేరుతో దిగ్విజయ్ సింగ్ డాక్యూమెంట్ విడుదల చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు కొమ్ముకాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబాని, ఆదాని లాంటి కుబేరులకు మాత్రమే లాభం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఒప్పొందాలు చేసుకుంటున్నదని దుయ్యబట్టారు. దేశ రాజధాని సరిహద్దులో రైతలు తమ హక్కుల సాధన కోసం ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోపోగా టియర్ గ్యాస్‌తో అణిచివేతకు ఒడిగట్టారని ఆవేదనవ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కులగణన చేపట్టడానికి నిర్ణయించిందని ఆయనతెలిపారు. దేశంలో కులగణ చేపట్టాలని మోడీ ప్రభుత్వంను డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. భారతదేశంలో పెరుగుతున్న విద్వేషానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో న్యాయ యాత్ర చేస్తున్నారనిఆయన తెలిపారు. తన యాత్రలో రాహుల్‌గాంధీ ప్రధానంగా ఐదు సమస్యలు పరిశీలించారు. దేశంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకుమోడీ సర్కార్ అన్యాయం చేస్తోంది. మహిళలకు రక్షణ లేకుండాపోయింది. స్వతంత్ర వచ్చిన తరువాత

మోడీ లాంటి దుర్మార్గపు పాలన ఎప్పుడు చూడలేదని ఆయన అన్నారు. మన దేశం భూభాగం చైనా ఆక్రమించినా మోడీ మౌనంగా రాజీపడుతున్నారని అన్నారు. దేశ అప్పు 2014లో 55లక్షల కోట్లు ఉంటే ప్రస్తుతం 185లక్షల కోట్లకు పెంచారని అన్నారు. సైనికులను అగ్నిపథ్‌పేరుతో కాంట్రాక్టు పద్ధతిననియామకాలు చేయడం దురదృష్ఠం అని అన్నారు. గ్యాస్‌సిలెండ్ ధరలు పెంచారు. గరిష్ఠ ఉపాదిని కూడా తగ్గించారు. ధరల స్థిరికరణ చేయలేదు.

# సోదరుని కోల్పోయిన బాధలోనూ.. సమావేశాలకు డిప్యూటీ సిఎం భట్టి హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 , ప్రభాతవార్త :** ఒకవైపు సోంత అన్నను కోల్పోయిన బాధ...మరోవైపు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు..అంతేకాదు.. ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక వ్యవహారాలు )గా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు శాసనసభలో సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత...ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటూ గడచిన రెండు రోజులుగా బిజీగా ఉన్నారు మల్లు భట్టి విక్రమార్క...శనివారం రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. సోమ, మంగళవారాలలో చర్చ జరిగింది. మంగళవారం ఉదయం అన్న వెంకటేశ్వర్లు చనిపోయారన్న సమాచారంతో ఒక్కసారిగా శాసనసభలోని తన ఛాంబర్‌లో కుప్పకూలారు. అక్కడి నుంచి నేరుగా ఆస్పత్రికి వెళ్లి మరో అన్న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవితో కలిసి భౌతిక కాయాన్ని సొంత ఊరు వైరా తీసుకువెళ్లారు. బుధవారం స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో అంత్యక్రియలలో పాల్గొన్నారు. అంతేగాక మరుసటి రోజు గురు వారం శాసనసభకు వచ్చారు. ఉదయంనుంచి మధ్యాహ్నంవరకు బడ్జెట్‌పై అధికారులతో సమీక్షించారు.

# వేరుశనగ రైతులకు న్యాయం చేయాలి

## మండలిలో ఎమ్మెల్సీ కవిత స్పెషల్ మెన్షన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చ గురువారం కొనసాగి.. ముగించారు. బడ్జెట్‌పై సభ్యుల ప్రసంగాలు ముగిసిన అనంతరం స్పెషల్ మెన్షన్లను ప్రస్తావించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత వేరుశనగ రైతుల సమస్యను ప్రస్తావించారు. వేరుశనగ రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. వేరుశనగ పంటకు కనీస మద్దతు ధర కల్పించకపోవడంతో అచ్చంపేట, నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు నిరసనలు చేశారని కవిత గుర్తు చేశారు.

వేరు శనగకు కనీస మద్ధతు ధర రూ. 6,377 ఉండగా.. రైతుల నుంచి రూ. 4 వేల నుంచి రూ. 5 వేలకే కొనుగోలు చేస్తున్నారని కవిత ఆందోళన వ్యక్తం చేశారు.

# భారతీయ సంగీత మూలాలను సంగీత విద్వాంసులు వెలికితీయాలి

## 'స్వరఝురి'లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్‌భగవత్

### హాజరైన సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి, ఎఎం రత్నం తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భారతీయ సాంస్కతిక పునరుజ్జీవనానికి కళలు ఎంతో దోహదం చేస్తున్నాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సరసంఘ్ చాలక్ మోహన్ భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపల్ పరధిలోని అన్నోజిగూడలో భాగ్యనగర్ మహానగర్‌లో ఏర్పాటు చేసిన స్వరఝురి కార్యక్రమం గురువారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌తో పాటు ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రముఖ సంగీత దర్శకులు ఎంఎం. కీరవాణీ, ఎఎం. రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మాట్లాడుతూ భారతీయ సంగీత మూలమైన వాటిని వెలికితీయాలని సంగీత కళాకారులను కోరారు. సంగీతంలో భారతీయ కరుణను పెంపొందించాలని సూచించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్తిగా భారతీయ రాగలతోనే సంగీత రచన చేసిందని అన్నారు. స్వరఝురి ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను, నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. స్వరఝురి కార్యక్రమంలో వివిధ రకాల వాద్యాలు లయబద్దంగా వాయించారు. కళాకారులు ఎంపిక చేయబడ్డ 81 మంది ఘెస్ వాదకుల స్వరఝురి ఆహుతులను వీనుల విందు చేసింది. శంఖ, వేణు, శృంగ, ఆనక్, పణవ, ఝల్లరి, త్రిభుజీ వాద్యాలతో భారతీయ రాగాల ఆధారంగా రూపొందించిన రచనలతో కూడిన వాయిద్యాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. శివలింగం, త్రిశూల వ్యూహం, రామ్‌మందిరం, కోదండం, భారతనౌకాదళ నూతన చిహ్నం, శివాజీ కాలం నాటి అష్టభుజ, యుద్ధనౌకతేజస్, విక్రమ్ ల్యాండర్, రోవర్‌లతో పాటు సంఘ్ సమత కవాతు ప్రదర్శన చేశారు. ప్రత్యేకంగా పెద్దపులి పాట, లింగాష్టకం, రామ్ సియారామ్ వంటి ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకులు ఎంఎం. కీరవాణి, ఆర్ఎస్ఎస్ మధ్యక్షేత్ర సంఘ్ ఛాలక్ నాగరాజు, తెలంగాణ ప్రాంత సంఘ్‌చాలక్ సుందర్ రెడ్డి, భాగ్యనగర్ సంఘ్‌చాలక్ కృష్ణ ప్రసాద్‌లతో పాటు సంగీత విద్యాంసులు ఎం. రత్నం, ఎల్లా వెంకటేశ్వర్‌రావు, ఆర్‌పీ. పట్నాయక్, కొమందూరి రామాచారి, కేఎం. రాధాకృష్ణ, ఎంఎం. శ్రీలేఖ, ప్రముఖ సంగీత విద్యాంసులు ప్రేమ రామ్మూర్తి, వేణుగాన విద్యాంసులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎల్లా బాల మురళి, వనజా ఉదయ్, డాక్టర్ జయప్రదా రామమూర్తి, రమాప్రభ, ఆర్ఎస్ఎస్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# 70 రోజుల్లో ఒక్కరోజూ మేం సెలవు తీసుకోలేదు

## రాష్ట్రంలోని అన్ని తండాలకు బిటి రోడ్లు, ప్రత్యేక పాఠశాలలు

### సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:** 70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బంజారా సోదరులతో సమావేశమంటే కాంగ్రెస్ కుటుంబసభ్యులను కలిసినంత ఆనందమని పేర్కొన్నారు. గురువారంనాడు బంజారా భవన్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. 1976లో బంజారాలను ఎస్టీ జాబితాలో ఇందిరాగాంధీ చేర్చారని, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీది అని పేర్కొనారు. 'దొరల రాజ్యం పోవాలి. పేదల రాజ్యం రావాలని మీరు నినదిం చారు. మీ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది'. సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలీడేగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఉత్సవాల నిర్వహణకు రూ.కోటీ కాదు. రూ.2 కోట్లు విడుదల చేస్తున్నాం. తక్షణమే జీవోను విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా నన్నారు. గ్రామ పంచాయతీలుగా మారిన అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మా ప్రభుత్వానిదే అని ప్రకటించారు.



# స్పోర్ట్స్ కోటాలో అర్హత సాధించిన వారికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగం కల్పించాలి

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్పోర్ట్స్ కోటాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు అర్హత సాధించిన వారికి ఉద్యోగ నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని సీపీఎం రాష్ట్ర తమ్మినేని వీరభద్రం కోరారు. ఈ మేరకు తమ్మినేని వీరభద్రం గురువారం మంత్రికి లేఖ రాశారు. ఉద్యోగాల భర్తీలో స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2012 ఆగస్టు 9న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబర్ 74ను జారీ చేసిందని గుర్తు చేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో మిగిలి ఉన్న 172 పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీ కోసం 2021 సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తమ్మినేని లేఖలో గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన రాతపరీక్షను 2021 డిసెంబర్ 21న నిర్వహించారు.

పరీక్ష రాసి రెండేళ్లు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నేటికి పరీక్షా ఫలితాలను వెల్లడించలేదు. దీంతో పరీక్ష రాసి ఉద్యోగం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న అభ్యర్థులు నిరాశ, నిస్పృలకు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం సర్పంచ్‌ల కాలపరిమితి ముగిసిందని.. స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో మెరుగైన సేవలు అవసరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ

# ఆ మూడు జిల్లాల పేర్లు మార్చాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చిహ్నాలను మూర్చేందుకు చూస్తున్న సందర్భంగా హైదరాబాద్‌ను భాగ్యనగరంగా, నిజామాబాద్‌ను ఇందూర్‌గా,

అదిలాబాద్‌ను ఏదులాబాద్‌గా మార్చాలని

నిజామాబాద్ అర్భన్ ఎమ్మెల్యే (బిజెపి ) దన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈమేరకు గురువారం అసెంబీన్ల మీడియా పాయింట్ వద్ద

ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ఇచ్చినందుకు స్పీకరనకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ ఒకప్పుడు అన్నపూర్ణగా ఉండేదని కానీ ఇప్పుడు సమస్యల వలయంగా మారిందన్నారు.

16-2pg10-1:16-2pg10.qxd 15-02-2024 22:13 Page 1



# ఖతార్ ఓపెన్‌నుంచి రఫెల్ నాదల్ ఔట్!



**దోహా:** ఖతార్ ఓపెన్ 2024 టోర్నీనుంచి టెన్నిస్ స్టార్ రఫెల్‌నాదల్ వైదొలిగాడు. తొడకండరాల గాయాలు తిరగబెట్టడంతో స్వదేశంలో చికిత్స తీసుకుంటున్న నాదల్ ఖతార్ ఓపెన్‌నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడించాడు. ఈ స్పెయిన్ టెన్నిస్ బుల్ ఈ ఏడాది జరిగే ప్యారిస్ ఒలింపిక్స్, ఫ్రెంచ్ ఓపెన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కార్లోస్ అల్కరాజ్‌తోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌తోనే నాదల్ కోర్టులోకి వస్తాడని అంచనా. ఇండియన్ వెల్స్, కాలిఫోర్నియాలోజరిగే 1000 టోర్నమెంట్‌లోనూ రఫా ఆడే ఛాన్స్ ఉంది. లాస్‌వెగాస్‌లోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌కోసం ప్రాక్టీస్ చేస్తున్నా.
ఆ తర్వాత ఇండియన్ వెల్స్ టోర్నీలోనూ పాల్గొంటా. తన ఫోకస్‌మొత్తం రొలాండ్‌గరోస్ మీదే ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ ఆడతానని అన్నాడు. దోహాలో ఖతార్‌ఓపెన్ ఈనెల 19నుంచి ప్రారంభం అవుతున్నది. కాగా ఈ టోర్నీనుంచి తప్పుకుంటున్నట్లు నాదల్ ప్రకటించడంతో ఫ్యాన్స్‌కు నిరాశకలిగింది.



# తొలిరోజు రాణించిన భారత్ బ్యాటర్లు

## ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులతో టీమిండియా

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై జరుగుతున్న ఐదు టెస్టులసిరీస్‌లో భాగంగా మూడో టెస్టులో టీమిండియా బ్యాటర్లు రాణించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ 131, రవీంద్రజడేజా 110 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డెబ్యూ ప్లేయర్‌సర్ఫరాజ్‌ఖాన్ 66 బంతుల్లో 62 పరుగులతోరాణించారు. దీనితో తొలిరోజు ఆటముగిసే సమయానికి భారత్‌ఐదు వికెట్లనష్టానికి 326 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన స్థితిలో నిలిచింది. టాస్‌గెలిచిన భారత్ 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ సిరీస్‌లో పరుగుల వేటలో వెనకబడినరోహిత్‌మూడో టెస్టులో విజృంభించాడు. ఆల్‌రౌండర్‌రవీంద్రజడేజా బ్యాటింగ్ ఆర్డరులో ముందు కొచ్చాడు. ఈ నరకమంలో రోహిత్ జడేజాలు జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు 204 పరుగులుజోడించారు. 131వద్ద రోహిత్‌ఔట్ కావడంతో జంట వీడింది. ఈదశలో రవీంద్రజడేజాకు జతకలిసి డెబ్యూప్లేయర్ సరనపరాజ్‌ఖాన్‌ధాటిగాచేసాడు. బజ్‌బాల్ టీమ్‌పై బజ్‌బాల్ తరహాలోనే బ్యాటింగ్‌చేసాడు. వంద స్ట్రైక్‌రేటుతో పరుగులు రాబట్టాడు. రాకరాక వచ్చిన అవకాశం సద్వినియోగంచేసుకుంటూ అర్ధసెంచరీపూరినతచేసాడు. ఈ క్రమంలోసమన్వయలోపంతో 62 పరుగులుచేసిన అనంతరం రనౌట్ అయ్యాడు. ముఖ్యంగా సర్ఫరాజ్‌ఖాన్ ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. వన్డే తరహాలోనే పరుగులు సాధించాడు. జడేజాతోకలిసి ఐదో వికెట్‌కు 77పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ఈక్రమంలో రోహిత్ తీవ్ర లసహనంతో డగౌట్‌లో తన క్యాప్‌ణు విసిరికొట్టిన దృశ్యాలువ ఐరల్ అయ్యాయి. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన యశస్విజైస్వాల్ పదిపరుగులేచేసాడు. దూకుడుగానే ఇన్నింగ్స్ ప్రారంభించినా మార్క్‌వుడ్ పేస్‌కు స్లిప్‌లో దొరికిపోయాడు. తర్వాత వచ్చిన గిల్ వికెట్‌కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. రజత్‌పటీదార్ కూడా ఐదుపరుగులే చేసి క్రీజులో నిలవలేకపోయాడు. టామ్ హార్ట్‌లీ వేసిన బంతిని అంచనావేయడంలో విఫలం అయి మిడాఫ్‌లో డకౌట్‌అయ్యాడు. కాగా ఈటెస్టుల రవీంద్రజడేజా 3వేల పరుగులుపూరినతచేసాడు. సొంతమైదానంర ఆజ్‌కోట్‌లో జడేజా ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో మొత్తం 12 మానయచ్‌ల్లో 1564 పరుగులుచేసాడు. వీటిలో ఆరు సెంచరీలున్నాయి. అరంగేట్రం టెస్టులోనే శరవేగంగా అర్ధశతకం సాధించిన మూడో భారత బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్. ఆతడు 48 బంతుల్లోనే సాధించాడు. యువరాజ్ హార్ధిక్ పాండ్యాలు ఖాన్‌కుముందున్నారు.



# హ్యారిస్‌రవూఫ్‌పై పీసీబీ వేటు!

**కరాచి:** పాకిస్థాన్ స్టార్‌పేసర్ హ్యారిస్ రవూఫ్‌పై ఆదేశ క్రికెట్‌బోర్డు పీసీబీ కఠిన చర్యలు తీసుకుంది. ఆతని సెంట్రల్ కాంట్రాక్టును రద్దుచేసింది. గత ఏడాది ఆసీస్ పర్యటననుంచి ఉద్దేశపూర్వకంగా తప్పుకోవడంతో ఈచర్యలు తీసుకుంది. ఆసీస్ పర్యటననుంచి చివరినిమిషంలో రవూఫ్ తప్పుకున్నాడు. ఎలాంటి ఫిట్‌నెస్‌సమస్యలు లేకపోయినా ఉద్దేశ్యపూర్వకంగానే ఆసీస్ పర్యటనకు వెళ్లలేదు. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు మెడికల్‌టీమ్ హ్యారిస్‌రవూఫ్ పూర్తి ఫిట్‌గా ఉన్నట్లు బోర్డుకు నివేదికిచ్చింది. అయితేరవూఫ్ ఇచ్చిన వివరణపై సంతృప్తిచెందని పీసీబి రవూఫ్ కాంట్రాక్టునురద్దుచేయడంతోపాటు జూన్ 30 వరకూ ఎలాంటి విదేశీ టి20 లీగ్స్ ఆడకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ జట్టు తరపున ఆడటమే ఎలాంటి క్రికెటర్‌కయినా గౌరవం. పాకిస్థాన్ టెస్ట్ టీమ్‌నుంచి ఉద్దేశ్యపూర్వకంగా తప్పుకోవడంతోపాటు సరైన వివరణ ఇవ్వకపోవడం సెంట్రల్‌కాంట్రాక్టు నిబంధనలకు విరుద్ధం. ఆసీస్‌రనయటనలో పాకిస్థాన్ దారుణంగా విఫలం అయింది. మూడు టెస్టుల సిరీస్‌లో 0-3తో చిత్తయిన పాకిస్తాన్ టి20 సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. పాకిస్థాన్ టీమ్ డైరెక్టర్‌మాజీనరకికెటర్ మహ్మద్ హఫీజ్‌ను నియమించింది. ఇన్నాళ్లు డైరెక్టర్‌గా సేవలందించిన మిక్కీ ఆర్థర్ స్థానాన్ని మహ్మద్ హాపీజ్‌తో భర్తీచేసింది.

# సర్ఫరాజ్‌ఖాన్ అర్ధసెంచరీకి తండ్రి సంబరం!

**రాజ్‌కోట్:** టీమిండియా యువబ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ కొత్త రికార్డుసాధించాడు. అరంగేట్రమ్యాచ్‌లోనే అత్యంత వేగంగా అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తోరాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన సర్ఫరాజ్‌ఖాన్ 48 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు. టెస్టుల్లో భారత్‌తరపున 48 బంతుల్లో పాండ్యా అర్ధసెంచరీసాధించగా ఆతని రికార్డును సర్ఫరాజ్‌ఖాన్‌సమంచేసాడు. టీమ్ హర్ట్‌లీ బౌలింగ్‌లోసిక్స్‌తోపాటు సింగిల్‌తీసి అర్ధసెంచరీ అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ తన తండ్రివైపుచూస్తూ సంబరాలుచేసుకున్నాడు. మ్యాచ్‌కు సర్ఫరాజ్ తండ్రితోపాటు ఆతని సతీమణి హాజరయింది. సర్ఫరాజ్ అర్ధశతకంతో ఈ ఇద్దరూ ఎగిరి గంతేసారు. భారత ఆటగాళ్లు సైతం స్టాండింగ్ ఒవేషన్ ఇస్తూ సర్ఫరాజ్‌ను అభినందించారు. స్వేచ్ఛగా షాట్లు ఆడిన సర్ఫరాజ్‌ఖాన్‌సెంచరీ దిశగా సాగాడు. రవీంద్రజడేజా తప్పిదం కారణంగా సర్ఫరాజ్‌ఖాన్ రనౌట్ అయ్యాడు. ఆతని శతకంకోసం తన వికెట్‌ను త్యాగంచేసాడు. సర్ఫరాజ్ ఔట్ కావడంపై ఆతడి తండ్రితోపాటు కెప్టెన్ రోహిత్‌శర్మలు తీవ్ర కలవరం వ్యక్తంచేసారు. రోహిత్ అయితే తన క్యాప్‌నునేలకేసి కొట్టాడు.





# ముకేష్, సిరాజ్‌లను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**రాజ్‌కోట్:** టీమిండియానుంచి యువ ఫాస్ట్‌బౌలర్‌ముకేశ్‌కుమార్‌ను భారత జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. రాజ్‌కోట్ వేదికగా భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మ్యాచ్ టాస్‌పడిన కాసేపటికే ఈనిర్ణయాన్ని ప్రకటించింది. రంజీట్రోఫీలో ఆతడు బెంగాల్ జట్టు తరపున బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించింది. అయితే 23నుంచి రాంచీలో జరిగే నాలుగో టెస్టుకు ముకేష్ టీమిండియాతో చేరతాడని వెల్లడించింది. రంజీట్రోఫీలో బెంగాల్ జట్టుకు ఆతడు అందుబాటులో ఉంటాడని తర్వాత జరిగే రాంచీ టెస్టుకు ఆతడు తిరిగి టీమిండియాలోచేరతాడని బిసిసిఐ ట్వీట్‌చేసింది. రెండో టెస్టుపడిన కాసేపటికే మహ్మద్ సిరాజ్‌ను కూడా జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. సిరాజ్ పరంగా పనిభారం తగ్గించి విశ్రాంతి ఇచ్చినట్లు తెలిపింది. కానీ ముకేష్‌కుమార్‌ను రంజీలో పాల్గొనాలని విడుదలచేసింది. వైజాగ్ టెస్టులో ఆడినమ ఉకేష్ ఒక్క వికెట్ తీసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఏడు ఓవర్లువేసిన ఆతడు 44 పరుగులు ఇచ్చి నిరాశపరిచాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓ వర్లలో 26 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసి పర్వాలేదనిపించాడు.



# గుండెపోటుతో పాక్ టెన్నిస్‌స్టార్‌మృతి

**కరాచి:** పాకిస్థాన్ టెన్నిస్ సంచలనం జైనబ్ ఆలీ నఖ్వీ గుండెపోటుతో మృతిచెందింది. ఆమె తన సొంత ఇంట్లోనే మరణించిందని వైదునయలు తెలిపారు. 23 ఏళ్ల జైనబ్ ఇటీవలే ఐటిఎఫ్‌టోర్నమెంట్‌కోసం ఇస్లామాబాద్‌లోన తన ఇంటివద్దనే సిద్ధం అవుతోంది. ప్రాక్టీస్ అనంతరం స్నానంచేయడానికి బాత్‌రూమ్‌కి వెళ్లింది. అక్కడే జైనబ్‌కు ఛాతీలో నొప్పి రావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. వెంటనే ఆమెకుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే జైనబ్ గుండెపోటుతోమృతిచెందినట్లు వైదునయలు తెలిపారు. దాంతో టెన్నిస్‌లో ఉన్నతశిఖరాలు అధిరోహించాలనుకున్న జైనబ్‌జీవితం విషాదంగా ముగిసిపోయింది. బంధువులు స్నేహితులతోపాటు క్రీడాభిమానులను ఆమె మరణం కలవరపరిచింది. పాక్ టెన్నిస్‌సమాఖ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసింది. ఇస్లామాబాద్‌లోజరిగే ఐటిఎఫ్ 30 టోర్నమెంట్‌కు జైనబ్‌పేరుపెట్టాలనినిర్ణయించింది. తండ్రినిచూసి పెరిగినజైనబ్ ఆరేళ్ల వయసులోనే రాకెట్‌పట్టింది. హార్ట్‌కోర్టులో ఆడటమంటే ఆమెకు ఎంతో ఇష్టం జూనియర్‌స్థాయిలో జైనబ్ ఎకునకవగా సింగిల్స్‌మాత్రమే ఆడింది. పలు జాతీయ అంతర్జాతీయ టోర్నీల్లో ఆమె పాల్గొంది. ఎటిఎఫ్ అండ్14, సూపర్‌సిరీస్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో గెలిచింది.

# మార్చి 2 ఎన్‌ఎస్‌ఇలో స్పెషల్ ట్రేడింగ్..

**ముంబై, ఫిబ్రవరి 15:** మారుతున్న కాలానికి అనుగుణంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య యేటా పెరుగుతూ వస్తోంది. అందుకు తగినవిధంగా సెబి సహా ఎక్చేంజీలు పలు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాయి. తాజాగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ కీలక డెసిషన్ తీసుకుంది. మార్చి 2న ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఇ) ప్రకటించింది. మార్కెట్ మౌలిక సదుపాయాలను తనిఖీ చేయడం, బలోపేతం చేయడం లక్ష్యంగా దీనిని చేపడుతున్నట్లు పేర్కొంది. మొదటి ట్రేడింగ్ సెషన్ ఉదయం 9:15 నుంచి 10 గంటల వరకు, రెండవ సెషన్ ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగనున్నట్లు తెలిపింది. 'ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్లలో మార్చి 2, 2024 శనివారం నాడు ట్రేడింగ్ జరపబడుతుంది. ప్రైమరీ సైట్ నుంచి డిజాస్టర్ రికవరీ సైట్‌కి ఎక్ఛేంజ్ ఇంట్రాడే స్విచ్ ఓవర్‌తో ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నాం. సభ్యులందరూ దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాం' అని ఎన్‌ఎస్‌ఇ తన సర్క్యులర్‌లో పేర్కొంది. అన్ని



సెక్యూరిటీలు గరిష్టంగా 5శాతం బ్యాండ్‌ను కలిగి ఉంటాయని ఎక్ఛేంజ్ తెలిపింది. క్లోజ్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ 5 శాతం ధర బ్యాండ్‌ను కలిగి ఉండగా, అన్ని ఫ్యూచర్స్ కాంట్రాక్టులు 5శాతం రోజువారీ నిర్వహణ పరిధితో పనిచేస్తాయని వెల్లడించింది. ఆ రోజున సెక్యూరిటీలు లేదా ఫ్యూచర్స్ కాంట్రాక్టుల ఫ్లెక్స్ంగ్ వర్తించదని స్పష్టం చేసింది. జనవరి 20న ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను ప్రకటించాయి. అయితే రెండురోజుల తర్వాత రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా జనవరి 22న స్టాక్ ఎక్ఛేంజీలకు సెలవు దినంగా ప్రకటించబడడంతో అది కాస్తా పూర్తి ట్రేడింగ్ సెషన్‌గా మారింది. ఏదైనా ఊహించని సంఘటన ఎదురైతే మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సంసిద్ధతను అంచనా వేయడం ఈ సెషన్ ఉద్దేశమని ఎన్‌ఎస్‌ఇ తెలిపింది.

# జర్మనీ కంటే దిగజారిన జపాన్ జిడిపి

**టోక్యో, ఫిబ్రవరి 15:** ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో జపాన్ నాలుగో స్థానానికి పడిపోయింది. గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆ దేశ జిడిపి 2023లో జర్మనీ కంటే తక్కువగా ఉంది. గత యేడాది జపాన్ నామమాత్రపు జిడిపి 4.2 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. అదే సమయంలో జర్మనీది 4.4 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జపాన్ వాస్తవిక జిడిపి వృద్ధిలో వార్షిక ప్రాతిపదికన 0.4 శాతం క్షీణత నమోదైంది. త్రైమాసికం వారీగా చూస్తే 0.1శాతం కుంగింది. నామమాత్రపు జిడిపిని ప్రస్తుత ధరల వద్ద, వాస్తవిక జిడిపిని స్థిర ధరల ఆధారంగా లెక్కిస్తారు. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం వల్ల జపాన్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా దాని పోటీతత్వాన్ని, ఉత్పాదకతను ఎలా కోల్పోతుందో తాజా గణాంకాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు. 2010లో జపాన్ తన రెండో స్థానాన్ని చైనాకు సమర్పించుకుంది. జపాన్, జర్మనీ రెండూ గణనీయమైన ఉత్పాదకతతో బలమైన చిన్న,మధ్యతరహా వ్యాపారాల ద్వారా



తమ ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకున్నాయి. యూరో, ద్రవ్యోల్బణం నేపథ్యంలో జపాన్‌తో పోలిస్తే జర్మనీ పటిష్ట ఆర్థిక పునాదులను వేసుకుంది. బలహీనమైన 'యెన్' కూడా టోక్యోకు ప్రతికూలంగా మారింది. బలహీనపడుతున్న ఆ దేశ స్థితిని, ప్రపంచంలో కోల్పోతున్న ఉనికిని తాజా గణాంకాలు తెలియచేస్తున్నాయని టోక్యో విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర ప్రొఫెశ్రీసర్ టెత్సు జీ ఒకజాకీ అన్నారు. ఇటీవలి వరకు తమ దేశ వాహన తయారీ రంగం శక్తిమంతంగా ఉండేదన్నారు. విద్యుత్తు వాహనాల రాకతో అదీ ప్రశ్నార్థకంగామారిందన్నారు. వర్ధమాన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య అంతరం తగ్గుతోందని ఒకజాకీ అభిప్రాయపడ్డారు. కొన్నేళ్లలో జిడిపి పరంగా జపాన్‌ను భారత్ దాటేయడం నిశ్చయమన్నారు. దేశ శ్రామిక శక్తి కొరతను అధిగమించడానికి వలస విధానం ఒక మార్గమని సూచించారు. కానీ తమ దేశం మాత్రం విదేశీ కార్మికులను అనుమతించడం లేదన్నారు. దీంతో వైవిధ్యంలేని, వివక్షాపూరిత దేశంగా విమర్శలు ఎదుర్కొంటోందని తెలిపారు. రోబోలను పెద్దఎత్తున రంగంలోకి దించడం మరో మార్గమన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చేసిన ప్రయత్నాలు సంపూర్ణ ఫలితాలివ్వలేదని వివరించారు.

# పేటిఎంపై ఇడి దర్యాప్తు షురూ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** పేటిఎంకు చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం విచారించినట్లు తెలిసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వారి నుంచి కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కంపెనీపై విచారణ ప్రారంభించాలా, వద్దా అనే అంశాన్ని ఈ పత్రాలను పరిశీలించి ఇడి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఫెమా చట్టంలోని నిబంధనలను ఏమైనా ఉల్లంఘించారేమో అని ఆరా తీస్తున్నట్లు చెప్పారు. ప్రశ్నిస్తున్న సమయంలోనే పెటిఎం అధికారుల నుంచి కొన్ని పత్రాలను తీసుకున్న ఇడి, మరికొంత సమాచారాన్ని అడిగి నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకైతే ఎలాంటి అవకతవకలను గుర్తించలేదని తెలిపారు. ఒకవేళ ఏమైనా కనుగొంటే మాత్రం వెంటనే కేసు నమోదు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు ఆంక్షలకు సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆర్‌బిఐని ఇడి, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ గత వారం కోరిన విషయం విదితమే. పేటిఎం



పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది.

# 4వేల మందికి సిస్కో ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** టెక్ సంస్థల్లో ఉద్యోగ కోతలు కొనసాగుతున్నాయి. గతేడాది మాంద్యం భయాలతో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన ఆయా సంస్థలు, ఇప్పుడు ఏఐని అందిపుచ్చుకునే క్రమంలో ఉద్వాసనలు మొదలుపెట్టాయి. కొత్త యేడాదిలో ఇప్పటికే అనేక కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించాయి. ఈ జాబితాలో అమెరికాకు చెందిన ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో సిస్టమ్స్ కూడా చేరింది. కంప్యూటర్ నెట్‌వర్కింగ్ ఎక్విప్‌మెంట్‌లను తయారుచేసే ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 4వేల మందిని తొలగించాలని నిర్ణయించింది. 2023 నాటికి సిస్కోలో 85వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో 5శాతం ఉద్యోగులను తొలగించాలని కంపెనీ తాజాగా నిర్ణయించింది. టెల్కో, కేబుల్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి ఆశించిన స్థాయి డిమాండ్ లేకపోవడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు వార్షిక ఆదాయ వృద్ధి అంచనాలను గతంలో 53.8-55 బిలియన్ డాలర్ల నుంచి 51.5-52.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు మొదలుపెట్టింది. ఓ వైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై దృష్టిసారించిన ఈ కంపెనీ, ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఉదోగుల సంఖ్యను తగ్గించుకోవాలని కంపెనీ నిర్ణయానికి రావడం విశేషం.

# మూడోరోజూ లాభాలే..

**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 72,061.47 పాయింట్ల లాభాల్లో ప్రారంభమై, చివరికి 227.55 పాయింట్లు పెరిగి 72,050.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 70.70 పాయింట్లు పెరిగి 21,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.04గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.24 వద్ద కొనసాగింది. ఔన్సు బంగారం ధర 2007.90 వద్ద ట్రేడవుతోంది. పేటిఎం షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. గురువారం కూడా కంపెనీ షేర్లు మరో 5శాతం క్షీణించి 325.05 రూపాయల వద్ద నిలిచింది.

# ఉద్యోగులకు షాకిచ్చిన హెచ్‌సిఎల్..

**ముంబై, ఫిబ్రవరి 15:** సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్‌టెక్ ఉద్యోగులను వారానికి మూడు రోజులు కార్యాలయానికి రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆఫీస్‌కు వెళ్లకుంటే ఫిబ్రవరి 19 నుంచి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇప్పటికే టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా తన ఉద్యోగులను కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ జాబితాలో భారతదేశంలోని మూడవ అతిపెద్ద ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ చేరింది. వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేయాలని ఆదేశించింది. 'అందరు డిఎఫ్‌ఎస్ ఉద్యోగులు, వారి బ్యాండ్‌తో సంబంధం లేకుండా వారానికి కనీసం మూడు రోజులు వారు పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ కార్యాలయాలకు వెళ్లి పని చేయాల్సి ఉంటుంది' హెచ్‌సిఎల్‌టెక్ వికాస్ శర్మ, గ్లోబల్ హెడ్-పీపుల్ ఫంక్షన్ డిఎఫ్‌ఎస్ ఫిబ్రవరి 14 నాటి ఇ-మెయిల్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. కంపెనీ హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరిస్తుందన్నారు. ఇందులో ఉద్యోగులు వారంలో మూడురోజులు ఆఫీసునుంచి పనిచేయాల్సి ఉంటుందని హెచ్‌సిఎల్ టెక్ ప్రతినిధి తెలిపారు. 'హెచ్‌ఆర్ సమావేశాలలో ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీసుకు రిపోర్ట్‌చేయకపోతే జీతం



లేకుండా సెలవు ఇస్తామని మేనేజ్‌మెంట్ హెచ్చరిస్తోంది' తెలిపారు. ఉత్పాకదకతను నిశితంగా పరిశీలిస్తున్నామని, కనీసం ఎనిమిది గంటల ల్యాప్‌టాప్ యాక్టివిటీని నిర్వహించాలని ఉద్యోగులను కోరినట్లు తెలుస్తోంది. హెచ్‌సిఎల్‌టెక్ సీనియర్ మేనేజర్లు, నాయకత్వ బృందం ఇప్పటికే హైబ్రిట్ మోడ్‌కు మారిందని, వారానికి కనీసం మూడు రోజులుకార్యాలయానికి వస్తున్నారని మెయిల్‌లో వివరించారు.

# వాణిజ్యం

## వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లు

**ముంబై, ఫిబ్రవరి 15:** వాణిజ్య ఎగుమతులు, దిగుమతుల్లో తేడాలను పరిశీలించిన కేంద్ర వాణిజ్యశాఖ జనవరి నెల వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లుగా ప్రకటించింది. ఏప్రిల్ జనవరి మధ్య కాలంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎగుమతులు 4.89శాతం దిగజారి 353.92 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులు కూడా 6.71శాతం క్షీణించి 561.12 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో నెలకొన్న అనిశ్చితి పరిస్థితులవల్లనే కొంతమేర ఎగుమతి దిగుమతుల్లో హెచ్చుతగ్గులున్నాయని, అయినాకూడా సానుకూలమైన వృద్ధిని సాధించామని చెప్పారు. జనవరిలో ఎగుమతులపరంగా చూస్తే ఒక్కనెలలోనే 3.12శాతంపెరిగి 36.92 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే దిగుమతులు కూడా జనవరి నెలలో 3శాతం క్షీణించి 54.41 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. ఎర్ర సముద్రం సంక్షోభం, పైరేట్ల దాడులు, అగ్రరాజ్యాల్లో ఆర్థిక సంక్షోభం, వివిధ ఉత్పత్తుల్లో ధరలు పడిపోవడం కూడా ఇందుకు కారణం అయింది. ఎగ్జిమ్ బ్యాంకు, ఇసిజిసి సంస్థలు తమతమ బీమా రేట్లను పెంచవద్దని, ప్రీమియమ్‌లు కూడా పెంచవద్దని సూచించి నట్లు సునీల్ తెలిపారు. ఎర్రసముద్రం సంక్షోభం ఎగుమతిదారులపై ఉండకూడదనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సిలో వాటాలు పెంచిన ఫండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 15:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఫండ్స్ సంస్థలు పెట్టుబడులు పెంచాయి. మొత్తం 13,850 కోట్ల విలువైన వాటాలను కొనుగోలు చేసాయి. డిసెంబరు త్రైమాసికంలో సుమారు 1.53 కోట్ల షేర్లను విక్రయించిన తర్వాత ఈ నిధులతో జనవరిలో 8.83 కోట్ల హెచ్‌డిఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ 16.2 కోట్ల షేర్లు అంటే 23,686కోట్లు, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్‌ఫండ్ 13.69 కోట్ల షేర్లతో 19,990 కోట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇతర ప్రధాన హోల్డర్లలో యుటిఐ మ్యూచువల్‌ఫండ్ నిప్పన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మహీంద్ర మ్యూచువల్‌ఫండ్, మిరే అసెట్ మ్యూచువల్‌ఫండ్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. జనవరి 2024 నాటికి మ్యూచువల్ ఫండ్స్ దాదాపు 136.26కోట్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లుకలిగి ఉన్నాయి. ఇది డిసెంబరు 2023లో 127.44 కోట్లుగా ఉండేది. ఈ కాలంలో ఈషేర్ల విలువ రూ.218 లక్షల కోట్ల నుంచి 1.99 లక్షల కోట్లకు తగ్గిందని ప్రైమ్‌డే బేస్ డేటా వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.